ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 22 పేజీలు: 12 వెల: 8.00

## నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

5లో

## ప్రధానమంత్రి కార్యదర్శిగా శక్తికాంత్‌దాస్

# మిర్చి రైతులను ఆదుకొంటాం



### వ్యాపారులు, ఎగుమతిదారులు సహకరించాలి

### క్వింటా మిర్చి ధర రూ.11,781కంటే తగ్గితే కేంద్రం ద్వారా కొనుగోలు

### రైతులకు బ్యాంకు రుణాలు మంజూరుకు చర్యలు

### గుంటూరు మార్కెట్ యార్డు లారీ యజమానులపై చర్యకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చికి అంతర్జాతీయంగా ఉన్న డిమాండ్ రీత్యా ధరలు గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రంలో మిర్చి ఉత్పత్తిదారులు ఎటువంటి దిగులు పడాల్సిన అవసరంలేదని,మంచి గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన మిర్చి అంతా అమ్ముడుపోయే దిశలో మంచి ధరతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ దిశలో ట్రేడర్లు సహకరించాలన్నారు. ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం సమావేశంలో స్పష్టం చేసారు.మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోందనితెలిపారు.ఈ అంశంపై కేంద్రానికి మూడు పర్యాయాలు లేఖను రాయడంతో పాటుగా తాము స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించామన్నారు ట్రేడర్లు మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు.ఈ ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యా మ్నాయ పంటలను రైతులు.వేశారని రైతుల తరపు ప్రతినిధులు సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టి తీసుకుని వెళ్ళారు. అంతర్జాతీయంగా మిర్చికి కొరత ఉన్నదన్నారు.ఆ క్రమంలోనే గత ఏడాది నుంచి శీతల గిడ్డంగుల్లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి ఉందన్నారు. ఇక ఈ ఏడాది మిర్చికి ధర విషయంలో ఇబ్బందులు లేకుండా చూస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.యార్డుల్లో ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించామన్నారు.మిర్చి ధరలపై రైతులు ఎగుమతిదారులతోను సీఎం చంద్రబాబు సమావేశంలో చర్చించారు. చైనా థాయిలాండ్ మలేసియా తదితర దేశాలకు మిర్చి ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో మిర్చి పంటకు సరైన ధర దక్కేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చి నిల్వలకు సంబంధించిన వివరాలు కూడా తెలుసుకున్నారు. పెట్టుబడి అధిక మవుతోంది. మిరప సాగుకు ఏటికేడు పెట్టుబడి పెరుగుతోందని, పెరిగిన పెట్టుబడి స్థాయిలో తమకు ఆదాయం రావడం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిర్చికి నల్లతామర తెగులుతో పంట నాణ్యత తగ్గడంతో పాటు దిగుబడి తగ్గిపోతోందని రైతులు తెలిపారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ఖర్చు అవుతోందని వివరించారు. కూలీ ఖర్చులు ఎప్పుడూ లేని విధంగా ఈ సారి మరింత పెరిగాయన్నారు. అయినా కూలీలు దొరకడం లేదని అన్నారు. ఎన్నో వ్యయప్రయాసాలతో యార్డుకు పంటను తెస్తే ఉదయం పూట నిర్ణయించిన ధర మళీ >>2

## గ్రూప్-2 పరీక్షలు నేడు యథాతథం

### వాయిదా వేయాలన్న ప్రభుత్వం

### సాధ్యం కాదన్న ఎపిపిఎస్సీ

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పరీక్షలను వాయిదా వేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను ఏపీపీఎస్సీ సానుకూలరీతిలో స్పందించలేదు. పరీక్ష వాయిదా వేయలేమని ప్రభుత్వం లేఖకు బదులుగా ఏపీపీఎస్సీ సమాధానం ఇచ్చింది.దీంతో ఇప్పటి వరకు ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలపై సందిగ్ధ అభ్యర్థుల నెలకుంది.ఏపీపీఎస్సీ తాజా నిర్ణయంతో గ్రూప్ -2 మెయిన్స్ యథాతథంగా జరుగుతున్నాయి, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున్న గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఇదే నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని వివరించింది. దీంతో పరీక్షలకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్‌కు కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు సైతం ప్రకటించించారు.ఈ నేపథ్యంలో సైతం ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణకు సిద్ధమైంది.

**ఏపీపీఎస్సీ గ్రూప్స్ 2 మెయిన్ పరీక్షలు వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశం!**

ఏపీపీఎస్సీ గ్రూప్స్2 మెయిన్ పరీక్షలపై అభ్యర్థుల విన్నపాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఆదివారం నిర్వహించాల్సిన పరీక్ష కొన్ని రోజులు వాయిదా వేయాలని కోరుతూ ఏపీ పీఎస్సీ సెక్రటరీకి ప్రభుత్వం లేఖరాసింది. రోస్టర్ తప్పులను సరిచేయకుండా పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోస్టర్ అంశంపై ఏపీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. వచ్చే నెల 11వ తేదీన మరోమారు ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. >>2

## రూ. 90వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

### నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఏర్పాటు

### వేలాది మందికి ఉపాధి అవకాశాలు

### శ్రీకాకుళం జిల్లాలో గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైప్‌లైన్ పనులు కొలిక్కి: కేంద్రమంత్రి హార్‌దీప్‌సింగ్ పురి



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా రామాయపట్నం వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయబోతోందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హారిదీప సింగ్‌పూరి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు, ఆయా ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాష్ట్రానికి చెందిన చాలా మంది ప్రజాప్రతినిధులు బీపీసీఎల్ ప్రాజెక్టును తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రామాయపట్నం వద్ద ఆరు వేల ఎకరాల స్థలాన్ని కేటాయించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పట్టాలెక్కించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వారి కృషి అభినందనీయమని విజయవాడ పర్యటనకు వచ్చిన మంత్రి హారిదీప్ సింగ్‌పూరి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లోని అంశాలను వివరించేందుకు, అభిప్రాయాలు సేకరించేందుకు మేధావులతో ప్రత్యేకంగా భేటీ అయిన హారిదీప్‌సింగ్‌పూరి మీడియా సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లాలో 2,650 కోట్ల రూపాయలతో గెయిల్ ద్వారా ప్రారంభించిన గ్యాస్ సరఫరా ప్రాజెక్టు ప్రధాన పైపు లైను పనులు కొలిక్కి వచ్చాయని అన్నారు. ఇతర పనులు కూడా సత్వరం పూర్తి చేసి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో పైపు లైను ద్వారా గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజను సర్కార్ ద్వారా రాష్ట్రాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం సముచిత సహకారం అందిస్తోందని వివరించారు. టాక్స్ డెవల్యూషన్ పేరిట 123 శాతం సాయం పెంచిందని చెప్పారు. 50 ఏళ్ల కాలానికి వడ్డీ లేని రుణం కింద ప్రత్యేక సహాయంగా రాష్ట్రానికి ఈ ఏడాది జనవరి 12 నాటికి ఈ ఆర్థిక సంవత్సరంలో >>2

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24నుంచిఉదయం 10 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి, అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు బీఏసీ సమావేశం జరుగుతుంది. సభ ఎన్ని రోజులు ఏఏ బిల్లులు ప్రవేశపెడతారనే అంశంపై బిఏసి లో చర్చ జరుగుతుంది.ఈ నెల 25న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం ఉంది.ఈ నెల 28న ఏపీ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుఅసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు కట్టుదిట్టంగా అమలుకు నిర్ణయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక పాస్‌లు జారీమీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్ లు జారీ భద్రతా కారణాల రీత్యా పాస్ లు ఉన్న వారికే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్‌లతో పాస్‌లు జారీ అసెంబ్లీ ఒకటో గేట్ నుంచి మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కు అనుమంతిఅసెంబ్లీ ఒకటో గేట్ నుంచి సీఎం, డిప్యూటీ సీఎంలకు మాత్రమే అనుమతి అసెంబ్లీ గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతిఅసెంబ్లీ గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతి మండలి ఛైర్మన్, >>2




## అసభ్య పోస్టులకు ఇక కళ్లెం!

### పోలీసులకు సూచనలు చేసిన హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యక్తులు ఒకరిపై మరొకరు ప్రతీకారం తీర్చుకునేందుకు చేసే వ్యాఖ్యలతో అంతిమంగా సామాజిక మాధ్యమ సంస్థలు లాభపడుతున్నాయని ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియా వేదికగా వస్తున్న అసభ్యకర పోస్టులను కట్టడి చేయాల్సిన అవసరముందని పేర్కొంది. ఇప్పటికే పోస్టు చేసిన వాటిని తొలగించేందుకు సామాజిక మాధ్యమ సంస్థలకు ఏమైనా సూచనలు చేశారా? అందుకు తీసుకున్న చర్యల వివరాలను కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పలువురు మంత్రులు వారి కుటుంబ సభ్యులపై సోషల్‌మీడియా వేదికగా దూషిస్తూ అసభ్య పోస్టులు పెట్టిన వ్యవహారంపై నమోదైన కేసుల్లో బెయిలు కోసం వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవరెడ్డి, సిరిగిరెడ్డి అర్జున్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ సానుభూతిపరులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈనెల 27కు వాయిదా పడింది.ఈ కేసు విచారణ సందర్భంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం పలు అంశాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానం చేసింది. పోస్టులు పెట్టడంలో పిటిషనర్లు హద్దులు మీరారనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఈ కేసులో ఇచ్చిన ఆదేశాల్లో అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు చట్టం అనుమతిస్తుందన్న >>2

## మహిళల రక్షణకు సురక్ష యాప్: హోం మంత్రి అనిత



**విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళల రక్షణ కోసం సురక్ష పేరుతో మహిళా దినోత్సవం నాటికల్లా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం అన్ని జిల్లాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీజీపీ హారీష కుమార్ గుప్తా. ఇతర పోలీసు ఉన్నతాధికారులతో రాష్ట్ర సచివాలయంలో ఆమె సమీక్షించారు. ప్రతి జిల్లాలో సురక్ష బృందాలను పెట్టి నిఘా పెంచాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిం దితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేయాలని చెప్పారు. 112,181,1098 తదితర హెల్ప్‌లైన్ల నంబర్లపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. నేరాలు జరిగే అస్కారమున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పట్టాలి. పోలీసింగ్‌లో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలి. సామాజిక మాధ్యమాల్లో మహిళలను దూషించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. మహిళలు రక్షణ కోసం ప్రత్యేకంగా పోలీసు కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో మహిళలకు వ్యతిరేకంగా దాడులు జరిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం క్రియాశీలక కార్యాచరణ చేపడుతుందన్నారు.క్రైమ్ ఎగినేస్ట్ విమెన్ నియంత్రించే దిశలో పూర్తి స్థాయిలో >>2

## చెత్త పన్ను రద్దు

### బకాయిలు కూడా మాఫీ: ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ప్రజలకు ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. నగరాలు, పట్టణాల్లో వసూలు చేస్తున్న చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా 2024 డిసెంబర్ 31 నుంచి రద్దు అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. 2021 నవంబర్‌లో చెత్త పన్ను వసూలు ప్రారంభమైంది. దీన్ని రద్దు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆ మేరకు తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమోదించగా, గవర్నర్ అనుమతితో ఇటీవల గెజిట్ విడుదలైంది. ప్రజలు ఇక నుంచి చెత్త పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. సంబంధిత బకాయిలను చెల్లించనవసరం లేదు.


శనివారం ఢిల్లీ సిఎం రేఖా గుప్తా ప్రధాని మోడీని మర్యాద పూర్వకంగా కలిసిన దృశ్యం

# రూ.90 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ

>> 5,663 కోట్ల రూపాయలు విడుదల చేసిందని చెప్పారు. రైల్వే బడ్జెట్‌లో 9,417 కోట్ల రూపాయలు సాయం ప్రకటించిందన్నారు. 90 వేల కోట్ల రూపాయలతో కాకినాడలో హెచ్‌పీసీఎల్ రాబోతోందని చెప్పారు. ఓఎన్‌జీసీ ద్వారా ఒక్క రోజులో 45 వేల బ్యారెల్స్ ముడి చమురును ఉత్పత్తి చేసేలా ఆదుని కీకరిస్తోందన్నారు. విశాఖ పూడిమడక ప్రాంతం గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా అభివృద్ధి చెందబోతోందని చెప్పారు. ప్రపంచంలోనే ఇంధన ఖర్చు తగ్గించిన దేశం ఒక్క భారతదేశమేనని తెలిపారు. రాష్ట్రంలోని దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు వద్ద గ్రీన్‌ఫీల్డు విమానాశ్రయాలను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి మోదీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్రంలో 4,741 కిలోమీటర్లకు పైగా పైగా జాతీయ రహ దారులు నిర్మాణం చేశామని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్లోబల్ మార్కెట్‌లో తన మార్క్ చూపించాలనుకుంటున్నారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, త్వరలో బిహార్ ఎన్నికల్లో కమలం విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి హారిదీప్‌సింగ్ పూరి ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. మేథావుల సదస్సులో ఏపీ ఛాంబరు ఆఫ్ కామర్స్, రాష్ట్ర పెట్రోలియం డీలర్ల సమాఖ్య, లారీ ఓనర్స్ అసోయేషన్ ఇతర సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఒక దేశం, ఒకే ధర విధానం అమలు చేయాలని కోరారు. డీలర్ మార్జిన్ సవరించాలని కోరారు. నిర్మలా సీతారామన్ 8వ బడ్జెట్ బడ్జెట్ చాలా బాగుంది. మంచి కేటాయింపులు, కేంద్ర వికేంద్రీకరణ, మధ్యతరగతికి 12 లక్షల పన్ను మినహాయింపు, 2027 నాటికి భారతదేశం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది, మంచి పాలన మంచి పాలన మంచి రాజకీయమని మోడీ జీ పరిశీలించారు రూ.7. 90000 కోట్ల కాకినాడ హెచ్‌పిసిఎల్ రాబోతోంది ఒఎన్‌జిసి 2 లక్షల కోట్లు ఒక రోజులో 45000 బ్యారెళ్ల ముడి చమురు విశాఖపట్నంలో 2 లక్షల కోట్ల పునాది ప్రాయశ్చిత్తం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ పుడిమడక, రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులు రూ.19500 కోట్లు, నక్కపల్లిలో ఫార్మసీ పార్క్ చెన్నై కారిడార్‌లోని క్రిస్ నగరం. జనవరి 2025లో శ్రీహరికోటలో 3వ సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం 3984 కోట్లు,. ఇంధన ఖర్చు తగ్గించబడిన ఏకైక దేశం భారతదేశం 16. కేంద్ర ప్రభుత్వం చమురును దిగుమతి చేసుకోదు కానీ ప్రైవేట్ కంపెనీలను దిగుమతి చేసుకోదు లభ్యత మరియు భరించగలిగే సామర్థ్యం (సబ్సిడీ కారణంగా 28000 కోట్ల నష్టం) లిశిబి) 17. ట్రంప్ పరిపాలన భారతదేశానికి మద్దతుగా ఉంది 18. వికాసిత్ భారత్ 2047 19. ఇప్పటివరకు 1000 విమానాలు ఆర్డర్ చేయబడ్డాయి మాజీ కేంద్ర మంత్రి బిజెపి ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ భారతీయులు ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకునే పరిస్థితి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల్పించారు. నరేంద్ర మోడీ పై దేశంలో నైనా గౌరవం పెరిగింది ఈ కారణంగా ఎన్నో ప్రయోజనాలు భారతీయులకు కలిగాయి. మధ్యతరగతి ప్రజలు మెచ్చే బడ్జెట్ అన్నారు. బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగ భూషణం మాట్లాడుతూ బడ్జెట్ పై మాట్లాడుతూ బడ్జెట్ ప్రవేశ పెట్టి ప్రజలతో చర్చించే ధైర్యం ఒక్క బిజెపిప్రభుత్వానికి మాత్రమే ఉంది సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాంఅధ్యక్షత వహించారు. మేదావులు ప్రశ్నలకు కేంద్ర మంత్రి వివరణలు ఇచ్చారు.

# గ్రూప్-2 పరీక్షలు నేడు యధాతథం

>> హై కోర్టులో ఉన్న ఈ అంశంపై అఫిడవిట్ వేసేందుకు ఇంకా సమయం ఉందని అప్పటి వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. గ్రూప్2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా పరీక్షల ను నిలిపి వేయడాన్ని నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గ్రూప్2 అభ్యర్థులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. విశాఖపట్నం, హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. 2023 డిసెంబరు 7వ తేదీన ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, ఏపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందని, ఈ విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని తెలిపారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు2 మెయిన్స్ పరీక్షను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. అయితే గ్రూప్2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది.

పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుందని వెల్ల డించింది. అలాగే న్యాయం చేస్తానని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇప్పటికైతే ప్రభు త్వ లేఖను గాని, స్వయనా ముఖ్యమంత్రి చం ద్రబాబు, విద్యామంత్రి నారా లోకేష్‌ల విజ్ఞప్తిని ఏపీపీఎస్సీ పరిగణనలోకి తీసుకోలేదు.



ప్రమాదం జరిగిన ఎస్ఎల్‌బిసి ఎడమగట్టు కాలువ టన్నెల్


శనివారం సంఘటనా ప్రాంతం వద్ద వివరాలు ఆరా తీస్తున్న తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

# మిర్చి రైతులను ఆదుకొంటాం

>> మచ్చుకుకు వచ్చిన తర్వాత ఉండటం లేదన్నారు. క్వింటాకు రూ.500 చొప్పున వ్యాపారులు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే క్వాలిటీ సరిగా లేనందువల్లే తగ్గిస్తున్నామని వ్యాపారులు సమాధానం చెప్తున్నారని, ఉదయం ఉన్న క్వాలిటీ మధ్యాహ్నానికే ఎలా తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు టిక్కీలు తేవాలంటే బాడిగకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, యూనియన్‌లో లేని లారీలను బాడిగకు తీసుకొస్తే వారిని మిగతా లారీ యజమానులు బెదిరించి, కేసులు పెడుతున్నారని వివరించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చినట్లు క్వింటాకు ఇంత అని బోనస్ ప్రకటిస్తే రైతులకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. మిర్చి రైతుల నుంచి కిరాయి ఎక్కువ వసూలు చేసే లారీ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాను కొందరు తమ గుప్పెట్లో పెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించవద్దని అధికారులకు సూచించారు. మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసి మిర్చి టిక్కీలు కాటాలు వేసిన వెంటనే రైతుల ఫోన్లకు మెసేజ్‌లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్డ్ స్టోరేజీలో టిక్కీలు నిల్వ చేసుకున్న రైతులకు బాండ్ల ఆధారంగా రుణాలు ఇచ్చేలా త్వరలో బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గుంటూరులోని స్పైస్ పార్క్‌లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చిని కల్లాల్లో ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన భూసార పరీక్షలు మళ్లీ ప్రవేశపెడతామని, తద్వారా నేల స్వభావాన్ని బట్టి రైతులు ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చునో తెలుసుకోవచ్చు అన్నారు. క్వింటా మిర్చిధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటే మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని ప్రతిపాదనలు ఉంచినట్లు సీఎం తెలిపారు. దీనికి కేంద్రం అంగీకారం తెలిపింది అన్నారు. దీనిలో 50 శాతం కేంద్రం భరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉందన్నారు. అయితే ఈ విధానం అమలు చేస్తే పక్క రాష్ట్రాల్లోని రైతులు, వ్యాపారులు ఏపీకి పంటను తెచ్చి అమ్ముకునే ప్రమాదం ఉందని, తద్వారా ఏపీ రైతులకు న్యాయం జరగదని రైతులు అభిప్రాయపడ్డారు. దీనిపై కేంద్రంతో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. 2017లో కూడా ధర పతనమైనప్పుడు వెంటనే తమ ప్రభుత్వం స్పందించి క్వింటాకు రూ.1500 చొప్పున అందించామని, అందుకు రూ.135 కోట్లు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది నిన్న ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి చర్చించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/ లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. ఈక్రాప్ ఆధారంగా రైతులకు సాయం ఈక్రాప్‌లో నమోదైన రైతుల వివరాలు, యార్డులో పంటను అమ్ముకుని రికార్డులో నమోదై ఉన్న వివరాలా ఆధారంగా రైతులకు సాయం చేసే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువగా మామిడి, మిర్చి సాగు ఉన్నందును బోర్డు ఏర్పాటుపైనా త్వరలో చర్చిస్తామని సిఎం అన్నారు. తక్షణమే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం, అధికారులతో మాట్లాడి మిర్చి కంటెయినర్‌ల రవాణాకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. వ్యవసాయమంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. మిర్చిరైతులకు గిట్టుబాటు ధర అంశంపై సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొనుగోళ్ళు, ఎగుమతులపై సమాచారాన్ని అప్డేట్ చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.

సమావేశానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మార్కెటింగ్ శాఖఅధికారులు హాజరయ్యారు.

# అసభ్య పోస్టులకు ఇక కళ్లెం!

>> కారణంతో వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగేలా అసభ్య పోస్టులు పెట్టడానికి వీల్లేదని స్పష్టం చేసారు. ఏది అసలైందో ఏది నకిలీనో గుర్తించలేకుండా ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్నారు. డీప్‌ఫేక్ ఫోటోలపైనా పోలీసులు దృష్టి పెట్టాలని సూచించింది. అసభ్య, అభ్యంతరకర పోస్టులను నిరోధించేందుకు ఇపపోలీసుల తరపున పీపీ మెండ లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు. పిటిషనర్ల చర్యలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయి. తప్పుడు పోస్టులు పెట్టేందుకు తాడేపల్లిలోని వైకాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో 400 మందికి పైగా పనిచేశారు. అక్కడి నుంచి మార్ఫింగ్ చేసిన ఫోటోలు మెసేజ్‌లను జిల్లాస్థాయి సోషల్ మీడియా కన్వీనర్లకు పంపించేవారు. కోకన్వీనర్లు నిర్వహించే గ్రూపుల్లో 200-250 మంది సభ్యులుంటారు. ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన అసభ్య పోస్టులను ఫోటోలను వారు వివిధ గ్రూపుల్లో షేర్ చేసేవారు. అందుకు వారికి డబ్బులు చెల్లించేవారు. వైకాపా సోషల్ మీడియా నిర్వహణలో పిటిషనర్లది కీలకపాత్ర. సజ్జల భార్గవరెడ్డి సూచనల మేరకే అలాంటి పోస్టులు పెట్టామని నిందితులు వాంగ్మూలమిచ్చారు. నచ్చని ఏ వ్యక్తినీ ఏ వర్గాన్నీ వదిలిపెట్టకుండా వీరు పోస్టులు చేశారు. న్యాయమూర్తులను చివరకు దేవుళ్లనూ వదలేదు. ప్రతి ఒక్కరూ వీరి బాధితులే. పిటిషనర్లు నిరక్షరాస్యులేమి కాదు. బాగా చదువుకున్నవారు. వ్యక్తిత్వ హననం, ప్రతిష్ఠలను దెబ్బతీయం, అపకీర్తి పాల్జేయడం, బెదిరించడంలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావేలేదు. నిందితులెవరూ దర్యాప్తునకు సహకరించడం లేదని వాదించారు. ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కేసు నమోదైన సందర్భంలో నిందితులు నేరుగా హైకోర్టును ఆశ్రయించడానికి వీల్లేదని సెక్షన్ 14ఏ ప్రకారం ముందుగా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని కోర్టు దృష్టికి తెచ్చారు.


రాజంపేట మండలం మందపల్లె రెవెన్యూ పొలంలోని ప్రభుత్వ భూములు

# రాజంపేట ఎమ్మెల్యే భూ ఆక్రమణపై నివేదిక కోరిన ప్రభుత్వం

## జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తి

## ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియాకు నివేదిక

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ విచారణ పూర్తి అయింది. జాయింట్ కలెక్టర్ జారీ చేసిన నోటీసులతో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సంబంధించి ఎమ్మెల్యే తరపున న్యాయవాది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఫిర్యాదుదారుడు గన్నే సుబ్బ నర్సయ్య నాయుడు కూడ జేసీ ఎదుట హాజరయ్యారు. అమర్‌నాథ్ రెడ్డి న్యాయవాదిని జాయింట్ కలెక్టర్ ఈ భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అమర్‌నాథ్ రెడ్డి అనుభవంలోనే చాలా కాలం నుంచి ఉన్నాయని పేర్కొనట్లు తెలిసింది. ఆ భూములు మీకెలా సంక్రమించాయని జేసీ ప్రశ్నించారు. భూములు ఎలా వచ్చాయో ఆధారాలు సమర్పించాలని జేసీ కోరారు. రాజంపేట కోర్టులో దీనికి సంబంధించి కేసు నడుస్తోందని న్యాయవాది చెప్పారు. మార్చి 4న వాయిదా ఉందని తెలియజేశారు. ఇప్పటికే చాలా గడువు ఇచ్చామని శనివారం సాయంత్రం 5గంటలలోగా భూములకు సంబంధించిన ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరారు. అయితే ఎలాంటి ఆధారాలు చూపనట్లు సమాచారం. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ న్యాయవాదిని పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. రాత్రికి రాత్రి రికార్డుల్లో ఎక్కిస్తే అమర్‌నాథ్ రెడ్డి భూములు ఎలా అవుతాయని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా విచా రణలో రాజంపేట తహసీల్దార్ పీర్‌మున్నీ, ఆకేపాడు, మందపల్లె, శేశమాంబాపురం గ్రామాల వీఆర్వోలు జేసీ కోర్టులో హాజరయ్యారు. అంతకుముందు పత్రికల్లో ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఆకేపాటి ఎస్టేట్‌లో ఉన్న ప్రభుత్వ భూములపై పత్రికల్లో వెలువడిన వార్తలపై ప్రభుత్వం నివేదిక కోరినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) సిసోడియా ఎమ్మెల్యే భూముల ఆక్రమణపై సమగ్ర నివేదిక పంపాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు జేసీ విచారణ అనంతరం ప్రభుత్వానికి నివేదిక కూడ పంపినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆకేపాడు, మందపల్లె భూములే కాకుండా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లతో శేశమాంబాపురం, శ్రీరంగరాజు పొలంలో కూడ పెద్దఎత్తున భూములు ఉన్నాయని, రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో కూడ వివరాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు జాయింట్ కలెక్టర్ విచారణ సందర్భంగా వివరాలు అందజేసినట్లు తెలుస్తోంది.

జాయింట్ కలెక్టర్ విచారణ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక ఆధారంగా ప్రభుత్వం ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే ఆక్రమించిన వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

## మహిళల రక్షణకు సురక్ష యాప్: హోం మంత్రి అనిత

>> నిఘా చర్యలుంటాయన్నారు. నేర నియంత్రణలో సురక్ష టీములు చురుగ్గా వ్యవహరించాలన్నారు. పోలీసులు శాంతిభద్రతల అంశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా సున్నిత పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేర నియంత్రణకు సంబంధించి ప్రజలకు అత్యావసర సాయాన్ని అందించడానికి వీలుగా నిర్దేశించిన టోల్ నెంబర్లపై అవగాహన కల్పించాలన్నారు.

## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

>> స్పీకర్, సీఎం వచ్చి వెళ్లే కారిడార్ లో ఇతరులకు అనుమతి లేదని స్పష్టం నాలుగో గేట్ గన్ పాయింట్ మినహా భద్రతా సిబ్బందిని అనుమతించేది లేదని వెల్లడి మంత్రులు, సభ్యుల పీఏలను అవసరం మేరకు మాత్రమే అనుమతి శాసనసభా వ్యవహారాలతో సంబంధం లేని ప్రభుత్వ సిబ్బందికి అనుమతి లేదని స్పష్టం శాసనసభ, మండలిలోకి సభ్యులు ఎవరూ ఆయుధాలతో రాకూడదని స్పష్టంఒకవేళ వచ్చినా ప్రాంగణంలో ఉన్న ఉన్న బెల్ ఆఫ్ ఆర్మ్‌లో డిపాజిట్ చేయాలని సూచన.

## అసెంబ్లీకి హాజరు కానున్న మాజీ సీఎం జగన్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌తో పాటు అసెంబ్లీకి హాజరు కానున్న వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు. ఈ నెల24న మొదటి రోజు గవర్నర్ ప్రసంగం రోజున అసెంబ్లీకి జగన్ వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-02-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.57
మూల సా.6.42
వర్జ్యం : తె.4.24-6.01
దు.సా.4.43-5.30
శుభసమయం : ఉ.7.00-8.00
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

# కుప్పకూలిన సొరంగం

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనుల్లో అపశ్రుతి

## లోపల చిక్కుకొన్న 8మంది

## 42 మంది సురక్షితంగా బయటకు

## వారిని రక్షించేందుకు రెస్క్యూటీం యత్నాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగ పనుల్లో అపశృతి చోటుచేసుకున్నది. బోరింగ్ పని మొదలుపెట్టిన వెంటనే టన్నెల్ పైభాగంలో ఒక్కసారిగా కుప్పకూలింది. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని దోమలపెంట సమీపంలో ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటరు వద్ద శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకున్నది. లోపల సుమారు 50మంది వరకు కార్మికులు సిబ్బంది ఉండగా 42మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరి కొందరిని బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈమేరకు మంత్రులు, అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. ఇప్పటికే మంత్రుల బృందం, కలెక్టర్, ఎస్పీలు, ఇంజినీర్లు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

**అసలేం జరిగింది..** దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపలికి నీరు, మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెబుతున్నారు. రోజువారీగా పని మొదలు పెట్టినట్లే ఈ ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన జరగడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు. 14వ కిలోమీటరు వద్ద సొరంగంలో సుమారు 3మీటర్ల మేర పైకప్పు కూలిపడింది. ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ టీబీఎం, వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు, మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు, వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని, మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రమాదంపై ఎస్పీ వైభవ్ గైక్వాడ్ స్పందించారు. ప్రమాద సమయంలో 50మంది కార్మికులు ఉన్నారని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని తెలిపారు. గాయపడిన ముగ్గురిని ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఎడమవైపు సొరంగం పనులు మొదలు పెట్టి నాలుగు రోజులు కావడం గమనార్హం.

**టన్నెల్‌లో చిక్కుకున్న వారి వివరాలు..**

1. మనోజ్ కుమార్ (పీఈ) ఉత్తర ప్రదేశ్
2. శ్రీనివాస్ (ఎఫ్ఈ) ఉత్తర ప్రదేశ్
3. సందీప్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
4. జటాక్స్ (కార్మికుడు)జార్ఖండ్
5. సంతోష్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
6. అనూజ్ సాహు (కార్మికుడు)జార్ఖండ్
7. సన్నీ సింగ్ (కార్మికుడు)జమ్మూ కాశ్మీర్
8. గురుప్రీత్ సింగ్ (కార్మికుడు)పంజాబ్

### దురదృష్టకరంః తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎస్.ఎల్.బి.సి టన్నెల్ లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్.ఎల్.బి.సి టన్నెల్ తవ్వకాలలో ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకున్నారు. సంఘటనా స్థలిని పరిశీలించడంతో పాటు లోపట చిక్కుకున్న వారిని కాపాడడం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు గాను దోమలపెంటలోని జే.పి గెస్ట్ హౌస్‌లో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి తెలంగాణా అగ్నిమాపక, రిస్క్యూ టీం డి. జి నారాయణ రావు, ఐ. జి సత్యనారాయణ నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్‌తో పాటు రాబిన్ సంస్థ కు చెందిన లెన్ మైనార్డ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారుఅనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారుఅందు కోసం ఇప్పటికే సింగరేణి కి చెందిన రిస్క్యూ టీం లు రంగంలోకి దిగాయని, భారత ఆర్మీ కి చెందిన రిస్క్యూ టీంలతో తాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. అంతే గాకుండా టన్నెల్ వద్ద ప్రమాదాలు సంభవించినప్పుడు రంగంలోకి దిగి కాపాడే టీంలతో కుడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ మధ్య కాలంలో ఉత్తరఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీంను కుడా రంగంలోకి దింపనున్నట్లు ఆయన తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లతో పాటు ఉన్నత స్థాయి ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ సమిష్టి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. అగ్నిమాపక డి.జి నారాయణ రావు ఆధ్వర్యంలో రిస్క్యూ టీం పనిచేస్తుండగా ఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. ఇప్పటికే వైద్య బృందం అంబులెన్స్ లను సిద్దంగా ఉంచామన్నారునీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. అయితే వెంటిలేషన్ కు ఇబ్బంది లేదన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్న దన్నారు. లోపల చిక్కుకున్న ఆ ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడమే ప్రభుత్వం ముందున్న సవాల్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్ తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్క ర్లు ఉన్నారని ఆయన వివరించారువారి వివరాలను ఆయన మీడియా కందించారు.

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఊహించని సంఘటనలు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధన లాభం పొందుతారు.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురైన పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** సోదరులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకొంటారు. ఇంటా బయటా అనుకూలం.

**కన్య :** ముఖ్యమైన పనులలో ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం.

**వృశ్చికం:** ఆకస్మిక ధనలాభం పొందుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మకరం:** బంధువర్గం నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటా బయటా అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్‌ను నిర్వీర్యం చేసే కుట్ర

### - సంస్థ మాజీ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** లాభాల బాటలో ఉన్న ఫైబర్ నెట్ ను చంద్రబాబు నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఫైబర్ నెట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి ఆరోపించారు. అసత్యాలను ప్రచారం చేయడం ద్వారా సంస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఫైబర్ నెట్ ను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. చంద్రబాబు ఆదేశాలతో ఫైబర్ నెట్‌లో అవినీతిని చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయంపై న్యాయ,ప్రజా పోరాటం చేస్తామన్నారు. చంద్రబాబు ఫైబర్‌నెట్ విషయంలో చేస్తున్న అక్రమాలను చూస్తూ ఊరుకోమన్నారు.తమ ప్రభుత్వ హయంలో ఫైబర్ నెట్‌ను లాభాల బాటలోకి తెచ్చామన్నారు.. అలాంటి సంస్థను నాశనం చేసేందుకు యత్నిస్తున్నారని గౌతమ్ రెడ్డి విమర్శించారు. 2014- 19లోనే ఫైబర్ నెట్ లో చంద్రబాబు భారీ అవినీతి చేశారన్నారు. దీనిపై తమ హయాంలో విచారణ జరిపించామని తెలిపారు. చంద్రబాబు అవినీతి, అక్రమాలను సీఐడీ నిరూపించిందని చెప్పారు. ఫైబర్ నెట్ ప్రతి కాంట్రాక్టులో అవినీతి జరిగిందని అన్నారు. ఇప్పుడు సీఎం అయిన తర్వాత తన మీద ఉన్న కేసులను చంద్రబాబు మాఫీ చేయించుకుంటున్నారని తెలిపారు.



ధ్వజస్థంభంపై చీరలు అధిరోహిస్తున్న దృశ్యం

## కన్నుల పండువగా కైలాసనాధుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాస్త్రోక్తంగా,కన్నుల పండుగా కైలాసనాధుని తిరునాళ్ళకు ధ్వజపూజలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు పూజల్ని ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణ తరువాత బ్రహ్మోత్సవాలకు శ్రీకారం కాగా స్వామి ధ్వజారోహణ ప్రారంభోత్సవం అని చెప్పవచ్చు. ఉదయం పట్టణ ప్రజలకు దాతలు అందించిన కొత్త వెండిపల్లకీల్లో స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చి ఆలయానికి చేరుకున్న తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా స్థానిక సంప్రదాయం మేరకు పంచమూర్తుల్ని ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమర దిక్కుగా ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శనమిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. ఆలయ అభిషేకగురుకుల్ డాక్టర్ స్వామినాధన్, ప్రధానర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పర్యవేక్షణలో వరదా గురుకుల్, వేదపండితులు,పారోహితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ వేదమంత్రాల్ని పఠిస్తుండగా అష్టదిక్పాలకులు, పంచపాలకులు, వరుణదేవుని కలశాల్ని ప్రతిష్టించారు. వాటి ముందు ప్రధాన కలశాన్ని దాని ముందు హోమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రోక్తంగా సంకల్పం జరిపారు. స్వామి అమ్మవార్లకు పండ్లు,పత్రి,పూలతో కూడిన పళ్ళెముల్ని ఊరేగింపుగా నాయకులు, అధికారులు తీసుకొని ధ్వజస్థంభం నుంచి స్వామి గర్భగుడిలో ప్రదక్షిణలు జరిపారు. అనంతరం మళ్ళీ హోమాలు జరిపారు. ఆలయ సంప్రదాయం మేరకు సుమారు రెండు గంటలకుపైగా వేదపండితుల వేదఘోషతో కార్యక్రమాలు సాగాయి. అనంతరం శాస్త్రోక్తంగా మొదట ఆలయం నుంచి ధ్వజ మింటిని ఆధిరోహించారు.ఆ తాడుతో పాటు ధ్వజ సంకేతం కల్గిన పటాన్ని ధ్వజస్థంభంమీదికి అధిరోహింపజేసారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు, వేదమంత్రాలతో పునీతమైన కలశాల్లోని నీటితో ధ్వజస్థంభానికి అభిషేకాలు జరిపారు.బలి ముద్దల నివేదన జరిపాక ఉత్స వర్లకు ధూపదీప నైవేద్యం సమర్పించారు.అనంతరం గర్భాలయంలో మూలవిరాట్టుకు దీపారాధన జరిపారు. దాంతో ధ్వజారోహణ కార్యక్రమాలు ముగిశాయి.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు బయ్యా నాగమ్మకుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఓ డి.బాపిరెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఉభయదారులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఇఇ మురళీ ధర్‌రెడ్డి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్,
ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, వెంకటమునిరెడ్డి సుదర్శనం, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షణలో, వారి సిబ్బంది పర్యవేక్షించారు. కాగా ఈ కార్యక్రమాలకు ఎంఎల్‌ఏ మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు
జి.విజయకుమార్,పట్టణ తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు సుమతి మల్లిశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సర్వభూపాల వాహనంపై సిరులతల్లి



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యం లోని తమిళనాడు చెన్నైలో ఉన్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సర్వభూపాల వాహనంపై పార్థసారధిస్వామి అలంకారంలో పద్మావతి అభయమిచ్చారు. శ్రీవారి హృదయ పీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలిమేలుమంగ సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని పద్మావతిని సేవించి తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఓ పార్థసారధి ,సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## భక్తితో లక్ష్మీకాసులహారం ఊరేగింపు



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరింపజేసే లక్ష్మీకాసుల హారం చంద్రగిరి శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లోశనివారం రాత్రి గరుడసేవలో అలంకరించారు. స్వామివారికి ఎంతో అమూల్యమైన ,అపూర్వకానుక లక్ష్మీకాసులహారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు భక్తితో పూజలు చేసి తలపై పెట్టుకుని ఊరేగింపుగా కాలినడకన తీసుకెళ్ళారు. అక్కడ స్వామివారికి అలంకరించేందుకు టిటిడి జెఇఓ వీరబ్రహ్మంకు లక్ష్మీకాసులహారాన్ని అందజేశారు. స్థానిక ఆలయాల్లో జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవకు లక్ష్మీకాసుల హారం తిరుమల నుండి పంపి అలంకరింపజేయడం శాస్త్రోక్తం. టిటిడి నుండి మూడు లక్ష్మీకాసుల హారాలను స్వామివారికి అందించినట్లు అదనపు ఇఓ తెలిపారు. తిరుపతి నగరవీధుల్లో ఈ లక్ష్మీకాసుల హారం భక్తితో, కళాకారుల నృత్యాల నడుమ ఊరేగించారు.

## ఉద్యోగుల బకాయిలు చెల్లించేలా బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలి

### రాష్ట్ర విఆర్‌ఓ అసోసియేషన్

**విజయవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సోమవారం నుండి జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో ఏపి ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పాతబకాయిలు, డిఏ, ఐఆర్, పిఆర్‌సి కమిటీపై నిర్ణయం తీసుకుని ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఏపి విఆర్‌ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోగా నిర్ణయం తీసుకుంటామని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం రావడానికి కృషి చేసిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, సిపిఎస్ ఉద్యోగులకు పరిష్కారం చూపాలన్నారు.

## సాగుతున్న తొక్కిసలాట కేసు విచారణ!

### - మలివిడత రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తి - బాధిత సాక్షుల విచారణతోనే వాస్తవాలు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టోకన్లు జారీలో జరిగిన తొక్కిసలాట కేసు మలివిడత విచారణ సాగుతోంది. తాజాగా గత జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటఘటనలో ప్రత్యక్ష సాక్షులైన తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పిలిచి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఈ కేసు దర్యాప్తు అధికారి జస్టీస్ ఎం.సత్యనారాయణ మూర్తి కారణాలను రాబడుతున్నారు. అసలు ఈ తొక్కిసలాట ఎలా జరిగింది?ఎంతమంది ఒక్కసారిగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి ఉద్యానవనం నుండి రామానాయుడు పాఠశాల ఆవరణలోకి వెళ్ళేందుకు ప్రయత్నించారు, తొక్కిసలాట ఎలా జరిగిందంటూ ప్రత్యక్షసాక్షులు కొందరిని విచారణ చేయడానికి ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నారు. ఈ కేసులో మొదటి విడతలో టిటిడి ఇఓ శ్యామలరావు, జెఇఓ వీరబ్రహ్మం, తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, సిఐలు,ఎస్‌ఐలను కొందరిని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రత్యేక గదిలో విచారణ చేసి వారి నుండి వివరాలు సేకరించారు. ఇప్పుడుప్రత్యక్షసాక్షులను మాట్లాడించి వివరాలు రాబట్టేందుకు చూస్తున్నారు. దీనితరువాత అసలు కారకులు ఎవరనేది రానున్న వారంలో విశ్రాంత న్యాయమూర్తి నివేదికలు సిద్ధం చేయనున్నారనేది తెలుస్తోంది. దాదాపు 50మందికిపైగా క్షతగాత్రులు ఉన్నా వారిలో తీవ్రంగా గాయపడి కోలుకున్న వారిని మాత్రమే విచారణకు పిలిచి సమాచారం రాబట్టనున్నారు. జనవరి 8వతేదీ దేవుని దర్శనానికి వైకుంఠద్వార మోక్షమార్గానికి రమ్మని పిలిచి సరైన సౌకర్యాలు,భద్రత కల్పించలేకపోవడంతో తొక్కిసలాట జరిగిందనే ప్రధాన కారణంగా ఇప్పటికే సమాచారం ఉంది. మళ్ళీ రెండవ విడత న్యాయమూర్తి రావడంతో శనివారం నుండి ఈ కీలక విచారణ మొదలైంది. వైకుంఠద్వార దర్శన టోకెన్ల జారీకి ముందే చోటుచేసుకున్న తొక్కిసలాటకు కారణాలు, అక్కడ భద్రత ఏర్పాట్లుపై సంబంధిత పోలీసు, రెవెన్యూ, టిటిడి అధికారుల వ్యవహారంపై ప్రజల నుండి ఆధారాలు రాబట్టనున్నారు. తిరుపతిలో బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనం లో, శ్రీనివాసం వసతిసముదాయం ప్రాంగణం లోపల, విష్ణునివాసంలో జరిగిన ఘటనలు విషాదకరమే. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులందరికీ తగిన ఆహారం, తాగునీరు,టీ,కాఫీ వంటి సదుపాయాలుగానీ, విశాలమైన చోట్ల వసతి లేకపోవడంతోనే టోకెన్లు జారీ సమయంలో తొక్కిసలాట జరిగిందని కొందరు తెలిపినట్లు సమాచారం. ఒక్కసారిగా నిరీక్షణ ప్రాంతం నుండి క్యూలైన్లలోనికి చేరుకునేందుకు తోపులాట జరిగిందనేది వివరాలు వెల్లడించినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనలో గతంలోనే టిటిడి జెఇఓ గౌతమి, సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణపై బదిలీ వేటు పడిన విషయం విదితమే. బైరాగిపట్టెడలో బందోబస్తు పర్యవేక్షణలో ఉన్న తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి సస్పెన్షన్ చేశారు.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బడే ప్రభాకర్



**విజయవాడ, ఫిబ్రవరి 22.ప్రభాతవార్తప్రతినిధి:** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(ఇండియా) న్యూఢిల్లీ సంఘ 202426 ద్వైవార్షిక ఎన్నికల్లో జాతీయ కార్యవర్గం ఎన్నిక 45మంది పాలకవర్గ సభ్యులతో ఇటీవల ఏకగ్రీవంగా జరిగింది. మధ్యప్రదేశ్ కు చెందిన సురేష్ శర్మ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి బడే ప్రభాకర్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేత ప్రభాకర్ జాతీయ సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, సంఘనేతలు, అధికారులు హర్షం వ్యక్తంచేశారు.

## ఏడు వారాల నగలు: శివరాత్రి అలంకరణలో ప్రత్యేకాకర్షణలు



.విలువ కట్టలేని శెనగపూల దండ,
వజ్ర వైఢ్యూర్యాలు పొదిగిన స్వామి అమ్మవార్ల కిరీటాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఏడాది పొడవునా బ్యాంకు లాకర్లలో కునుకు తీసే స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే వెలుగు చూస్తాయి. వాటితో అలంకరించటం విగ్రహాలకే ప్రత్యేకత సంతరించుకుంటుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కైలాసనాధునికి రాజులు చేయించిన విలుకకట్టలలేని, కోట్ల రూపాయల విలువ కల్గిన నగలతో ముస్తాబు చేయనున్నారు.ఈ మేరకు ఆలయ ఇఓ బాపిరెడ్డి,బాధ్యులు రాజేష్‌గురుకుల్, సూరి గురుకుల్,అకౌంటెంట్ యుగంధర్, బాలాజి బ్యాంకులోంచి ఏడు వారాల నగల్ని బయటకు తీసారు. వాటిని అలంకార గురుకుల్స్‌కు అప్పగించారు. 1999లో అప్పటి ట్రస్టుబోర్డు చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి మొదటి సారి లాకర్లలోని నగల్ని బయటికి తీయించి భక్తులకు చూపించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి రాజులు పరిపాలించిన కాలంలో ఏడు వారాల నగలు విలువ కట్టలేనివి అందించారు. ఈ నగలు మిరాసి ఉన్నంత కాలం ఆలయ ప్రధానార్చకుల చేతుల్లో ఉండేవి. 1984 తరువాత ఈ నగల్ని దేవస్థానంకు అప్పగించారు.అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి సంబంధించి కూడా కోట్ల విలువ చేసే ఏడు వారాల నగల్ని రాజులు బహుకరించారు. అయితే మిరాసి విధానం రద్దు అయిన తరువాత వీటిని దేవస్థానం స్వాధీనం చేసుకుంది. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచారు. 1998 వరకు ఈ నగలకు సంబంధించి భక్తులకు జనానికి తెలియదు. ఆ సంవత్సరం ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న కొండుగారి శ్రీరామమూర్తి చొరవ చూపి బ్యాంకు లాకర్లో మూలుగుతున్న కోట్ల విలువ చేసే బంగారు ఆభరనాల్ని బయటకు తీసారు. వాటిని స్వామి అమ్మవార్లకు అలంకరించి భక్తులకు కనువిందు చేశారు శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లకు రాజులు అందించిన ఏడు వారాల నగల్ని అలంకరించాలని ప్రస్తుత ఇఓ పి.బాపిరెడ్డి నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా భక్తులు స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలతో దరి ్శంచుకోనున్నారు. శనివారం వెండిపల్లకీల్లో దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లు, ఏడు వారాల నగలఅలంకార భూషితులై కనువిందుచేశారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను కొనసాగించాలి

### - సిఎంకు విజప్తి చేసిన రాష్ట్ర ఛాంబర్స్

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో ప్రతిపాదిత వ్యవసాయ ఉద్యాన విశ్వవిద్యాలయాల విలీనాన్ని పునఃపరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది.సీఎం శనివారం ట్రేడర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఎపి ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో వ్యవసాయం, ఉద్యానవన విశ్వవిద్యాలయాలు పోషించే కీలక పాత్రను నొక్కిచెప్పారు. వారి ప్రత్యే సహకారాలను గుర్తిస్తూ ప్రత్యేక పరిశోధన కేంద్రీకృత విద్యరంగ నిర్దిష్ట ఆవిష్కరణలను నిర్ధారించడానికి వారి స్వతంత్ర హోదాను నిలుపుకోవాలని చాంబర్ గట్టిగా వాదించింది. వ్యవసాయం మరియు ఉద్యానవన రెండు విభిన్న విభాగాలు, ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన సవాళ్లు మరియు అవకాశాలను కలిగి ఉన్నాయని ఎపి ఛాంబర్స్ పేర్కొంది. వ్యవసాయం పంటల ఉత్పత్తి నేల నిర్వహణ మరియు ఆహార భద్రతపై దృష్టి సారిస్తుండగా ఉద్యానవన పంటలు అధిక విలువైన పండ్లు కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు మరియు పూల పెంపకంలో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. ఇవి ఎగుమతులు మరియు గ్రామీణ ఉపాధికి గణనీయంగా దోహదం చేస్తాయి. ప్రత్యే విశ్వవిద్యాలయాలను నిర్వహించడం ద్వారా కేంద్రీకృత పరిశోధన మరియు ఆవిష్కరణలు ప్రత్యేక విద్య మరియు శిక్షణ, సమర్థవంతమైన రైతు ఔట్రీచ్ కార్యక్రమాలు మెరుగైన నిధులు మరియు పరిశ్రమలు సహకారం మరియు వ్యవసాయ ఆధారిత వృద్ధికి ప్రభుత్వ దృష్టికి మద్దతు లభిస్తుందని ఛాంబర్స్ అభిప్రాయపడింది. ఆంధ్రప్రదేశ్లో ఆర్థిక వృద్ధికి కీలకమైన ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, ఉద్యానవన కేంద్రీకృత సంస్థల నుంచి అంకితమైన పరిశోదన మరియు మద్దతు నుండి ఎంతో ప్రయోజనం పొందింది. గత 7-8 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ భారతదేశం యొక్క ఉద్యానవన కేంద్రంగా ఉద్భవించింది. పండ్ల ఉత్పత్తిలో నంబర్ 1 మరియు కూరగాయలు ఎగుమతుల్లో నంబర్ 2 స్థానంలో ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2024-29 ప్రారంభించడంతో రాష్ట్రం ఉద్యాన అధారిత పరిశ్రమలు విలువ జోడింపు మరియు ఎగుమతి ప్రోత్సాహానికి తన నిబద్ధతను బలోపేతం చేసింది. రెండు విశ్వవిద్యాలయాల స్వతంత్ర హోదాను నిలుపుకోవడం ఈ దృక్పథానికి అనుగుణంగా ఉంటుందన్నారు.

## మకరవాహనంపై కపిలేశ్వరుడు అభయం

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి శేషవాహనంపై భక్తులకు అభయమిచ్చాడు. తన శిరస్సుపై పరమేశ్వరుడు శేషుని పడగలు గొడుగూగా వహించి పూజలందుకుంటున్నారు. ఉదయం బ్రహ్మోత్సవాల్లో సోమస్కంధమూర్తిగా కామాక్షి అమ్మవారితో కలసి మకరవాహనంపై ఊరేగారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగడంతో భక్తులు కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మకరం గంగాదేవికి నిత్య వాహనం. మకరం జీవప్ర కృతికి ఉదాహరణ.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: 1. మెస్సర్స్ వారాహి నారాయణ గణపతి సిమెంట్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి పడాల బేబీ రెడ్డి, భర్త : పడాల రామచంద్రారెడ్డి, బురుగం గ్రామం & పంచాయితీ, కంచిలి మండలం, శ్రీకాకుళం జిల్లా., 2. శ్రీమతి పడాల బేబీ రెడ్డి, భర్త : పడాల రామచంద్రారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284. 3. శ్రీ పడాల రామచంద్రారెడ్డి, తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 17-156, బిఎస్ కాలనీ 2, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.4. శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి, డి.నెం. 4-8, పల్లపు వీధి, కుటుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533264. 5. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి, తండ్రి : కర్రి సత్యనారాయణ రెడ్డి, గాంధీ నగర్, సోంపేట, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532284.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 01-11-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.01-11-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.98,69,534/- (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.02.11.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.25.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 31-01-2024న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా (తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం అవుట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.01-11-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తుల వివరములు


1. శ్రీ కర్రి శ్రీనివాసరెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి : ఐటమ్ నెం.1: శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి చివర, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.17-407 వద్ద సర్వే నెం.220/4 లోని V ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 40 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 2000 చ॥అ॥లు లేదా 222.22 చ॥గ॥లు మరియు 186.66 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : బెండ్లం దామోదరం గారి ఖాళీ స్థలం, దక్షిణం : పూట్ల గాంధీ గారి ఖాళీ స్థలం, పడమర : బొండపల్లి సింహాచలం గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రాజమార్గం (రోడ్డు). ఐటమ్ నెం.2: శ్రీకాకుళం జిల్లా, సోంపేట సబ్ రిజిస్ట్రేషన్, సోంపేట మండలం, సోంపేట పంచాయితీ, మొగలికొత్తూరు గ్రామం, ఇందిరమ్మపేట వీధి వెనుక వైపు, ఖాళీ స్థలం దక్షిణం వైపు సమీప డోర్ నెం.18-256 వద్ద సర్వే నెం.220/4 ని సూచిస్తున్న కొలతలు తూర్పు - పడమర 20 అ॥లు, ఉత్తరం - దక్షిణం 50 అ॥లు, 1000 చ॥అ॥లు లేదా 112 చ॥గ॥లు మరియు 93.33 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : పడాల రామచంద్రారెడ్డి, తాడి సూర్యనారాయణ రెడ్డి గార్ల ఖాళీ స్థలం, దక్షిణం : పూట్ల మోహన్ దాస్ గాంధీ గారి ఖాళీ స్థలం, పడమర : తేజేశ్వరరావు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రాజమార్గం (రోడ్డు).

2. శ్రీ పడాల రామచంద్రారెడ్డి మరియు శ్రీ తాడి సూర్యనారాయణ రెడ్డి గార్లకు చెందిన ఆస్తి : శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, బురగం పంచాయితీ, బురగం గ్రామం వద్ద 1. సర్వే నెం.40/5ఏ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, 2. సర్వే నెం.40/4 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, 3. సర్వే నెం.40/11ఏ లోని ఎ.0.09 సెంట్లు లేదా 0.036 హెక్టార్లు, 4. సర్వే నెం.40/6ఏ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, 5. సర్వే నెం.40/10ఏ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, 6. సర్వే నెం.40/8ఏ లోని ఎ.0.24 సెంట్లు లేదా 0.096 హెక్టార్లు, 7. సర్వే నెం.40/9ఏ లోని ఎ.0.16 సెంట్లు లేదా 0.064 హెక్టార్లు, 8. సర్వే నెం.40/2 లోని ఎ.0.05 సెంట్లు లేదా 0.020 హెక్టార్లు, 9. సర్వే నెం.41/2ఏ లోని ఎ.0.12 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, 10. సర్వే నెం.41/3ఏ1 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, 11. సర్వే నెం.39/14ఏ లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, 12. సర్వే నెం.39/9ఏ లోని ఎ.0.07 సెంట్లు లేదా 0.028 హెక్టార్లు, 13. సర్వే నెం.39/3 లోని ఎ.0.10 సెంట్లు లేదా 0.040 హెక్టార్లు, 14. సర్వే నెం.39/5 లోని ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు, 15. సర్వే నెం.39/12ఏ లోని ఎ.0.01 సెంట్లు లేదా 0.004 హెక్టార్లు, 16. సర్వే నెం.40/3 లోని ఎ.0.11 సెంట్లు లేదా 0.044 హెక్టార్లు, 17. సర్వే నెం.39/10ఏ లోని ఎ.0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు, 18. సర్వే నెం.39/13ఏ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, 19. సర్వే నెం.40/1 లోని ఎ.0.06 సెంట్లు లేదా 0.024 హెక్టార్లు, 20. సర్వే నెం.40/7ఏ లోని ఎ.0.04 సెంట్లు లేదా 0.016 హెక్టార్లు, మొత్తం ఎ.1.79 సెంట్లు లేదా 0.716 హెక్టార్లు లేదా 8663.6 చ॥గ॥లు లేదా 7277.42 చ॥మీ॥ల విస్తీర్ణం గల మెట్ట భూమి యావత్తు ఆస్తి. ఆస్తి హద్దులు: తూర్పు: నీటి కాలువ, దక్షిణం : గుర్రు లక్ష్మీ నారాయణ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, పడమర : గుర్రు చంద్రమ్మ, పైడిశెట్టి రాధారాణి & ఇతరుల మెట్ట భూమి, ఉత్తరం: జలాంత్రకోట రోడ్డు మరియు గుర్రు చంద్రమ్మ & ఇతరుల మెట్ట భూమి.

తేది: 20-02-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## కుంభమేళాలో పుణ్యస్నానం - ఆధ్యాత్మిక అనుభవం

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుతం యుపిలో కొనసాగుతున్న మహా కుంభమేళాలో పుణ్యస్నానం ద్వారా కలిగే అనుభవం అనిర్వచనీయమైనదని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం నాడు ఆయన ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళా సందర్భంగా పవిత్ర గంగానదిలో పుణ్యస్నానమాచరించారు. ఈ పవిత్ర స్నానం తనకు అత్యున్నత ఆధ్యాత్మిక అనుభవంతో పులకింప చేసిందని ఆయన "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు. ఈ స్నానం సందర్భంగా హైందవ సంస్కృతీ ప్రవాహం యొక్క విశిష్టతను అనుభవపూర్వకంగా తెలుసుకునే అవకాశం తనకు లభించిందన్నారు. ధనిక, పేద కుల, వ్యత్యాసాలకు అతీతంగా ఆధ్యాత్మిక వికాసానికి హిందూ ధర్మం చూపే విశ్వసనీయ మార్గానికి ఈ మహా కుంభమేళా సజీవ సాక్ష్యమని ఆయన అభివర్ణించారు. కోట్లాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రయాగ్ రాజ్ వద్ద పవిత్ర స్నానం చేయటానికి యుపి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

## సీమ మీదుగా గుజరాత్ వెళ్ళే రైలు సర్వీసుల వేళల్లో మార్పులు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్,అహ్మదాబాద్‌లకు వెళ్లే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చెన్నై సెంట్రల్ నుంచి ఏక్తానగర్ వెళ్లే నెంబర్ 20919ఏక్తా ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 18నుంచి ప్రతి శుక్రవారాల్లో మధ్యాహ్నం 3.50గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి రేణిగుంట 6-30/35, కడప రాత్రి 8-08/10, గుంతకల్లు 11-15/20,రాయచూర్ 1-18/20, వాడి 3-20/25, కలబురిగి(గుల్బర్గా) 3-57/04-00,షోలాపూర్ ఉదయం 6-35/40,పూణే 11-00/05,కళ్యాణ్ మధ్యాహ్నం 1-22/25,వైసాయి రోడ్డు 2-20/25,వాపి 3-43/45, వల్సద్ సాయంత్రం 4-05/07,సూరత్ 4-52-55,వడోదర(బరోడా) 6-25/45,ఏక్తా నగర్‌కు శనివారం రాత్రి 8-40గంటలకు చేరుకుంటుంది. అలాగే చెన్నై సెంట్రల్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 20953వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 20నుంచి ప్రతి ఆదివారాల్లో రాత్రి 10-40గంటలకు చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి అర్కోణం 11-38/40,రేణిగుంట 1-10/20,కోడూరు 1-54/55,కడప తెల్లవారుజామున 3-08/10, ఎర్రగుంట్ల 3-38/40, గుత్తి 5-19/20, గుంతకల్లు 5-50/06-00,ఆదోని ఉదయం 6-44/45,మంత్రాలయం 7-13/15, రాయచూరు 7-43/45,యాద్గీర్ 8-43/45, వాడి 10-10/15,కలబురిగి (గుల్బర్గా) 10-52/55, షోలాపూర్ మధ్యాహ్నం 12-20/25,పూణే సాయంత్రం 4-35/40,కళ్యాణ్ 7-27/30, వసాయి రాత్రి 8-25/30,బయిసర్ 9-08/10,వాపి 9-51/53,సూరత్ 11-19/22, వడోదర(బరోడా) అర్ధరాత్రి 12-58/1-03,ఆనంద్ 1-50/52,నదియాడ్ 2-07/09,అహ్మదాబాద్‌కు మంగళవారం తెల్లవారుజామున 3.20గంటలకు చేరుకుంటుంది.

# వరుస హత్యల కలకలం

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

రాష్ట్రంలో వరుస బహిరంగ హత్యలు, కిరాతక హత్యలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. చట్టం అంటే భయం లేదు. పోలీసులంటే లెక్కలేదు. చిన్నపాటి తగాదాలు, భూ వివాదాలతో ప్రత్యర్థులను దారుణంగా అంతమొందించే విషసంస్కృతి వేళ్లూనుకోవడం అన్నివర్గాలను షాక్‌కు గురి చేస్తోంది. ఇదే సమయంలో తమ వారిని చిన్నపాటి కారణాలతో దారుణంగా చంపుతున్న వ్యక్తుల దారుణ ఘటనలు సైతం రాష్ట్రవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. హత్యల తరువాత తాఫీగా పోలీసులకు లొంగిపోతున్న నిందితుల్లో కొందరు ఆ తరువాత కోర్టుల నుంచి బెయిలు పొందుతూ ఆనక దర్జాగా మళ్లీ నేరప్రవృత్తిలో కొనసాగుతున్నారు. వరుసహత్యల్లో కొన్ని సుపారి హత్యలు కూడా వుండడం గమనార్హం. హత్యలతో పాటు హత్యాయత్నం వంటి తీ వ్రమైన కేసుల్లో నిందితులకు సులభంగా బెయిలు లభిస్తుండడం ఒక ఎత్తయితే చాలా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు వేయించడంలో పోలీసులు విఫలమవుతుండడం కూడా ఈ తరహా నేరాల పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు. కొన్ని సందర్భాలలో హత్యల తరువాత నిందితులు రొమ్ము విరుస్తూ చేతులు పైకెత్తి మేమే గెలిచాం..హాహా...ఓహో... అంటూ మీడియా, పోలీసుల సమక్షంలో నినాదాలు చేయడం పైశాచిక ప్రవృత్తికి నిదర్శనంగా చెప్పాలి. రాష్ట్రంలో గత ఏడాది 856 హత్యలు జరిగినట్లు పోలీసు గణాంకాలు చెబుతుండగా ఇందులో హత్యలతో కూడిన బందిపోటు దోపిడీల సంఖ్య 83వున్నాయి. 2023లో 789 హత్యలు జరగగా బందిపోటు దోపిడీల సంఖ్య 59వున్నాయి.మొత్తం హత్యలలో 200వరకు జంట నగరాలు శివారు ప్రాంతాలలోనే జరుగుతున్నాయి.కాగా రాష్ట్రంలో జరుగుతున్న హత్యల్లో కీలకమైన కేసులు కొన్నింటిని మినహాయించి మెజారిటీ కేసుల్లో దోషులకు శిక్షలు పడడం లేదనే వాదన వుంది. నిపుణులు చెబుతున్న దానిప్రకారం 80 శాతం వరకు కేసులు కోర్టుల్లో నిలవడం లేదంటే పోలీసుల దర్యాప్తు ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. ఒకప్పుడు ఒకచోట హత్య జరిగిందంటే పోలీసులు తీవ్రంగా వ్యవహరించే వారు. కానీ నేడు హత్యలు సాధారణ నేరాలను మించిపోయాయంటే అతిశయోక్తి కాదు. ఒక మనిషిని కొందరు కలిసి చంపడం నీచంగా చెప్పాలి. ఈతరహా నేరాలకు పాల్పడే వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నా నిందితులను పొరుగు రాష్ట్రాలలో ముఖ్యంగా కర్ణాటకసహా పలు రాష్ట్రాల్లో వున్నట్లుగా కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర పాటు జైల్లో నిర్బంధించలేకపోవడం ఇక్కడి పోలీసు వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు. ఒక రకంగా ఇదిచట్టాలలో వున్న లోపాలుగా వారంటున్నారు.



దీని కారణంగా హత్యలకు పాల్పడుతున్న నిందితులు రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే బెయిలుపై విడుదలవుతున్నారు. కొన్నిసార్లు నెలన్నరలోపే విడుదలవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇక హత్యలవంటి తీవ్రమైన కేసుల్లో నిందితులపై మోపుతున్న అభియోగాలు కోర్టుల్లో చాలా సందర్భాలలో నిలబడడంలేదు. ఈ కారణంగా నిందితులు నిర్దోషులుగా విడుదలవుతుండడం పోలీసు శాఖకు పెద్ద వెలితిగా మారింది. సరిగ్గా ఈ అంశాలే హత్యలకు బరితెగిస్తున్న వ్యక్తులకు ఊతంగా మారుతుందనే విమర్శలు వున్నాయి. ఇది ముమ్మాటికి నిజమని నిపుణులుంటున్నారు. హత్యలకు పాల్పడ్డ వారిపై కొంతకాలం పోలీసులు నిఘా వుంచి ఆ తరువాత తమ పనుల్లో బిజీగా వుండడంవల్ల వీరి గురించి మరచిపోతున్నారు. హత్యకేసులతోపాటు హత్యకు ప్రయత్నించిన కేసుల్లో నిందితులుగా వున్న వారిపై పోలీసులు వెంటనే రౌడీషీట్ తెరుస్తూ వారంతా కొన్ని రోజుల పాటు ప్రతి రోజు, మూడు నెలల తరువాత వారానికి ఒకసారి, చివరగా ఇంకొంత కాలం తరువాత నెలకోసారి పోలీసు స్టేషన్లకు వచ్చి తమ వివరాలు ఇవ్వాల్సి వుంది. అయితే చాలాచోట్ల ఈ ప్రక్రియ సవ్యంగా అమలవడం లేదనే ఆరోపణలున్నాయి. నిందితుల తరపున కొందరు బడా నేతలు పోలీసులకు నజరానాలు ఇస్తూ హత్య కేసుల్లో నిందితులు స్టేషన్లకు రాకుండా చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇలా హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నిందితులుగా వున్న వారు బడానేతలతో కలిసి పోలీసులకు ఆమ్యామ్యాలు ఇస్తూ దర్జాగా తిరుగుతూ మళ్లీమళ్లీ నేరాలు చేస్తున్నారనే అభియోగాలు కూడా వున్నాయి. ఇక చాలాకేసులు కోర్టులో వీగిపోవడానికి పోలీసుల విచారణ సరిగ్గా సాగడం లేదనే ఆరోపణలువున్నా న్న అసలు విషయం మాత్రం కోర్టుల్లో దాఖలు చేస్తున్న ఛార్జిషీట్లు సవ్యంగా వుండడం లేదని న్యాయ నిపు ణులు అంటున్నారు. హత్యలు, హత్యాయత్నం కేసుల్లో నింది తులుగా వున్నవారిపై పోలీసులు కోర్టులకు సమర్పించే ఛార్జిషీట్లు చాలావరకు సరిగ్గా వుండడంవల్ల నిందితులు అతి సుల భంగా తప్పించుకుంటున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవా దులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల వెలుగు చూసిన సంచలన హత్యల విషయానికి వస్తే భూపాలపల్లిలో మేడిగట్ట ప్రాజెక్టు సవ్యంగాలేదని మొదటగా పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తిని ప్రత్యర్థులు నడిరోడ్డుపై కిరాతకం గా కత్తులతో పొడిచి హత్యచేశారు. భూ వివాదం కారణంగా ఈ హత్య జరిగినట్లు చెబుతున్నా దీని వెనుక రాజకీయ కార ణాలున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ హత్యకు సంబంధించిన కేసువిచారణను సిఐడికి అప్పగించా రు. అంతకు ముందు మేడ్చల్‌లో ఉమేష్ అనే వ్యక్తిని అతని సోదరులే నడి రోడ్డుపై వెంటాడి కత్తులతో పొడిచి, గొడ్డలితో నరికి చంపారు. కుటుంబ కలహాల వల్ల ఈ హత్య జరిగినట్లు తేలింది. హత్య తరువాత నిందితులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం పట్టపగలు కుషాయిగూడలో ఒక యువకుడు ఆస్తి వివాదం కారణంతో తండ్రిని నడిరోడ్డుపై కత్తితో పొడిచి చంపాడు. ఈ మూడు హత్యలకు ముందు శివార్లలోని మీర్‌పేట్‌లో గురుమూర్తి అనే మాజీ సైనికుడు తన భార్యను కిరాతకంగా హత్యచేసి శవాన్ని ఇంట్లోనే ముక్కలు చేసి, వాటిని వేడినీళ్లలో వుంచి, గ్యాస్ స్టౌవ్‌పై మాడిపోయాలచేసి, ఆనక మాంసం ముద్దలు పౌడర్‌గా మారాక సమీపంలోని చెరువులో పడవేసిన వైనం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. అంతకు ముందు మీర్‌పేట్‌లోనే రెండు కిరాతక హత్యలు జరిగాయి. మూడేళ్లక్రితం నిజామాబాద్‌లో న్యాయ వాద వృత్తిలో వున్న దంపతులను ప్రత్యర్థులు దారికాచిహత్య చేయడం సంచలనం రేపింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుం డగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది. నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేక దేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థ వుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యే కంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతో పాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అ నుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుం టున్నారని న్యాయ నిపుణుల తో పాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇక నైనా దృష్టి సారించాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడిన వారికి కర్ణాటకతోపాటు పలు ఉత్తరాదిరాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడా దిన్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్‌స్టాప్ పెట్టవచ్చని న్యాయనిపుణులు అంటున్నారు. •

ఇటీవల కాలంలో రాష్ట్రంలో మరికొన్ని హత్యలు ఈ తరహాలోనే జరగడం గమనార్హం. ఇది లావుండగా హత్యలతోపాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడాలంటే సాక్షులు కోర్టులో సాక్ష్యం చెపా ్పల్సి వుంటుంది.నిందితులకు శిక్షలు పడాలంటే ఇది ఎంతో ముఖ్యం. అనేకదేశాల్లో సాక్షులను కాపాడుకునే వ్యవస్థవుంది. ఈవ్యవస్థను విట్‌నెస్ ప్రొటెక్షన్ సిస్టం అని పిలుస్తుంటారు. ఈ వ్యవస్థ పటిష్టంగా వుండేందుకు ఆయా దేశాల్లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంటారు. అవసరమైతే సాక్షులకు పోలీసు విభాగాలు తాముండే సురక్షిత ప్రాంతాలలోనే వుండే వీలు కల్పించడంతోపాటు ఇదే ప్రాంతంలో ఉద్యోగాలు కూడా ఇస్తారు. ఈ తరహా వ్యవస్థను ఇండియాలోనూ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ దశాబ్దాలుగా అనుకుంటున్నా ఆచరణలో అమలు కావడం లేదు. ఈ కారణంగా హత్యలు, హత్యాయత్నాల వంటి కేసుల్లో నిందితులు సాక్షులను ప్రలోభపెట్టడం, లేదా తమకు అనుకూలంగా మలచుకుని కోర్టులకు రాకుండా చేయడం, ఒకవేళ వచ్చినా సాక్ష్యం చెప్పకుండా చేసి కేసుల నుంచి సులభంగా తప్పించుకుంటున్నారని న్యాయ నిపుణులతోపాటు సీనియర్ న్యాయవాదులు అంటున్నారు. ఈ విషయంలో పోలీసు విభాగం ఇకనైనా దృష్టి సారించాల్సిన అవ సరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. హత్యలు, హత్యాయత్నా లకు పాల్పడిన వారికి కర్ణాటకతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వున్నట్లుగా ఏడాది న్నర నుంచి రెండేళ్ల పాటు బెయిలు రాకుండా చూసేలా చట్టాలను మార్చాలని, ఈ వ్యవధిలోనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తిచేసి నింది తులకు జీవితఖైదు శిక్షలు పడేలా చేయడం ద్వారా హత్యలు, హత్యాయత్నాల వంటి తీవ్రమైన నేరాలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చని న్యాయ నిపుణులు అంటున్నారు. •

# గెలిచినట్లేనా?

రాష్ట్రం

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

నేరం చేయకపోవడం వేరు,నేరం చేశాడనే అభియోగానికి సాక్ష్యాధారాలు లేకపోవడం వేరు. కానీ కోర్టునుంచి ఈ రెండింటికి 'క్లీన్‌చిట్' అనేపదాన్నే ఉపయోగిస్తారు.'ముడా' కుంభకోణంలో చిక్కుకొన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య,ఆయన భార్య పార్వతి,కొందరు సమీపబంధువులకు అలాంటి 'క్లీన్‌చిట్' లభించడంతో ఆ కుంభకోణం నుంచి ముఖ్యమంత్రి బయటపడినట్లే అనే ప్రచారమే జరుగుతోంది.ఆరోపణలన్నీ తప్పనీ, కుంభకోణంతో సిద్ధరామయ్యకుగానీ, ఆయన భార్యకు గానీ ఎలాంటి సంబంధంలేదనీ ఆయన అనుచరులు, కాంగ్రెస్ నేతలు పుంఖానుపుంఖాలుగా ప్రకటనలు చేస్తున్నారు. గత బుధవారం (19, ఫిబ్రవరి) లోకాయుక్త పోలీసులు ఇచ్చిన నివేదిక తర్వాత సిద్ధరామయ్య అనుచరులు సంబరాలు కూడా ప్రారంభించారు. అయితే సిద్ధరామయ్య గండంనుంచి గట్టెక్కినట్లేనా? అన్నది పెద్ద ధర్మ సందేహం. సామాజిక కార్యకర్త 'స్నేహమయి' కృష్ణ గతసంవత్సరం 'ముడా' కుంభకోణం గురించి చాలా అంశాలు బహిర్గతం చేస్తూ సిద్ధరామయ్య, ఆయన భార్య ఏ మేరకు అక్రమంగా ప్లాట్లు తమవశం చేసుకొన్నారో వివరించారు. అప్పటి నుంచి కర్ణాటకలో మొదలైన రాజకీయ తుఫాన్ చివరికి ముఖ్యమంత్రి పదవికే ఎసరు పెట్టేలా మారింది.అదే అదనుగాఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ పావులు కదపడం ఆరంభించారనీ, సిద్దూ రాజీనామా తప్పదనీ వార్తలు వ్యాపించాయి. ఈ వేడి మరింత అధికమవుతున్న దశలో లోకాయుక్త నివేదిక విడుదల కావడం ముఖ్యమంత్రి,ఆయన కుటుంబ సభ్యులకుఊరట కలిగించినా,రాజకీయవర్గాలలో మాత్రంఅలజడిని రేపుతూనే ఉంది. దానికి ప్రధాన కారణం లోకాయుక్త నివేదికలో సిద్దూకి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలకు ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదని చెప్పడమే. 'మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' నుంచి కోట్లాది రూపాయల విలువైన భూములను తనభార్య పార్వతికిలభించేలాముఖ్యమంత్రి కుట్రచేశారంటూ సమాచారహక్కు చట్టం కింద సామాజిక కార్యకర్తలు టిజె అబ్రహాం,ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ గవర్నర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈకేసుపై సమగ్రదర్యాప్తు జరిపించాలని కూడా వారు కోరారు. గవర్నర్ వెంటనే అనుమతి ఇవ్వటంతో దానిపై విచారణ మొదలయింది. ఆ తర్వాత కేసు అనేక మలుపులు తిరిగిందికూడా.ఈ కేసులో సిద్దరామయ్య, ఆయన భార్యతోపాటు బామమరిది మల్లికార్జున స్వామితోపాటు భూ యజమాని దేవరాజు కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. గవర్నర్ తవర్ చంద్ గెహ్లాట్ తక్షణమే విచారణకు అనుమతించడం కూడా గతంలో సంచలనం కలిగించింది.



సిద్దరామయ్య

ముఖ్యమంత్రి వంటి కీలక నేతపై వచ్చిన ఆరోపణలపై విచారణకు అనుమతివ్వాలంటే కొంత 'ప్రాసెస్' జరగవలసిఉంటుంది. ఈలోగా సిఎం టెర్మ్ పూర్తయ్యే అవకాశం కూడా ఉంటుంది.కానీ ప్రభుత్వం కాంగ్రెస్‌ది కావడం వల్లనే గవర్నర్ అనుమతి వెంటనే లభించి ఉండవచ్చుని కూడా రాజకీయవర్గాలలో భావించారు. ముఖ్యమంత్రి సతీమణి పార్వతికి మైసూరులోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. దానిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ 'బహుమతి'గా ఇచ్చారు. ఆ స్థలాన్నిఅభివృద్ధి చేయడానికి 'ముడా'తీసుకొంది. ఆ భూమిని స్వాధీనంచేసుకొన్నందుకు పరిహారంగా దక్షిణ మైసూరులోని విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. ఇదంతా2021లో జరిగింది. విజయనగర్‌లో కేటాయించిన ప్లాట్లు చాలా 'పోష్'కావడంతో ఆ కేటాయింపు వల్ల ప్రభుత్వానికి 45 కోట్ల వరకు నష్టం వచ్చినట్లుగా సమాచారం. సిద్దరామయ్య కుమారుడు ఎస్.యతీంద్ర, పలువురు 'ముడా' అధికారులకు కూడా ఈకుంభకోణంతోసంబంధం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో వారందరిని ఈ కేసులో చేర్చడంతో అతిపెద్ద కుంభకోణంగా మారింది.గతంలో అప్పటి ముఖ్యమంత్రియెడ్యూరప్పపై కూడా ఇటువంటి ఆరోపణలే రావడంతో ఆ కేసు విచారణ కూడా అప్పటి గవర్నర్ అనుమతి మంజూరు చేశారు. 2011 అక్టోబర్‌లోయెడ్యూరప్పను అరెస్టు చేశారు కూడా. దానితో ఆయన సిఎం పదవికి రాజీనామా చేసి23రోజులు జైలు శిక్ష కూడా అనుభవించారు. సిద్దరామయ్య కేసులో ఇడికూడా చర్యలు చేపట్టింది. భూకుంభకోణం ఆరోపణలపై మనీలాండరింగ్ కేసు కూడా నమోదుచేసింది. దానితో రకరకాల కేసులు మెడకు చుట్టుకోవడంచూసి తనకు 'ముడా' కేటాయించిన 14 ప్లాట్లను తిరిగి ఇచ్చివేస్తున్నట్లుగా పార్వతి ప్రకటించారు. ఆమేరకు 'ముడా' కమిషనర్‌కు ఓ లేఖపంపించారు.గవర్నర్ అనుమతిని కర్ణాటక హైకోర్టు సమర్థించడమేగాక లోకాయుక్త విచారణకు కూడా ఆదేశించింది. అయితే లోకాయుక్త విచారణ అనగానే కేసులో నిజానిజాలు బయటకు వస్తాయా? అనే సందేహం కూడా అందరిలో కలిగింది.లోకాయుక్త నుంచివచ్చే తీర్పులపై గతంలో చాలామంది అనుమానాలు వ్యక్తం చేసిన ఉదాహరణలు అనేకం.అధికార నేతల నుంచి ప్రయోజనాలు ఉంటాయనీ, అందువల్లనే లోకాయుక్త నుంచి నిష్పాక్షికమైన విచారణ జరగదనీ గతం లో ఆరోపణలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు సిద్దరామయ్య విషయంలో లోకాయుక్త ఇచ్చిన 'క్లీన్‌చిట్' నివేదిక విషయంలో కూడా అవే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంపి, ఎమ్మెల్యేల స్పెషల్ కోర్టుకు లోకాయుక్త నివేదిక సమర్పించడంతో ఒక అంశం పూర్తయింది కానీ తుది తీర్పు ఇంకా వెలువడవలసి ఉంది. ఈ కేసులోని ఆరోపణలకు తగిన సాక్ష్యాధారాలు లేవని మాత్రమే లోకాయుక్త చెప్పింది కానీ సిద్దరామయ్య 'నిర్దోషి'గా ప్రకటించలేదు గనుక దీనిపై తాము తిరిగి అప్పీలు చేస్తున్నామని కృష్ణ అంటున్నారు. అంటే కేసుకు ఇంకా తెరపడలేదనే అనుకోవాలి.కోర్టు ఎటువంటి తీర్పు చెబుతుందనే అంశంపై సిద్దరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈలోగా అన్ని సంబరాలెందుకో ఆయన అభిమానులు ఆలోచించుకోవాలి. ఈ నెలాఖరులో బహుశా కోర్టు తీర్పు వెలువడే అవకాశాలున్నాయంటున్నారు. •

# కటకటాల్లో కొరియానేత!

దేశం

ద.కొరియా

**గన్ని మోహన్**

పారిశ్రామికంగా సుసంపన్న దేశంగా భాసిల్లుతున్న దక్షిణ కొరియా రాజకీయ సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. దేశఅధ్యక్షుడు పదవీచ్యుతిపొంది అరెస్టు అయి జైలుకుపోగా విచారణకు హాజరయ్యేందుకు సియోల్ వీధుల్లో జైలుగార్డుల భారీ భద్రతమధ్య కోర్టులకు వెళుతున్నాడు. ఈ వారాంతంలోనే ఆయన రెండు కేసుల్లో కోర్టుకు హాజరయ్యాడు. దక్షిణకొరియా ప్రభుత్వంపై తిరుగుబాటు ప్రకటించారని ఒకటి, తనను అధ్యక్ష పదవినుంచి దించివేసేందుకు కుట్రలు జరిగాయని విచారణల్లో సహకరించకపోగా తిరుగుబాటు చేసారని మరో అభియోగం ఆయనపై ఉన్నాయి. దక్షిణకొరియా చరిత్రలో పదవిలో ఉన్న అధ్యక్షుడు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. రెండింటిలో ఒకటి శిక్షార్హమైన నేరంకాగా మరోటి పదవీచ్యుతి. ఈ రెండూ కూడా గత ఏడాది డిసెంబరులో స్వల్ప కాలంపాటు ఆయన విధించిన మార్షల్ లా వల్లనే అన్నది తెలిసిందే. సియోల్ సెంట్రల్ జిల్లాకోర్టుకు భారీ భద్రత నడుమ ఆయన విచారణకు హాజరయ్యారు. కోర్టులో ముందు సాక్షుల వాంగ్మూలాలు, అనంతరం యూన్‌పై క్రిమినల్ విచారణ వంటి వాటిని నిర్ధారిస్తారు. మరోకేసులో ప్రాథమిక విచారణను మార్చికి వాయిదావేసారు. తమ క్లయింట్ యూన్‌ను ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసారని, వెంటనే ఆయన అరెస్టును రద్దుచేసి ఆయన్ను కస్టడీ నుంచి విడుదల చేయాలని వాదించారు. నేషనల్ అసెంబ్లీ ఇప్పటికే ఆయన్ను గద్దెదించింది. ప్రధాని హాన్‌డక్‌సూ ఒక సాక్షిగా కోర్టుహాలులోకి రావడంతో యూన్ అక్కడినుంచి పక్కకు వెళ్లిపోవడం వంటి సంఘటనలుచూస్తే ఆయన సొంతపార్టీలోనే ఆయనకు అసమ్మతి సెగలు పెరిగిపోయాయయని తెలుస్తోంది. అధ్యక్షుడు, ప్రధాని ఒకేసారి కోర్టుహాలులో కనిపిస్తే దేశ ప్రజలకు తప్పుడు సంకేతాలు వెలువడతాయని అందువల్లనే వేరువేరుగా విచారణ చేయాలన్న ప్రతిపాదనతో ప్రధానిని కోర్టుహాలులో ఉంచి యూన్‌ను తాత్కాలికంగా బయటకు పంపించారు. మార్షల్‌లాను ప్రకటించేముందు కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయాలనుచర్చించాల్సి ఉండగా యూన్ ఆవిషయంలో పూర్తిగా విఫలం అయ్యారని ప్రధాని హ్యాన్‌డక్ వాదించారు. మార్షల్‌లా పరంగాయూన్ రాజ్యాంగ నిబంధనలు సైతంఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. కేబినెట్‌లో ఏఒక్క సభ్యుడు కూడా యూన్ మార్షల్‌లా ప్రకటనకు మద్దతివ్వలేదని అటువంటి పరిస్థితుల్లో మార్షల్‌లా ఎలా విధిస్తారని ఆయన కోర్టుకు నివేదించారు. ఉత్తరకొరియాకు సన్నిహితంగా మెలుగుతున్నారని, దేశద్రోహ చర్యలకు పాల్పడుతుండటంవల్లనే దేశాన్ని రక్షించడంకోసం తాను మార్షల్‌లా విధించాల్సి వచ్చిందని యూన్ సుక్ ఇయోల్ చెప్పిన సంగతి తెలిసిందే. తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడంతో వెనువెంటనే ఆయన మార్షల్‌లా విరమించుకున్నారు. అయితే పాలనలో యూన్ విఫలం అయ్యారంటూ ఆయన తక్షణమే గద్దెదిగిపోవాలని చట్టసభలో సభ్యులంతా ఏకమై తీర్మానం ప్రతిపాదించారు. యూన్‌కు వ్యతిరేకంగా ప్రధాని, నిఘా ఏజెన్సీ డిప్యూటి డైరెక్టర్లు కూడా తమ వాదనలు వినిపించారు. కీలకమైన రాజ కీయ నాయకులందరినీ అదుపులోకి తీసుకోవాల ని ఆదేశించారని వారిలో స్పీకర్ వూవాన్‌షిక్‌తో పాటు ప్రతిపక్షనేత లీ.జాయ్ మ్యుంగ్ వంటి వారున్నట్లు ధర్మాసనం ముందు వివరించారు. గతనెల 26వ తేదీనే తిరుగుబాటు అభియోగాలపైయూన్‌ను అరెస్టు చేయాలని నిర్ణయించారు. ఈ అభియోగాలు రుజువైతే జీవితాంతం జైలు లేదా మరణ శిక్షకూడా విధించే అవకాశాలున్నాయి. దక్షిణ కొరియాలో అధ్యక్షులకు ఇలాంటి శిక్షలనుంచి కొంతమేర ఉపశమనం లభిస్తుంది. అయితే దేశద్రోహం,తిరుగుబాటు వంటి నేరాలపై మాత్రం ఎలాంటిమినహాయింపులు రావు. దేశంలో మార్షల్‌లా విధించడం అక్రమమని జాతీయ అసెంబ్లీని రద్దుచేసి రాజకీయ నాయకులు, ఎన్నికల అధికారులు అందరినీ అరెస్టులు చేయాలని భావించడం నియంతృత్వానికి దారితీస్తుందని ప్రభుత్వంలోని ఇతర పెద్దలందరూ కూడా ధర్మాసనం ముందు తమతమ వాంగ్మూలాలను ఇచ్చారు. వీటన్నింటినుంచి దేశాన్ని రక్షించేందుకే యూన్‌ను అధ్యక్ష అధికారాలను రద్దుచేసి ఆయన్ను పదవీచ్యుతి చేయాల్సివచ్చిందని జాతీయ అసెంబ్లీ ప్రతినిధులు కూడా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ముందే యూన్ తన భవిష్యత్తును పరీక్షించుకోవాల్సి వస్తోంది. మార్షల్‌లాను కేవలం ఆరుగంటల్లోనే యూన్ ఎత్తివేసారు. దేశంలో రాజకీయ దుమారం పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో తన నిర్ణయం నుంచి యూన్ వెనక్కితగ్గారు. యూన్‌కు మద్దతిస్తున్న కన్సర్వేటివ్‌లు, యూన్‌తరపు న్యాయవాదులు జిల్లాకోర్టు పరిధిని అతిక్రమించిందంటూ వాదించారు. అయినా కూడా యూన్‌ను అరెస్టు చేయాల్సిందేనన్న రూలింగ్‌తో ఇప్పుడు ఇటు జైల్లలోను అటు కోర్టుల చుట్టూ యూన్‌సుక్ ఇయోల్ న్యాయం కోసం వెంపర్లాడాల్సి వచ్చింది.ఆయన అనాలోచిత నిర్ణయాలే ఆయనకు ఈ పరిస్థితిని తెచ్చిపెట్టాయని కన్సర్వేటివ్‌లు కూడా భావిస్తున్నారు.తిరుగుబాటు ఆరోపణలపైనే యూన్‌తో పాటు ఆనాడు రక్షణమంత్రిపోలీస్ చీఫ్, అనేక మంది మిలిటరీ కమాండర్లను కూడా అరెస్టుచేసారు. ఇప్పుడు శిక్షార్హమైన కేసులనుంచి బయటపడటం కంటే దక్షిణకొరియా అధ్యక్షుడికి రాజ్యాంగ ధర్మాసనం ముందు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన అనివార్య పరిస్థితులు అలుముకున్నాయి. తన భవిష్యత్తుకాలమే నిర్ణయిస్తుందన్న ధైర్యంతో ఉన్న యూన్‌కు రాను రాను మద్దతు కూడా తగ్గుతుండటంతో కీలకమైన ఈ రెండు కేసులనుంచి బయటపడటం సాధ్యంకానిపనేఅని ఆయన సన్నిహితులు కూడా చేస్తున్న వాదనల్లో వాస్తవం లేకపోలేదు.మొత్తంగా చూస్తేయూన్‌సుక్ ఇయోల్ తొందరపాటు నిర్ణయాలే ఆయన భవిష్యత్తుకు గండికొట్టాయని చెప్పాల్సి ఉంది.ఇప్పుడు భారం అంతా కోర్టులపైనే వేసి న్యాయం కోసం యూన్ కాలక్షేపం చేయకపత్పదు. •



యూన్‌సుక్ ఇయోల్

# డీ లిమిటేషన్ దక్షిణాదికి శాపమా?



సుంకవల్లి సత్తిరాజు

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గాల డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్ల బిల్లు అమలు, జమిలీ ఎన్నికలు కీలకాంశాలుగా మారబోతున్నాయి. లోక్‌సభలో బిజెపికి తగినంత మెజారిటీ లేని దృష్ట్యా జమిలీ ఎన్నికలు జరుగుతాయా? లేదా? అనే సంశయం నెలకొంది. మహిళల రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే ఆమోదం పొందిన దృష్ట్యా, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగవచ్చు. జనగణన జరిగి, నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత మాత్రమే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుంది. ఈ సంవత్సరం జనగణన జరగవచ్చనే సూచనలు కనిపిస్తున్నా యి. ఏకారణం చేతనైనా జనగణన చేపట్టకపోతే లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు సంబంధించి నియోజకవర్గాల పునర్వి భజన కూడా వాయిదా పడుతుందని చెప్పవచ్చు. ప్రస్తుతం వెలువడుతున్న కథనాల ప్రకారం ఈ ఏడాది జనగణన జరుగుతుందని, వచ్చేఏడాది డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కావచ్చనే సమాచారముంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల ప్రక్రియకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. 1950జనవరి 25వ తేదీన ఏర్పడిన స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమీషన్ ఎన్నికల వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టింది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభలకు సీట్ల సంఖ్యను నిర్ణయించడానికి రాష్ట్రపతి ఉత్తర్వులతో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేస్తుంది. 1971లో జరిగిన జనగణన ఆధారంగా డీలిమిటేషన్ కమీషన్ లోక్‌సభ స్థానాలను నిర్ణయించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే హక్కు ఎవరికీ ఉండదు. డీలిమిటేషన్ కమిటీ నిర్ణయాలను లోక్‌సభ, శాసనసభలకు తెలియ చేస్తారు. ఈ నిర్ణయాలపై న్యాయస్థానాలకు వెళ్లే అధికారం ఉండదు. 1952, 1963, 1973, 2002వ సంవత్సరాల్లో నాలుగు పర్యాయాలు జనాభా ప్రాతిపదికన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల సీట్ల సంఖ్యను పెంచడానికి డీ లిమిటేషన్ కమిటీలు ఏర్పడ్డాయి. భారతరాజ్యాంగం 1950 లో అమల్లోకి వచ్చింది. 1951-52 సంవత్సరాల మధ్య సుమారు నాలుగు నెలలపాటు మొదటి లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పటి దేశ జనాభా సుమారు 36కోట్లు. 499లోక్‌సభ సీట్లకుగాను 489 సీట్లకు అప్పట్లో ఎన్నికలు జరిగాయి. అప్పటి ఓటర్ల సంఖ్య సుమారు 17 కోట్లు. 1952 ఏప్రిల్ 17న మొదటి లోక్‌సభ ఏర్పడింది. ప్రస్తుత పార్లమెంటు దిగువ సభలోగల 543 మంది సభ్యులు 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అప్పటి పరిస్థితులను బట్టి లోక్‌సభ,రాష్ట్ర శాసన సభల్లో ఆంగ్లో ఇండియన్‌లకు రిజర్వేషన్లు ఇవ్వబడ్డాయి. కేవలం పది సంవత్సరాలపాటు ఈ రిజర్వేషన్ల ఉనికి అమల్లోఉండాలి. అయితే రాజ్యాంగసవరణల ద్వారా2020 వరకు ఆంగ్లో ఇండియన్ల రిజర్వేషన్లు కొనసాగాయి. చట్ట సవరణ ద్వారా 2020లో ఈ రిజర్వేషన్లను రద్దు చేసారు. దేశంలో ప్రతీ పది సంవత్సరాల కొకసారి జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 2011 వ సంవత్సరంలో దేశంలో జనగణన జరిగింది. 2021లో జరగవలసిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదాపడింది. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశాలున్నాయి. జనగణన ప్రక్రియ సుమారు సంవత్సరం పాటు కొనసాగుతుంది. 2026లో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో సీట్లసంఖ్య పెంచడానికి డీ లిమిటేషన్ కమీషన్ ఏర్పాటు చేయబడుతుందని తెలుస్తున్నది. అనధికార అంచనాల ప్రకారం ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య మరో 300వరకు పెరగవచ్చనే అంచనా ఉంది. డీ లిమిటేషన్ జరిగితే కొన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుందనే అభ్యంతరాలతో అప్పట్లో ఇందిరా గాంధీ,వాజ్‌పేయ్ ప్రభుత్వాలు డీలిమిటేషన్ ప్రక్రియకు విరామం ప్రకటించాయి.




రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై పడకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా,నియోజకవర్గాల సంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. రాష్ట్రాల జనాభా నియంత్రణ కార్యక్రమాల ప్రభావం చట్టసభల సీట్ల సంఖ్యపై ప్రభావం చూపకూడదన్న ఉద్దేశ్యంతో జనాభా పెరిగినా, ఓటర్ల సంఖ్య పెరుగుతున్నా, నియోజకవర్గాలసంఖ్యను పెంచకుండానే ఎన్నికలు జరుపుతున్నారు. అయితే ఈసంవత్సరం జనగణన ప్రారంభమైతే, 2026లో డీలిమిటేషన్ కమీషన్ ఏర్పాటుచేసే అవకాశముంది. జనాభా ప్రాతిపదికన ప్రస్తుతమున్న 543లోక్‌సభ సీట్ల సంఖ్య753 నుండి 848 వరకు పెరగవచ్చునని ఒక ప్రచారం వ్యాప్తిలో ఉంది. 2023, 2024 అనధికారిక అంచనాల ప్రకారం వివిధ రాష్ట్రాల నుండి పెరిగే లోక్‌సభ సీట్ల సంఖ్య ఎలా ఉండబోతుందో స్థూలంగా ఒక నిర్ధారణకు రావచ్చు. జనగణన జరిగే వరకు లోక్‌సభలో ఏఏ రాష్ట్రాలకు ఎన్ని సీట్లు పెరుగుతాయే ఖచ్చితంగా ఒక నిర్ధారణకు రాలేము. కొన్ని అంచనాల ప్రకారందేశంలో అతి పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్లసంఖ్య 80నుండి 128కి, బీహార్‌లో 40నుండి 70వరకు, రాజస్థాన్‌లో 25నుండి 44 వరకు, మహారాష్ట్రలో 48నుండి 68వరకు, మధ్యప్రదేశ్‌లో 29నుండి 47వరకు లోక్‌సభ సీట్లసంఖ్య పెరగవచ్చుననే అంచనా ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కేవలం మూడుచొప్పున లోక్‌సభ సీట్లు పెరుగుతాయని, తమిళనాడులో రెండు సీట్లు పెరుగుతాయని, కర్ణాటకలో28నుండి 36కు పెరగవచ్చు.కేరళలో ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 20నుంచి19కి పడిపోయే అవకాశముంది. 2026 నాటికి జనగణన పూర్తయి,ప్రస్తుతమున్న 543 లోక్‌సభ సీట్లను అలాగే ఉంచి, జనాభా ప్రాతిపదికన లోక్‌సభలో సీట్లను కేటాయిస్తే యు.పిలో 11 సీట్లు,బీహార్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 4,రాజస్థాన్‌లో 6సీట్లుపెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలైన ఉభయ తెలుగు రాష్ట్రాలు ప్రస్తుతమున్న సీట్లలో 8సీట్లు కోల్పోవచ్చు. కర్ణాటక, కేరళ రాష్ట్రాలు 2సీట్ల చొప్పు న కోల్పోవచ్చు. జనాభా సంఖ్య ఆధారంగా లోక్‌సభ సీట్లు 848కి పెంచితే యు.పిలో లోక్‌సభ సీట్లు ప్రస్తుతమున్న సీట్ల సంఖ్యకంటే 63 పెరుగుతాయి. బీహార్‌లో 39,మధ్య ప్రదేశ్‌లో 23, రాజస్థాన్‌లో 25,తమిళనాడులో 10,తెలుగు రాష్ట్రాల్లో 12, కర్ణాటకలో 13 సీట్లు పెరిగే అవకాశముంది. లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా ఉంచి, జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియచేపట్టినా, తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. సీట్ల సంఖ్యను 848 పెంచినా ఈరాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు పెద్దగా పెరిగేదేమీ లేదు.1991 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్ జరగలేదు. 2001 లో జనగణన జరిగినా లోక్‌సభ సీట్ల సంఖ్యనుపెంచలేదు. మహిళల రిజర్వేషన్ల బిల్లును అమలు చేస్తే 19వ లోక్‌సభలో మహిళా సభ్యుల సంఖ్య181కి పెరగవచ్చు.అధికజనాభా గల ఉత్తరాది రాష్ట్రాలు తక్కువ జనాభా కలిగి, కేంద్రానికి అధికపన్నులు చెల్లిస్తున్న దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వాలు చులకనగా చేస్తూ, బడ్జెట్‌లో అరకొర నిధులను కేటాయిస్తున్నదనే అపప్రథ ఇప్పటికే ఉంది. కేంద్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్నా దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదనే భావన ప్రజల్లో నెలకొని ఉన్న నేపథ్యంలో డీలిమిటేషన్ అంశం ఉత్తరాది రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాలమధ్య పెను రాజకీయ వివాదాలకు కారణమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.కేంద్రప్రభుత్వనిర్ణయాలకు అనుగుణంగా దక్షిణాదిరాష్ట్రాలన్నీ చాలావరకు జనాభాను నియంత్రణలో పెట్టాయి.అక్షరాస్యత విషయంలోను, అవగాహన విషయంలోను,అభివృద్ధిలోను ఉత్తరాది రాష్ట్రాల ను వెనుకకు నెట్టిదక్షిణాది రాష్ట్రాలు స్వాతంత్ర్యానంతరం అనేకరంగాల్లో ముందుకు దూసు కుపోతున్నాయి. ఆదాయం లోను, కేంద్రానికి చెల్లించే పన్నుల్లోను దక్షిణాది రాష్ట్రాలదే సింహభాగం. కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి జనాభాపెరుగుదలను అరికట్టి,దక్షిణాది రాష్ట్రాలు తమకున్న వనరులను సద్వి నియోగంచేసుకుని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి, అభివృద్ధిపరంగా ఉత్తరభారతదేశానికి దక్షిణభారతదేశం ఆదర్శప్రాయంగా నిలిచింది.పలు ఉత్తరాది రాష్ట్రాలు ఈనాటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఉత్తరాది రాష్ట్రాలు ప్రవేశపెట్టలేకపోయాయి.కేంద్రప్రభుత్వం దక్షిణాది కి నష్టం కలగని రీతిలోసముచిత నిర్ణయం తీసుకోవాలి. •

# నేటి నుంచి 3 రాష్ట్రాల్లో ప్రధాని మోడీ పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడురోజులపాటు మూడురాష్ట్రాల్లో పర్యటిస్తారు. మధ్యప్రదేశ్, బీహార్, అస్సోం రాష్ట్రాల్లో 23నుంచి 25వరకూ ఆయన పర్యటన కొనసాగిస్తారు. మధ్యప్రదేశ్‌లో భాగేశ్వర్‌దామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కు మోడీ శంకుస్థాపనచేస్తారు. ఇన్వెస్టర్స్ సద స్సును సోమవారం ప్రారంభిస్తారు. అసోంలో జమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొం టారు. టీ పరిశ్రమ, పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయినసందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని అసోం ప్రభుత్వం నిర్వహిస్తోంది. పీఎం పర్యటన వివరాల ప్రకారం 23వ తేదీ మధ్యప్రదేశ్ ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు భాగే స్వర్ మెడికల్ సంస్థకు శంకుస్థాపన 24 వతేదీ భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును ప్రారంబిస్తారు. 60దేశాలకు సంబంధించిన ప్రతి నిదులు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, ఇండియాలోని 300 మందికిపైగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఈ ఇన్వెస్టర్ల సద స్సులో పాల్గొంటారు. అలాగే బీహార్‌లో 24వ తేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్‌చేరతారు. పిఎంకిసాన్‌స్కీమ్ 19వ విడతను విడుదలచేస్తారు. పలు అభ్వృద్ధి ప్రాజె క్టులను ప్రారంభించి జాతికి అంకితంచేస్తారు. ప్రధాని 24వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు గౌహతి చేరుకుంటారు. మెఘా ఝుమోయిర్ 2025లో పాల్గొంటారు. ఉదయం 1045 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రా సదస్సులో పాల్గొంటారు. వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు విధాన నిర్ణే తలు పరిశ్రమల నిపుణులు స్టార్టప్స్ విద్యార్థులు ఇతరులు పాల్గొంటారు.

# రాజస్థాన్ సిఎంను హత్య చేస్తామని బెదిరింపులు

**జైపూర్, ఫిబ్రవరి 22:** రాజస్థాన్ సీఎం భజన్ లాల్‌శర్మకు హత్యచేస్తామన్న బెదిరింపులు వచ్చాయి. దౌసా జైలులో ఉన్న ఓ ఖైదీ సీఎంను చంపేస్తానంటూ ఫోన్‌ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనితో అప్రమత్తం అయిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. కాగా రింకు అనే వ్యక్తి పలుకేసుల్లో ఖైదీగా దౌసా జైలులో



శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే ఆతడు జైలు నుంచి పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసాడు. సీఎంను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్ప డినట్లు రాష్ట్ర హోంమంత్రి జవహర్‌సింగ్ బేధమ్ తెలిపారు. అప్రమత్తం అయిన పోలీసులు ఈఘ టనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. జైలులో ఉనన ఆతడికి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై దర్యాప్తుచేపట్టినట్లు చెప్పారు. ఈ ఘటనలో జైలులో మరో అధికారి ప్రమేయం ఉన్నట్లుప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి తెలిపారు.



## ప్రపంచ కుబేరుడు మస్క్ కుమారుడి అల్లరి కారణం!

# 145 యేళ్ల డెస్క్‌ను మార్చిన ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:**ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఇటీవల తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో వీరిద్దరూ మీడియా సమావేశంలో పాల్గొనగా మస్క్ కుమారుడి అల్లరి నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, ఆ చిన్నారి వల్ల ట్రంప్ ఇప్పుడు తన డెస్క్‌ను మార్చుకోవాల్సి వచ్చిందట. ఓవల్ ఆఫీస్‌లో 145 యేళ్ల పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించిన ట్రంప్ దాని స్థానంలో సిఅండ్ఒ డెస్క్‌ను పెట్టించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన ట్రూత్ ఖాతాలో పంచుకున్నారు. అయితే, ఇది తాత్కాలిక మార్పేనని ఆయన పేర్కొన్నారు. మస్క్ కుమారుడు ఆ టేబుల్‌పై చేతులు పెట్ట డం, రుద్దడం వంటి పనులు చేశాడు. బ్యాక్టీ రియా భయంతో అతిశుభ్రతను పాటించే ట్రంప్ చిన్నారి చేష్టలకారణంగానే టేబుల్‌ను మార్చినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ మార్పుపై ట్రంప్‌పోస్ట్ చేస్తూ 'శ్వేత సౌధం లోని 7డెస్కుల్లో ఏదో ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుంది. ఈ సిఅండ్ఒ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు ఓవల్ ఆఫీస్‌లు వినియోగించారు. ఇప్పటివరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించాం. అది చాలా అత్యవసరం' అని రాసుకొచ్చారు. ఈ రెజల్యూట్ డెస్క్‌ను 1880లో అప్పటి బ్రిటన్‌రాణి క్వీన్ విక్టోరియా, నాటి అమె రికా అధ్యక్షుడు రూథర్‌ఫోర్డ్‌కు కానుకగా ఇచ్చా రు. దీని బ్రిటిష్ రాయల్ నేవీలో సేవలందించి వైదొలిగిన హెచ్ఎంఎస్ రెజల్యూట్ అనే నౌక చెక్కతో తయారుచేశారు. గతవారం మస్క్ శ్వేత సౌధానికి వచ్చి అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశ మయ్యారు. ఆ సమయంలో కుమారుడు ఎక్స్ ఎఇఎ-12కూడా వెంటే ఉన్నాడు. మస్క్ మీడి యాతో మాట్లాడుతుండగా ఈ పిల్లాడు చేసిన అల్లరి అంతా ఇంతాకాదు. తండ్రితలపై ఎక్కికూ ర్చున్న దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి.

# పోప్ ఫ్రాన్సిస్‌కు న్యుమోనియా

## డ్రగ్‌థెరఫీని మార్చిన రోమ్ వైద్యులు

### ఇప్పటికీ ఆసుపత్రిలోనే క్యాథలిక్ మతపెద్ద



**వాటికన్‌సిటీ, ఫిబ్రవరి 22:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రాన్సిస్‌కు వృద్ధాప్యసమస్యలు పెరగడంతో ఆయన ఆసుపత్రిలోనే ఉంటూ చికిత్స తీసుకుం టున్నారు. 88 ఏళ్ల పోప్‌ఫ్రాన్సిస్ వారం రోజులుగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుంటే గతవారం రోమ్‌లోని ఆసుపత్రికి తరలించారు. అప్పటినుంచి పోప్ పరిస్థితి ఆందోలనగానే ఉంది. పోప్ ఛాతీని స్కాన్‌చేయగా ఆయన రెండు ఊపిరితిత్తులలో న్యుమోనియా కని పించిందని ఇందుకు అదనపు చికిత్స అవ సరమని తెలిపింది. పోప్ రక్త పరీక్షలకు సం బంధించిన రిపోర్టులను వైద్యులు పరిశీలించారని ఆయన ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడిందని వాటికన్ తెలిపింది. పోప్ ఉత్సాహంగానే ఉన్నా రని, చదువుతూ విశ్రాంతి తీసుకుంటూ ప్రార్థ నలు చేస్తూ రోజంతా గడిపినట్లు వాటికన్‌సిటీ వివరించింది. న్యుమోనియా వల్ల ఊపిరితిత్తుల్లో మంటను తెస్తుంది. ఛాతీనొప్పికి కారణం అయి శ్వాసను మరింత కష్టతరంచేస్తుందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇటలీప్రధాని జార్జియా మెలోని పోప్‌ను పరామర్శించారు. పోప్ స్పందిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఆమె చెప్పారు. ఆయనలో హాస్యచతురత తగ్గలేదని మెలోని అన్నారు. పోప్ సత్వరమే కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. పోప్ చాలాకాలంగా బ్రాం కైటిస్ లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. కార్యక్ర మాల్లో పోప్ రాసిన ప్రసంగాలను అధికారులు చదివేవారు. 2025 క్యాథలిక్ హోలి ఇయర్‌కోసం జరిగే పలు కార్యక్రమాలకు పోప్ నాయకత్వం వహించాల్సి ఉంది. 2026 జనవరివరకూ జరగాల్సి ఉంది. పోప్ షెడ్యూ లులోని అన్ని పబ్లిక్ ఈవెంట్‌లు ఆదివారం వరకూ రద్దుచేసారు. పోప్ ఆసుపత్రిలోచేరడంతో వైద్యులు ఆయనకు మరోసారి డ్రగ్ థెరపీ మార్చారని వాటికన్‌సిటీ తెలిపింది. 21 ఏళ్ల వయసులో ఉండగానే పోప్‌కు ఫ్లూరిసీ డెవలప్ అయింది. ఇయనకు 21 ఏళ్లలోనే ఊపిరితిత్తుల్లో కొంతభాగం తొలగిం చారు. అర్జంటీనాకు చెందిన పోప్‌ఫ్రాన్సిస్ గడచిన 12 ఏళ్లనుంచి రోమన్‌క్యాథలిక్ చర్చ్‌కు నేతృత్వం వహిస్తు న్నారు. ఇటీవలికాలంలో పోప్ చాలాసార్లు ఆసుపత్రి పాలయ్యారు. ఇందులో భాగంగానే 2023 మార్చిలో బ్రాంకైటిస్‌తో మూడు రోజులు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది.

# ఉనికిలో లేని శాఖకు పంజాబ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ మంత్రి!

## అక్కడ పాలన ఒక జోక్ అంటూ ఎద్దేవా చేసిన బిజెపి

**చండీగఢ్, ఫిబ్రవరి 22:** ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహిం చారట. ఈ విషయాన్ని 20 నెలల తర్వాత పం జాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరిం చేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడయింది. దీనిపై బిజెపి తీవ్ర విమర్శలు చేసింది. 2022 మార్చిలో పం జాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవ స్థీకరణలో భాగంగా 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆ మేరకు ప్రభు త్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయిం చిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికిలేకపోవ డం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై బిజెపి విమర్శలు గుప్పించింది. పం జాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది.


# నాకు విరిగిన సీటిస్తారా?

## ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ఆగ్రహం:

### క్షమాపణలు చెప్పిన సంస్థ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా పై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మండి పడ్డారు. ఇటీవల భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన సందర్భంలో తనకు విరిగిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానిం చారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని, కానీ అది తన అపోహ మాత్రమేనని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చ ర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించింది. ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశిం చిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారు అని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయా ణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగిం చడం ఇష్టం లేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నరపాటు కూర్చొని ప్రయాణిం చానని అన్నారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్య త్తులో అయినా ఎయిర్ ఇండియా యాజ మాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుం టుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నిం చారు. కేంద్ర మంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటు వంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా భగవద్గీతపై ప్రమాణంచేసిన కాష్‌పటేల్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అత్యున్నత దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐ కొత్త డైరెక్టర్‌గా భారతీయ అమెరికన్ కాష్‌పటేల్ ప్రమాణంచేసారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానంటూ భగ వద్గీతపై ప్రమాణం చేసారు. వైట్‌హౌస్ ఆవ రణలో ఉన్న ఐసన్‌హోవర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్ భవనంలోని ఇండియన్ ట్రీటీ రూమ్‌లో జరిగిన ఈకార్యక్రమంలో పటేల్ స్నేహితురాలు, ఆయన కుటుంబసభ్యులు హాజరయ్యారు. అమెరికా అటార్నిజనరల్ పామ్ బాండీ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇకపై ఎఫ్‌బిఐ లోపల, వెలుపల జవాబుదారీతనం ఉంటుందని ఆయన అన్నారు. కాష్‌పటేల్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పొగడ్తలతో ముంచెత్తారు. కాష్ కఠినమైన బలమైన వ్యక్తి అని ప్రశంసించారు. ఎఫ్‌బిఐ ఏజెంట్లను ఆయన ఎంతో గౌరవిస్తారని, కాష్‌ను ఎంపికచేయడానికి ఇదికూడా ఒక కారణం అన్నారు. ఈ పదవినిచేపట్టిన అత్యుత్తమ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని వెల్లడించారు. ఆయన నియామకంకోసం చాలా సులువుగా ఏకాభిప్రాయం సాధించగలిగానని తెలిపారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదో డైరెక్టర్‌గా పటేల్‌నియమి తులయ్యారు. అమెరికన్‌సెనెట్ ఆయన నియా మకాన్ని ఆమోదించింది. పటేల్‌కు అనుకూలంగా 51, వ్యతిరేకంగా 49 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు ఆయనకు వ్యతిరేకంగా ఓట్లువేసారు. పటేల్ అమెరికాలోనిన్యూయార్క్‌లోనిగార్డెన్‌సిటీకి చెందిన వ్యక్తి అయినా ఆయన తల్లితండ్రులు గుజరాత్‌కు చెందినవారు. కాష్ తల్లితండ్రులు తొలుత ఉగాండాకు వెళ్లి అక్కడ జాతివివక్ష కారణంగా కెనడాకు వెళ్లారు. కాష్‌తండ్రి విమానయాన సంస్థ ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. కాష్ పటేల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడనే పేరుంది. కాష్ రిచ్‌మండ్‌యూనివర్సిటీనుంచి హిస్టరీ, క్రిమినల్ జస్టిస్‌లో డిగ్రీపొందారు. పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లానుంచి డిగ్రీకూడా పొందారు. గతంలో అమెరికా అధ్యక్షుడికి డిప్యూ టీ అసిస్టెంట్‌గా, ఎన్ఎస్‌సిలో ఉగ్రవాద నిరోధక విభాగానికి సీనియర్ డైరెక్టర్‌గా పనిచేసారు.

# లంచం ఇస్తేనే భోజనం పెట్టారు..

## ఉగాండా జైలు కష్టాలు వెల్లడించిన స్విట్జర్లాండ్ వ్యాపారవేత్త కూతురు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** స్విట్జర్లాండ్‌లో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరు గడించిన భారత సంతతికి చెందిన పంకజ్ ఓస్వాల్ కుమార్తె వసుంధర గతేడాది అక్టోబర్‌లో ఉగాండాలో అరెస్టయ్యారు. కిడ్నాప్, హత్య అభియోగాలపై ఆమెను అరెస్టు చేసిన పోలీసులు కొన్నాళ్లపాటు నిర్బంధంలో ఉంచారు. ఆ సమయంలో పోలీసులు తనతో చాలా దారుణంగా వ్యవహరించారని వసుంధర వెల్లడించారు. లంచం ఇస్తేనే తనకు ఆహారం, నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. ఈ ఘటన జరి గిన దాదాపు నాలుగు నెలల తర్వాత తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ రోజు పోలీ సులు మా ఇంటికి వచ్చి వారెంట్ లేకుండా సోదాలు చేశారు. సెర్చ్ వారెంట్ అడిగితే ఇది యూరప్ కాదంటూ ఇష్టానుసారంగా మాట్లా డారు. ఇంటర్‌పోల్ డైరెక్టర్‌ను కలవాలంటూ బలవంతంగా నన్ను బయటకు తీసుకొచ్చారు. ఓ పురుష అధికారి నన్ను లాక్కెళ్లి వ్యాన్‌లో పడే శారు. ఆ తర్వాత అయిదు రోజుల పాటు నిర్బం ధించారు. అనంతరం మరో రెండు వారాలు జైలుకు పంపించారు. ఆ సమయంలో నా ప్రాథ మిక హక్కులకు తీవ్రంగా భంగం కలిగించారు. స్నానం చేయనివ్వలేదు. తిండి పెట్టలేదు. కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదు. నాకు భోజనం, ఇతర కనీస సౌకర్యాలు కల్పించేందుకు నా తల్లి దండ్రులు పోలీసులకు లంచం ఇవ్వాల్సి వచ్చింది. ఒక దశలో నన్ను వాష్‌రూమ్‌కు కూడా వెళ్లనివ్వలేదు. క్రిమినల్ లాయర్‌ను అను మతించకుండానే బలవంతంగా నాతో వాం గ్మూలం రాయించుకున్నారు.

# మ్యాచ్ మాదే.. దేశమూ మాదే

## డొనాల్డ్ ట్రంప్‌కు కెనడా పిఎం ట్రూడో చురక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్ష ఎన్ని కల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి పొ రుగు దేశం కెనడాతో కయ్యానికి కాలుదు వ్వుతున్న సంగతి విదితమే. ఆ దేశంపై సుం కాలతో విరుచుకుపడటంతోపాటు కెనడాను 51వ అమెరికా రాష్ట్రంగా అభివర్ణిస్తూ వివాదానికి తెర లేపారు. ఈ పరిణామాల వేళ తాజాగా రెండు దేశాల మధ్య ఓ మ్యాచ్ జరిగింది. అందులో తమ దేశ జట్టు నెగ్గడంతో అమెరికా అధ్యక్షుడిపై ట్రూడో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బోస్టన్ వేదికగా 4 నేషన్స్ ఫేస్-ఆఫ్ ఐస్ హాకీ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో అమె రికా-కెనడా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు ముందు ట్రంప్ దీనిపై స్పందిస్తూ 'త్వరలోనే మన 51వ రాష్ట్రంగా మారే కెనడాపై గ్రేట్ అమెరికా హాకీ జట్టు విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నా' అని రాసుకొచ్చారు. అయితే, ఫైనల్ పోరులో కెనడా చేతిలో అగ్రరాజ్య జట్టు ఓటమి పాలైంది. దీంతో ట్రంప్ వ్యాఖ్యలకు ట్రూడో దీటుగా బదులి చ్చారు. మ్యాచ్ అనంతరం తన ఎక్స్ ఖాతాలో 'మీరు మా దేశాన్ని తీసుకోలేరు.. మా గేమ్‌ను తీసుకోలేరు' అని కౌంటర్ ఇచ్చారు.

కెనడాపై అధిక సుంకాలు విధిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారం నుంచే హెచ్చరిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతానని అన్నారు. అం తేగాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడాను చేర్చుకుంటానని హెచ్చ రించారు. ఈ క్రమంలోనే 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై పలుమార్లు విమర్శలు గుప్పించారు.

ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కెనడాపై 25 శాతం సుంకాలను విధించారు. ఫిబ్రవరి 1 నుంచి అమ లులోకి వస్తాయని తెలిపారు. దీనికి ప్రతిగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై తాము కూడా 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. తర్వాత ఇద్దరి మధ్య చర్చలు జరగడంతో ప్రతిపాదిత టారిఫ్‌లను కనీసం 30 రోజులపాటు నిలిపి వేసేందుకు అంగీకారం కుదిరింది.

# మరో ఆరుగురు బందీల విడుదలకు హమాస్ సిద్ధం

## వారిలో ఇద్దరు రెడ్‌క్రాస్ సంస్థ అధికారులకు అప్పగింత



**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 22:** గాజాలో శాంతి స్థాపన కోసం ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దీంతో 15 నెలలకుపైగా జరుగుతున్న భీకర పోరాటాన్ని పక్కనపెట్టి.. బందీలను, ఖైదీలను విడుదల ప్రక్రియను ప్రారంభించాయి. హమాస్ తమ చెరలో బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడతల వారీగా విడుదల చేస్తోంది. తాజాగా మరో ఆరుగురికి విముక్తి కల్పించేందుకు సిద్ధమైంది. ఆ ఆరుగురు బందీల వివరాలిలా ఉన్నాయి. ఎలియా కోహెన్, ఒమెర్ షెమ్‌టోవ్, ఒమెర్ వెంకెర్ట్, హిషం అల్ సయీద్, టాల్ షోహమ్, అవెరు మెంగిస్తు. కాగా, వారిలో ఇద్దరు ఇజ్రాయెలీ బందీలను రెడ్‌క్రాస్ వారికి హమాస్ అప్పగించింది. రెడ్‌క్రాస్ అధికారులకు అప్పగించే ముందు టాల్ షోహమ్, అవెరు మెంగిస్తులను చూపించారు. అయితే, వారిని ఎప్పుడు బయటకు పంపిస్తారన్న దానిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేదు.

**ఆ మృతదేహం ఆమెదే:** మరోవైపు.. ఇటీవల హమాస్ పంపించిన ఒక మృతదేహం తమ దేశానికి చెందిన మహిళది కాదని ఇజ్రాయెల్ ఆరోపించింది. దీనిపై తీవ్రదుమారం రేగింది. అయితే, ఆ మృతదేహం తమ కుమార్తెదేనంటూ మృతురాలి కుటుంబం తాజాగా ధ్రువీకరించడం గమనార్హం. షిరిబిబాస్ అనే మహిళ, తన ఇద్దరు చిన్నారులు హమాస్ చెరలో ఇన్నాళ్లు బందీగా ఉన్నారు. యుద్ధం కారణంగా మహిళతోపాటు చిన్నారులు కూడా మృతి చెందారు. ఇటీవల ఆమె మృతదేహాన్ని ఇజ్రాయెల్‌కు పంపించారు. అయితే, అది అసలు తమ దేశ పౌరురాలిది కాదని.. ఫోరెన్సిక్ అధికారులు ధ్రువీకరించారని ఇజ్రాయెల్ తెలిపింది. నిజానికి అది పాలస్తీనాకు చెందిన మహిళ శవంగా గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన తప్పిదానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు.

**దీనిపై స్పందించిన హమాస్:** బందీలు ఉన్న ప్రాంతంపై ఐడిఎఫ్ దాడులు చేయడంతో చని పోయిన వారి మృతదేహాలు చెల్లాచెదుం య్యాయని దాని వల్లే అవశేషాలు కలిసిపోయి ఉండొచ్చంటూ వ్యాఖ్యానించింది. అయినప్పటికీ దీనిపై మరోసారి సమీక్ష జరుపుతామని తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో షిరి బిబాస్ కుటుంబం స్పందిస్తూ అది ఆమె మృతదేహమేనని తెలిపింది.



# రేపు కొలువుదీరనున్న ఢిల్లీ కొత్త అసెంబ్లీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఢిల్లీలో కొత్తప్రభుత్వం ప్రమాణంచేసిన తర్వాత కొత్త అసెంబ్లీ తొలిసారి ఈనెల 24వ తేదీ సమావేశం అవుతోంది. సమా వేశాలుప్రారంభంకాగానే ముందుప్రొటెమ్ స్పీకర్ ను ఎన్నుకుంటారు. ఆ తర్వాత ఉదయం 11 గంటలనుంచి కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకా రాలు జరుగుతాయి. ఆ తర్వాత లంచ్ బ్రేక్ ఉం టుంది. తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్‌ను ఎన్నుకుం టారు. సమావేశాల రెండోరోజు 25న అసెం బ్లీలో లెఫ్టినెంట్‌గవర్నర్ వికె సక్సేనా ప్రసం గిస్తారు. గవర్నర్‌ప్రసంగం ముగియగానే ప్రభు త్వం కాగ్ నివేదికను అసెంబ్లీలోప్రవేశపెడు తుంది. మూడోరోజు 27వ తేదీ ఉదయం నుంచి గవర్నర్‌ప్రసంగంపై చర్చ జరుగుతుంది. చర్చ ముగిసిన తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. తర్వాత అసెంబ్లీ సమా వేశాలనునిరవదికంగా వాయిదావేస్తారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీస్థానాల్లో బిజెపి 48స్థానాలుగెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఆప్ కేవలం 22 స్థానాలు మాత్రమే గెలిచి ప్రతిపక్షానికే పరిమితం అయింది.


# 20యేళ్ల క్రితమే వచ్చి ఉంటే మరోలా ఉండేది!

## ఎంఎన్‌ఎం అధినేత కమల్ హాసన్



**చెన్నై, ఫిబ్రవరి 22:** రెండుదశాబ్దాలుముందే రాజ కీయ ప్రవేశంచేసి ఉంటే పరిస్థితి మరోలా ఉం డేదని నటుడు మక్కల్ నీది మెయ్యం అధినేత కమల్‌హసన్ అన్నారు. రాజకీయంగా తానెంతో ఉన్నతస్థానంలో ఉండేవాడినన్నారు అప్పట్లో రాజకీయాల్లోకి రాకుండా వెనుకంజవేయటమే తన మొదటి ఓటమి అని అన్నారు. తనపార్టీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఆళ్వార్‌పేట లోని పార్టీ కార్యాలయంలో ఆయన జెండా ఎగు రవేసారు. తన రాజకీయ పయనంలో అభి మానులు వేరు, ఓటర్లువేరు అనే విషయాన్ని గ్రహించానన్నారు. పార్టీకి చివరి ఓటరు ఉన్నం తవరకూ తమ పార్టీ సేవలు కొనసాగిస్తా మన్నారు. 20 ఏళ్లక్రితం తాను రాజకీయ ప్రవేశం చేసి ఉండాలని అప్పట్లో తగునిర్ణయం తీసుకుని ఉంటే తాను రాజకీయాల్లో ఉన్న త్‌స్థితిలో ఉండేవాడినని కమల్‌హసన్ అన్నారు. ఇక తమిళభాషపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజ లందరినీ సమైక్యపరిచేది తమిళభాషేనని తాను ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకు పోతుం డటానికి కారణం తమిళ ప్రజలేనని కమల్ చెప్పారు. ఆకాశమంత ఎత్తుకు ఎదిగిన తమిళ భాషను ఎవరూ కిందకు దించలేరని అన్నారు. అలాగే ఈ ఏడాదిపార్లమెంటులో తొలిసారి పార్టీ వాణి వినిపించనున్నదన్నారు. తమిళనాడులోని కొన్ని రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ముందుచేసుకున్న ఒప్పందం ప్రకారం అధికార డిఎంకె కమల్‌పార్టీకి రెండు ఎంపిస్థానాలు కేటా యించనున్నది. కమల్‌హసన్‌తోపాటు ఆయన పార్టీకి చెందిన మరోవ్యక్తి రాజ్యసభకు వెళ్ల నున్నారు. వచ్చే ఏడాది రాష్ట్ర అసెంబ్లీలోకూడా పార్టీ సభ్యులు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారు. పార్టీ శ్రేణులంతా తోచినట్లుగా ప్రజలకు సేవచేయాలని అప్పుడేపార్టీకి బంగారుభవిష్యత్తు ఉంటుందని కమల్‌హసన్ అన్నారు.

# ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శిగా శక్తికాంతదాస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన కార్యదర్శిగా ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తి కాంతదాస్ నియమితులయ్యారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ఈమేరకు నోటిఫికేషన్ విడు దలచేసింది. శక్తికాంతదాస్ పదవీకాలం నరేం ద్రమోడీ ప్రధానిగా ఉన్నంతవరకూ లేదంటే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ ఏది ముందైతే అప్పటివరకూ ఉంటుందని కేంద్ర కేబినెట్ నియామకాలకమిటీ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. శక్తికాంతదాస్ గతంలో ఆర్థికశాఖలో కూడాపనిచేసారు. అనంతరం ఆయన్ను ఆర్‌బిఐ గవర్నర్‌గా ఎన్డీయే ప్రభుత్వం నియమించింది. పదవీవిరమణ తర్వాత ఆయనకు మళ్లీ పీఎంఒలో కీలక పోస్టు లభించింది. అదేవిధంగా నీతి ఆయోగ్ సిఇఒ బివి ఆర్‌సుబ్రహ్మణ్యం పద వీకాలం కూడా ఒక ఏడాదిపాటు పొడిగిం చారు. ప్రస్తుతం ఆయన పదవీకాలం 2025 ఫిబ్రవరి24తోముగు స్తుండగా ఈ పొడిగింపువల్ల ఆయన2026 ఫిబ్రవరి 24వరకూ కొనసాగు తారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన సుబ్ర హ్మణ్యం 1987 బ్యాచ్‌కు చెందిన అధికారి రెం డేళ్ల పదవీకాలానికి ఆయనను 2023 ఫిబ్ర వరిలో నీతి ఆయోగ్ సిఇఒగా నియమించారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**- సుప్రీం తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి :అన్నమయ్య జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు రత్నకుమార్**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ నేత లేబూరి రత్నకుమార్

**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** దేశంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని చంద్రబాబు కూటమి ప్రభుత్వం కార్పొరేట్లకు వంత పాడుతూ కార్మికుల హక్కులను ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమని ఎన్‌టీయూసీ తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు లేబూరి రత్నకుమార్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు ఏనాడు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు వెలువరిచిందని, నేటికీ ఈ తీర్పు అమలు కాకపో వడంతో టీటీడీ, వివిద యాజమాన్యాలలో కార్మికులు చాలీ చాలని వేతనంతో బ్రతుకు జీవనం సాగిస్తున్నార న్నారు. కార్మికుల విధ విధానాలలో మార్పులు తీసుకుని రావాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘ విస్తరణలో భాగంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె టౌన్ ప్రెసిడెంట్‌గా షేక్ ఆరీఫ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాబా జుబేర్‌ను నియమిస్తూ నియామక పత్రాలను వారికి అందించారు. మధ్యవర్తిత్వ వేతన పంపిణీ కాకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించే విధానాన్ని తతీసుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఆప్కాస్‌లో కలపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఆర్. మురళీధర్, మహిళా అధ్యక్షురాలు అనూష, పీలేరు ఆటో యూనియన్ అధ్యక్షులు బోధేషా వల్లి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులు

**- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్**



సరుకు పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల, ఆనం, ఎంపి వేమిరెడ్డి తదితరులు

**బుచ్చి (నెల్లూరు)ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** వచ్చే నెలలో ఆధునిక టెక్నాలాజితో క్యూ ఆర్ కోడ్‌తో కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. సంగం మండలం జెండాదిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను ,దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. స్టాకు పాయింట్‌లో ఉన్న సరుకు పూర్తిగా పరిశీలించారు. అనంతరం మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వం అని అన్నారు. వచ్చే నెల నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు రానున్నాయని తెలిపారు. రేషన్‌కార్డులలో మార్పులు,చేర్పులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల మ్యానిపెస్టులో ఇచ్చిన విధంగా దీపం-2 పథకం హామిని సిఎం చంద్రబాబు నెరవేర్చారని,ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో93.42 లక్షల మందికి గ్యాస్ కనక్షన్ ఇచ్చామని తెలిపారు. మేనెల నుండి అన్ని సంక్షేమ హాస్టళ్ళలలో పాఠశాలల్లో మధ్యహ్న భోజనం పథకాన్ని మంచి సన్నబియ్యంతో పంపిణి చేస్తామని తెలిపారు. కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అహర్నిశలు శ్రమిస్తు నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తున్నారని అన్నారు. ప్రజలందరు కూడా మంచి పరిపాలన అందిస్తున్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించాలని కోరారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు మంత్రి నాదెండ్ల మనోహార్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారని,ఇలాంటి చిత్తశుద్ధి గల మంత్రి సివిల్ సప్లయిస్ కి మంత్రిగ ఉండడం మనందరి అదృష్టమని అన్నారు. జిల్లాలోని స్టాక్‌పాయింట్లు అధికారులు అందరు అప్రమత్తమై ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజలకు తుకాల్లో తేడాలు లేకుండా నాణ్యమైన వస్తువులు కూడా ప్రభుత్వ నిబందనల మేరకు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేమూలపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పౌర సరఫరాల సంస్ద డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తిక్, ఆర్డీవోపావని, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి,డిసివో గురప్ప, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ సుప్రజా మురళీ,వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి శ్రీదేవి,ఎంపిఎం శ్రీదర్,మెప్మా ఎపిఎం అంకయ్య, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్,తాళ్ళ నరసింహస్వామి, టిడిపినాయకులు పఠాన్ మహబూబాషా, కౌన్సిలర్ రహమత్, జెండా దిబ్బ టిడిసి నారాయణనాయుడు, నరేష్ చౌదరి,వెంకటరత్నం,

చిన్న జబ్బార్, తదితరులు పాల్గొన్నారు. మంత్రులకు ఘనస్వాగతం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డికి, సివిల్ సప్లయ్ మంత్రి నాదెండ్ల మనోహార్‌ని,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని టిడిపినాయకులు మోర్ల మురళీ, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్ యాదవ్ క్రేన్‌తో మాల తెప్పించి ఘన స్వాగతం పలికారు.

# మోడీ పాలనలో దేశం భ్రష్టు పట్టింది

**- బిజెపి గెలుపునకు ఇవిఎం మిషన్లే కారణం.. రాష్ట్రంలో బాబు పాలన పర్వాలేదు!**

**- ఎస్సీ వర్గీకరణ దేశానికే ప్రమాదం : కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**




పాత్రికేయుల సమావేశంలో ప్రసంగిస్తున్న చింతామోహన్

**కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం భ్రష్టు పట్టిందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపిం‌చారు. శనివారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రధాని మోడీ అమెరికా పర్యటన అదానీ కేసుల మాఫీ కోసమేనని ఆయన విమర్శించారు. భారతీయ జనతా పార్టీ గెలుపుకు ఇవిఎం మిషన్లే కారణమన్నారు. ఎక్కడో అంతరిక్షంలో ఉన్న సునీతా విలియమ్స్ను భూమిపైనుంచి దిశానిర్దేశం చేస్తున్న తరుణంలో పాఠశాల భవనాల్లో ఉండే ఇవిఎం యంత్రాలను మేనేజ్ చేయడం కష్టమా? అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అనేది రాజ్యాంగంలో లేదన్నారు. దళితుల్ని విభజించి పాలించాలనేది మానుకోవాలన్నారు. వర్గీకరణపై ఏకసభ్య మిశ్రా కమీషన్ వేశారన్నారు. వర్గీకరణతో దేశానికే ప్రమాదం అని దేశం కష్టాల్లో పడుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఉన్న బ్యాంకుల్ని వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 25శాతం ఉన్న దళిత, గిరిజనులకు కేవలం 1శాతం కంటే తక్కువగా బ్యాంకర్లు రుణాలిస్తున్నారన్నారు. అలాగే 50శాతం జనాభా గల ఒబిసిలకు 2శాతం రుణాలు ఇస్తూ మార్వాడీలకు 50శాతం బ్యాంకర్లు రుణాలివ్వడం దారుణమన్నారు. దేశ సంపద గుజరాత్‌కు తరలుతోందని దీనిపై ప్రధాని మోడీ స్పందించాలన్నారు. బిజెపి పాలనలో ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నాయుడు పాలన పర్వాలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతికి 60వేల కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో వెనుకబడ్డ ఒక్కో జిల్లాకు 3వేల కోట్లు నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. రాయలసీమనుంచి వచ్చిన ముఖ్యమంత్రులు రాయలసీమకు ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ సిఎం జగన్ ఒక్కఛాన్స్ అడిగారని అక్కడికే పరిమితం అని పేర్కొన్నారు. మరలా అధికారంలో వస్తానని జగన్ చెబుతున్నారని రాష్ట్రంలో ఆ పరిస్థితులు లేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత నిజాం పాల్గొన్నారు.

# అదానీ ప్రయోజనాలు కోసమే మోడీ అమెరికా ప్రయాణం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి. హరినాథరెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి

**తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోదీ ఆగమేఘాలపై అమెరికాకు వెళ్ళింది కేవలం అదాని ప్రయోజనాలను కాపాడేందుకేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి తీవ్రంగా విమర్శించారు. స్థానిక బైరాగిపట్టెడ సీపీఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం చిన్నిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన విధానం మొత్తం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేందుకు తమ శక్తి మంచి పని చేస్తున్నాడని ఈ దేశ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేశారని ట్రంప్ మోదీ సమక్షంలో తీవ్రంగా మాట్లాడుతున్న కనీసం నోరు కూడా మెదపకుండా భారత దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మోడీ వ్యవహరించడానికి ఆయన తప్పు పడుతూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఈ రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించిందని దీన్ని బట్టి చంద్రబాబు నాయుడు మాట్లాడక పోవడం అంటే బీజేపీకి ఎంత అణికి మణిగి ఉంటున్నాడో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని ట్రంప్‌కు తాకట్టుపెడుతున్న మోదీతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో బీజేపీ అజెండాను మోస్తున్నాడన్నారు. అందులో భాగంగానే దక్షిణ భారతదేశ గుడిలోన్నింటిని తిరిగి రావడం కాషాయ వస్త్రాలు ధరించి మోదీకి వీరభక్తున్ని అని చెప్పుకోవడం నిదర్శనమన్నారు. బీజేపీ బడ్జెట్‌ను వ్యతిరేకించలేని చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని ఎలా సాధిస్తాడో ప్రజలకు చెప్పాలన్నారు. హిందూత్వం పేరుతో ప్రజలపై భౌతిక దాడులకు పాల్పడుతున్న మతోన్మాద శక్తులను అడ్డుకోవాలంటే జనసేనా దళ్ కార్యకర్తలకు మరింత శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కోసం పోరాటాలను ఉధృతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ఇస్తున్న ఉచితాల వలన సోమరిపోతులు ప్రజలు మారుతున్నారని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చెప్పడం సరైన విధానం కాదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళీ మాట్లాడుతున్న రానున్న మార్చి నెల లోపు ప్రతి శాఖ మహాసభ పూర్తి చేయాలని అలాగే అన్ని పట్టణాలలో బాడుగ ఇళ్ళలో ఉన్న నిరుపేదలందరికీ ఇళ్ళ స్థలాల మంజూరు కోసం వారందరినీ పోరాటానికి సిద్ధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేవాదళ్ శిక్షణ ఏర్పాట్లు చేయడానికి శశికుమార్ బండి చలపతి బాధ్యత వహించాలని అలాగే మేధావుల అందరిని ఐక్యం చేస్తూ ప్రజా చైతన్యం కోసం సాహిత్య సమావేశాలు ఏర్పాటు చేయడానికి చిన్నం పెంచలయ్య బాధ్యత వహించాలని సమావేశంలో తీర్మానించారు.



ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సాహిత్యసంస్థల ప్రతినిధులు

## రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

**అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సభలో వక్తలు**

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుభాషను రాజభాషగా చేసి, తొలి తెలుగు శాసనాన్ని చెక్కించిన రేనాటి చోళరాజు ఎరి(కల్) ముత్తురాజు ధనంజయుడి శిలావిగ్రహాన్ని శాసనసభా ప్రాంగణంలో ప్రతిష్ఠింపచేయాలని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తొలి తెలుగు దివ్వె తెలుగు మూలాల అధ్యయన సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సభలో వక్తలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముందుగా సంఘ అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి జ్యోతి ప్రజ్వలనం చేసి తొలి తెలుగు శాసనకర్త నిలువెత్తు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీ.శ. 6 నుండి 10వ శతాబ్దం వరకు తెలుగును రాజభాషగా కొనసాగించి తెలుగుభాషను అభివృద్ధి చేసిన రేనాటి చోళమహారాజుల చరిత్రను ఉన్నతవిద్యలో ఒక పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. క్రీ.శ. 575 సం.లోనే తెలుగుభాషను రాజభాషగా చేస్తూ శాసనం ముత్తురాజు చేసారన్నారు.

# గంజాయి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది : డిజిపి




సమావేశంలో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా

**యడ్లపాడు(పల్నాడు జిల్లా), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** గంజాయి మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, కొత్త కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని, ఇందులో ఈగల్ అర్గనైజేషన్ ఏర్పాటుచేసి ఏవిధంగా నిర్మూలన చేయాలన్నదానిపై ఒక విధానాన్ని రూపొందించామని, ఇందులో పోలీస్ డిపార్ట్‌మెంట్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఈగల్ అర్గనైజేషన్ మొత్తం గంజాయి గ్యాంగులపై దృష్టి పెట్టామని, త్వరలోనే వారిని అదుపులోకి తీసుకొని సమస్యను అదుపులోకి తీసుకు వస్తామని అం ధ్రప్రదేశ్ డీజీపీ హారిష్‌కుమార్ గుప్తా తెలిపారు. పల్నాడు జిల్లా, యడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు రెవిన్యూ గ్రామం కొత్తపాలెం వద్ద ఏర్పాటుచేసిన జిందాల్ వేస్ట్‌మేనేజ్ మెంట్ ఎనర్జీ పవర్ ప్లాంటుకు అయన శనివారం విచ్చేసారు. కృష్ణా జిల్లాలో పట్టుబడిన గంజాయి 3737కేజీలు మరియు 4.22కిలోల లిక్విడ్ గంజాయిని నియమ నిబంధనలు అనుసరించి డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమక్షంలో దగ్ధం చేయు కార్యక్రమానికి రావటం జరిగిందన్నారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ ఉన్న సమస్యఅల్లా ఒరిస్సా రాష్ట్రం నుండి దిగుమతి అవుతుందని, వాటిని పట్టుకుంటున్నామని, మన రాష్ట్రంలో గంజాయి సాగు అవుతున్న రెండు వందల ఎకరాల వరకు ధ్వంసం చేయటం జరిగిందన్నారు. పరివర్తన పేరిట అన్ని కళాశాలల్లో అవగాహనకలి ్పంచి అక్కడ ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయిస్తున్నామని, ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారంగా వారి అస్తుల్ని సైతం సీజ్ చేయడం జరుగుతు ందని, ఇలాంటి వ్యవహారాలు చేసిన కొందరు ఇతర రాష్ట్రాల్లో ఉన్నా అక్కడి వారితో కోఆర్డినేట్ చేసుకొని మన టాస్క్‌ఫోర్స్ పంపించడం జరిగిందన్నారు. త్వరలో వారిని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. బెంగుళూరు నుంచి వచ్చిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గుంటూరు నగరంలో గంజాయి, మత్తు పదార్థాల సరఫరా చేస్తున్నారన్నారు. వారందరిపై నిఘా పెట్టామని గుంటూరులో రెండు కేసులు వచ్చాయని పరిశీలిస్తున్నామన్నారు. కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు సమన్వయంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులతో సహకరించాలని, అనుమానమున్న అన్ని ప్రాంతాల్లో నూ వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యార్థులకు అవగాహన కలి ్పంచి వారిచే ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు గంజాయి గ్యాంగ్స్‌ను అందరికీ హెచ్చరిస్తున్నామని, మత్తు పదార్థాల విక్రయాలు, కొనుగోలు చేసేవారిపై పూర్తి నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాటిలో దొరికిన వారిపై క్రిమినల్ కేసులే కాకుండా కఠిన శిక్షలు కూడా పడేలా చేస్తామని, మత్తు పదార్థాలు విక్రయించే వారిని గుర్తించి వారి అస్తుల్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి అశోక్‌కుమార్, ఈగల్ ఐజీ అకే రవి కృష్ణ, గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ, కృష్ణ జిల్లా ఎస్పీ అర్ గంగాధర్, పల్నాడు ఎస్పీ కె శ్రీనివాసరావు, జిందాల్ ప్లాంట్ ఎండీ చారీ, జీఎమ్ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్ లేయేన్ వచ్చే వారం రెండురోజులపాటు భారత్‌లో పర్యటించనున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. ఆమెతోపాటు హైపవర్ యూరోపి యన్ యూనియన్ కాలేజ్ ఆఫ్ కమిషనర్లు కూడా భారత్‌లో పర్యటిస్తారు. ఈనెల 27,28 తేదీల్లో ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానంమేరకు భారత్ పర్యటనకు వస్తున్నారు. భారత్‌లో ఈయూకాలేజ్ ఆఫ్ కమిషనర్లు మొదటిసారి పర్యటనకు వస్తున్నారు. ప్రధానిమోడీతో ఉర్సులా వాండర్ లేయెన్ ప్రతినిధిబృందం స్థాయి చర్చలు జరుపుతారు. ఈయూ ట్రేడ్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్, ద్వైపాక్షికమంత్రిత్వస్థాయి సమావేశాలు జరుగుతాయి. యూరోపియన్ యూనియన్ కమిష నర్లు, భారతప్రతినిధిబృందంతో సమగ్ర చర్చలుజరుపుతారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా ఉర్సులా వాండర్‌లేయన్ మూడ ోసారి పర్యటనకు వస్తుఆన్నరు. 2022 ఏప్రిల్‌లో మొదటిసారి ద్వైపాక్షిక పర్యటనగా వచ్చారు. ఆ తర్వాత 2023 సెప్టెంబరులో జి20 నేతల సదస్సుకు భారత్‌లో పర్యటించారు. గత ఏడాది యూరోపియన్ పార్ల మెంటరీ ఎన్నికలు జరిగిన తర్వాత ఈయూ కళాశాల ఉంటాయన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

**- 24 నుండి మార్చి 3 వరకు నిర్వహణ**

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే మార్చి 1 నుండి 3 వరకు ద్వాదశ ప్రదక్షణలు, పవళింపు సేవలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 24న సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ గంగాపార్వతి సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవర్లకు మంగళ స్నానములు, వధూవరులుగా అలంకరిస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, మండపారాధన, కలశ స్థాపన, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన, మూలమంత్ర హవనములు, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. ఈనెల 25నుండి 28 వరకు మంటప పూజ, మూలమంత్ర హవనములు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, ఈనెల 26న ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు త్రికాల అభిషేకాదులు, రాత్రి 9 గంటలకు మహన్యాసం, అనంతరం లింగోద్భవ కాల అభిషేకము అనంతరం మహానివేదన, హారతి, మంత్రపుష్పం, శ్రీ గంగాపార్వతి (దుర్గా) సమేత మల్లేశ్వర స్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవము జరుగుతాయన్నారు. 27న సాయంత్రం 4 గంటలకు రథోత్సవము, 28వ తేదీన ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకోటోత్సవం, వసంతోత్సవము, అవభృథోత్సవం (దుర్గాఘాట్‌నందు) , తదుపరి ధ్వజారోహణం జరుగుతాయన్నారు. మార్చి 1న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు సాయంత్రం పంచహారతులు, ద్వాదశ ప్రదక్షణలు, పవళింపు సేవ, మార్చి2, 3వ తేదీల్లో ఉదయం 8 గంటలకు పవళింపు సేవలు జరుగుతాయన్నారు. 26వ తేదీ నిర్వహించే మహాశివరాత్రి కళ్యాణోత్సవంలో పాల్గొన వలసిన ఉభయ దాతలు ఆర్జిత సేవా రుసుము రు.1,116లను చెల్లించి పాల్గొనాలన్నారు. పాల్గొన్న వారికి శేషవస్త్రము, రవిక, శ్రీ చక్రలడ్డూ అందిస్తామన్నారు. టిక్కెట్లను డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. కనకదుర్గమ్మ. ఓఆర్‌జి నందు టిక్కెట్లు బుక్‌చేసుకోవాలన్నారు.

# కొత్త ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు శిక్షణ

## 28 నుంచి మార్చి 12 వరకు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా నియమితులైన ఉపాధ్యా యులకు పాఠశాల విద్యా శాఖ తరఫున శిక్షణ ఇవ్వనున్నారు. ఎస్‌జీటీలతోపాటు, స్కూల్ అసిస్టెంట్, పండిట్స్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు 3 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. డీఎస్‌సీ-2024లో నియమితులైన వారికి ఈ శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 28 నుంచి శిక్షణను ప్రారంభించ నున్నారు. ముందుగా ఈ నెల 27 నుంచి శిక్షణను ప్రారంభించాలని భావించినప్పటికీ.. 27న రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ ఉన్న నేపథ్యంలో దానిని కాస్త 28 నుంచి ప్రారంభించాలని షెడ్యూల్‌లో మార్పులు చేశారు. రాష్ట్రంలోని ఎస్‌జీ టీలకు ఈ నెల 28 మార్చి 1, 3 తేదీల్లో శిక్షణ నిర్వహించనున్నారు. మార్చి 4 నుంచి 6 వరకు స్కూల్ అసిస్టెంట్స్(ఎస్‌ఏ), పండిట్స్‌కి శిక్షణ ఇవ్వనున్నారు. మార్చి 10 నుంచి 12 వరకు స్పెషల్ ఎడ్యుకేషననటీచర్లకు శిక్షణ ఇవ్వను న్నారు. 2024 డీఎస్‌సీ ద్వారా ఎంపికైన 10006 మందికి రాష్ట్ర విద్యాశాఖ బోధన ప్రణాళికలో శిక్షణ ఇవ్వనున్నారు. వారికి శిక్షణ ఇవ్వడానికి జిల్లాల స్థాయిలో డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్(డీఆర్‌పీ)లను ఎంపికచేసి వారికి హైదరాబాద్‌లో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు, వారిలో 2006, 2008, 2012, 2017 డీఎస్‌సి పూర్తి చేసినవారు ఉన్నారు. వారందరూ తమ జిల్లాల్లో .. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్త టీచర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఒక్కోబ్యాచ్‌కి 40 నుంచి 45 మంది ఉపాధ్యాయుల చొప్పున ఏర్పాటు చేసి.. జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వ నున్నారు. ఎస్‌జీటీలకు కొత్త జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనుండగా.. స్కూల్ అసిస్టెం ట్(ఎస్‌ఏ)తోపాటు మిగిలినవారికి ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకి వెళ్లే ఉపాధ్యాయులందరికి టీఏ/డీఏ సౌకర్యం కల్పించ నున్నా రు. శిక్షణ జరిగే తేదీల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి సెలవులు ఇవ్వరాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**డిఆర్‌పిలకు పాఠశాల విద్యా డైరెక్టర్ నరసింహరెడ్డి సూచనలు**

కొత్తగా నియమితులైన డిఎస్‌సి-2024 ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి హాజరైన డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలను ఉద్దేశించి డైరెక్టర్ నరసింహరెడ్డి కొన్ని సూచ నలు చేశారు. ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించి ఉంటారని పిల్లలు ఉపాధ్యాయుడు చెప్పిన దేనినైనా నమ్ముతారని అన్నారు.
పరిస్థితులు ఎలా ఉన్నా విద్యార్థిలో ఆలోచనలకు.. ఆలోచనల మార్పునకు దోహదపడే విధంగా ఉపా ధ్యాయులు ఉండాలన్నారు. ఇప్పుడు ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థులను ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదవగలుగుతారో పరీక్షిస్తున్నారు. కానీ ఉపాధ్యా యులుగా మీరు ఎప్పుడైనా ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదవ గలరో పరీక్షించుకున్నారా అని ఆర్‌పీలను డైరెక్టర్ ప్రశ్నించారు. పిల్లలకు ఇచ్చిన పాఠ్య పుస్తకాలు అభ్యాసానికి అనుగుణంగా ఉన్నాయని.. పాఠ్యపుస్తకంలోనే అభ్యాసాల సాధనకు వీలుగా ఉన్నాయని.. దాంతోపాటు అదనంగా వర్క్ బుక్స్ అంటే అభ్యాసపత్రాలు సాధన చేద్దాం పేరుతో ఇచ్చారు. ఈ రెండింటిని సమన్వ యం చేసుకొని బోధించేలా ఉపాధ్యాయుల కొరకు హ్యాండ్‌బుక్స్ కూడా ఇచ్చామని అన్నారు. మూడింటిని సమన్వయం చేసుకుంటూ బోధన కొనసాగిస్తే పిల్లలు తప్పకుండా చదవడం.. రాయడం నేర్చుకుంటారని అన్నారు. పిల్లలు పాఠశాలకు రాకముందే మాట్లాడటం నేర్చుకుని ఉంటారు. కాబట్టి వారికి బడికి వచ్చాక చదవ డం. రాయడం నేర్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. అందుకొరకు సాంకేతికను కూడా ఉపయోగించి బోధన చేయాలని నరసింహారెడ్డి సూచించారు.

# బిట్‌కాయిన్ పేరుతో మోసం..

**చెన్నైలో నిందితుని అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులు**

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్, హైదరా బాద్‌లోని బాధితుడు (35) బిట్‌కాయిన్ ఇండియా సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బిట్‌కాయిన్ ఇండియా వాలెట్ ఎక్స్ఛేంజ్ ద్వారా మోస పో యానని పేర్కొన్నాడు. బాధితుడు బిట్‌కాయిన్ ఇండియా నుండి రూ. 8,49,585 విలువైన క్రిప్టోకరెన్సీ 256416 క్యూటీని కొనుగోలు చేశాడు. అయితే కొన్ని తెలియనికారణాల వల్ల బాధితుడి ఖాతాను సస్పెండ్ చేసి, సమీక్షలో ఉందని పేర్కొంటూ, బాధితుడి ఖాతాను రద్దుచేసి/బ్లాక్‌చేశాడు. ఆ తరువాత బాధితుడు తన ఖాతాలోకి లాగిన్ అవ్వగలిగాడు కానీ అతను తన ఖాతా బ్యాలెన్స్ పోర్ట్ ఫోలియోను తనిఖీ చేసినప్పుడు అది సున్నా, గడువు ముగిసినట్లు కనిపించింది. బాధితుడు వెంటనే ఇ మెయిల్ ద్వారా బిట్ కాయిన్ ఇండియా వాలెట్ మద్దతును సంప్రదిస్తే మోసగాడు నిర్వహణ రుసుం పేరిట అతని మొత్తం నిధులను దోచుకున్నాడు. కాగా హైదరా బాద్‌లోని సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడు రామ కృష్ణారెడ్డి తన సోదరుడితో కలిసి భారతదేశ మంతటా అమాయక క్రిప్టోకరెన్సీ వ్యాపారులను మోసం చేయడానికి ప్రణాళికను రూపొం దించారు. అందులో భాగంగానే వారు బిట్‌కాయిన్ ఇండియా సాఫ్ట్‌వేర్ సర్వీ సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని ప్రారంభించి, 'క్రిప్టోకరెన్సీ అప్లికేషన్ బిట్‌కాయిన్ ఇండియా వాలెట్ ఎక్స్ఛేంజ్' వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఈ కేసు లో ఫిర్యాదుదారుడిని మోసం చేసిన నిందితుడు రామకృష్ణారెడ్డిని హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చెన్నైలోని అన్నానగర్‌లో అరెస్టు చేశారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఆదివారం 23 - ఫిబ్రవరి - 2025




# చిట్యాలలో ముగిసిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు



**గోపాలపురం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
గోపాలపురం మండలంలోని చిట్యాల జడ్పీ హై స్కూల్లో ఈనెల 21 నుంచి జరుగుతున్న 42వ రాష్ట్రస్థాయి టెన్ని కాయిట్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష ఏపీసి సుభాషిని, ఏఎంఓ గౌరీ శంకరరావు, ఉపవిద్యాశాఖ అధికారి రామన్నదొర తదితరులు హాజరయ్యారు. మార్చి 25 నుండి 29 తేదీ వరకు ఒరిస్సాలో జరిగే 48వ జాతీయ స్థాయి టెన్ని కాయిట్ పోటీలలో పాల్గొనేందుకు అవసరమైన సర్టిఫికెట్లు, మెమెంటోలు గెలుపొందిన క్రీడాకారులకు వారు అందజేశారు. విజేతలైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. బాలికల విభాగంలో మొదటి బహుమతిగా విజయనగరం జిల్లాకు చెందిన డి.మౌనిక, 2వ బహుమతిగా పి.రేణుక, 3వ విజేత జి.శ్రావణి, 4వ విజేత కర్నూలుకు చెందిన ఎన్.ఈశ్వరి, 5వ విజేతగా అనంతపూర్ కి చెందిన కే.జ్యోతిక, 6వ విజేతగ ప.గో జిల్లాకు చెందిన ఏ.మౌనికలు గెలుపొందారు. ఇక బాలురు విభాగం నుండి మొదటి విజేతగా కాకినాడకు చెందిన పిజెఎండి రామారావు, 2వ విజేతగా వినయ్ కుమార్, 3వ విజేతగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన సిహెచ్ తారకేశ్వరరావు, 4వ విజేత కాకినాడకు చెందిన త్రిమూర్తులు, 5వ విజేతగా ప.గో జిల్లాకు చెందిన పవన్ కుమార్, 6వ విజేతగా బి.చంటిబాబులు గెలుపొందారు. విజేతలైన వారందరిని అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో దుస్సాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. హాజరైన క్రీడాకారులకు దాతల సహకరంతో వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.శ్రీనివాసరావు, మహేశ్వరరావు, హెచ్ఎం ఎస్ఎల్ఎన్ శాస్త్రీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, పి.రవీంద్ర, సెక్రటరీ కెవిన్వి. సత్యనారాయణ, సీఆర్పి కొయ్య నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే.. జైలుకే

**రాజమహేంద్రవరం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
మద్యం సేవించి వాహనం నడపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. అప్పారావు హెచ్చరించారు. ప్రతి రోజు మూడో పట్టణ పరిధిలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సిఐ అప్పారావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురు మందుబాబుల్లో ఇద్దరికి న్యాయస్థానం జరిమానా, మరొకరికి జైలు శిక్ష విధించింది. ఈసందర్భంగా సిఐ అప్పారావు మాట్లాడుతూ, బహిరంగంగా మద్యం సేవించినా, తాగి వాహనాలతో రోడ్డెక్కినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా తనిఖీలు, ముమ్మరంగా గస్తీ చేపడుతున్నామన్నారు. అల్లర్లకు, ఇతర అసాంఘికాలకు పాల్ప డుతూ మా కంటపడితే చూస్తూ ఊరుకోమని,పోలీసు చర్యలకు బాధ్యులు అవుతారన్నారు. తప్పతాగి అల్లర్లు, మహిళలతో అసభ్య కరంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం శిక్ష తప్పదని సి. ఐ.అప్పారావు తెలిపారు . మూడో పట్టణ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్య కలిగినా



తక్షణమే మమ్మల్ని నేరుగా కలిసి ఫిర్యాదు చేస్తే, సత్వర న్యాయం అందిస్తా మన్నారు .మద్యం సేవించి వాహ నం నడపడం వల్ల ప్రమా దాలు చోటు చేసుకునే అవ కాశాలు ఉన్నాయి. ప్రమా దాల బారినపడిన పడిన వారిపై ఆధారపడిన కుటుం బాలు రోడ్డున పడతాయి. అందుకే పదేపదే హెచ్చరిస్తున్నాం. దయ చేసి మద్యం సేవించి ఎవరూ వాహనం నడపొద్దు. అని సీఐ అప్పారావు సూచించారు.

# బివిసిలో ఏఐ హైపెర్ఫార్మన్స్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
అమలాపురం మండలం భట్లపాలెం బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఏఐసిటిఈ, అటల్ వారి సౌజన్యంతో వారంరోజులపాటు నిర్వహించె డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగం హై పెర్ఫార్మన్స్ కంప్యూటింగ్ యూజింగ్ ఏఐ అను ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను సీడ్యాక్ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వి సి వి రావు ప్రారంభించారు. వారంరోజుల పాటు జరిగే ఈ ప్రోగ్రాంలో ఫ్యాకల్టీకి, విద్యార్థులకు గణనీయమైన ఫలితాలను అందించే విధంగా ఫ్యాకల్టీ సభ్యులు వినూత్న బోధనా వ్యూహాల గురించి శిక్షణ ఇస్తారు. ఎప్పాసి నిపుణులు ఆన్లైన్ లో అధ్యాపకులకు, పీజీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర గురించి హెచ్ పి సి అడ్వాన్స్ కాన్సెప్ట్ గురించి



అభ్యాసం మరియు హ్యాండ్స ఆన్ ప్రాక్టికల్స్ ద్వారా వివరించారు.ఈ ప్రోగ్రాంకు ప్రముఖ విద్యావేత్తలు, దేశ,విదేశీ ఐటీ నిపుణులు సభ్యులకు విషయాలను విశదీకరించారు. దేశంలోని వివిధ యూనివర్సిటీ అధ్యాపకులు, ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులు 152 మంది ఈ కార్యక్రమం ద్వారా వారి నైపుణ్యాలను అభివృద్ధి పరచుకున్నారు. ఈ ప్రోగ్రాం రిసోర్స్ పర్సన్స్ గా అమెరికా నుండి డాక్టర్ రూటల్ మహాజన్, యూటీఐసిఏ యూనివర్సిటీ న్యూయార్క్, వెంకట గుర్రం వైస్ ప్రెసిడెంట్ జేపీ మోర్గాన్ యుఎస్, సిడాక్ పూణే నుండి సైంటిస్ట్ డాక్టర్ విసి వి రావు, డాక్టర్ వై సత్యస్వరూప్,రిటైర్డ్ డైరెక్టర్ వివిధ యూనివర్సిటీల నుండి డాక్టర్ ఎస్ ఎస్ ఎస్ ఉషాదేవి ఎన్, జేఎన్టీయూకే,డాక్టర్ కేవీడి కిరణ్ ప్రొఫెసర్ కేఎల్ యూనివర్సిటీ,డాక్టర్ అశోక్ మఠాని రిటైర్డ్ ప్రొఫెసర్, గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజ్ జలగాం,ఇండస్ట్రీ ఐటి నిపుణుల ఏడిఎమ్ నాయుడు క్లౌడ్ ఇంజనీర్, ఎల్ టి యం మైండ్ ట్రీ, జి రాఘవ ఆర్కిటెక్ట్ ఏఐ స్టామ్, బెంగుళూరు.13 సెక్షన్స్ లో సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఇటువంటి అభ్యాస ప్రక్రియల ద్వారా అందరికీ నైపుణ్యాలను అందించవచ్చ నన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ,సతీష్ సభ్యులను అబినందించారు.

# ఆరోగ్యం-క్రమశిక్షణతో కూడిన చదువు చదవాలి



**కోనసీమ బ్యూరో,ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలు ఆడాలని అప్పుడే విద్యార్థి మానసికంగా అభివృద్ధి చెందుతాడని కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.సురేంద్ర అన్నారు. కొత్తపేటభాష్యం విద్యాసంస్థలు ఆధ్వర్యంలో కోనసీమలో గల భాష్యం విద్యార్థుల ఆటల-పోటీలను శనివారం ప్రారంభించారు.

ఈ ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్లో పాలకొల్లు, నరసాపురం ,మండపేట, అమలాపురం, ముమ్మిడివరం, తాటిపాక, మల్కిపురం, రావులపాలెం, కొత్తపేట భాష్యం విద్యార్థులు పాల్గొన్నారు. సభకు ముఖ్య అతిథులుగా కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర, ప్రముఖ డాక్టర్ ఎస్.వి. గాంధీ, జోనల్ ప్రిన్సిపల్ జె.వి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వర రావు, అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్,పి.ఇ.టి లు మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహించడం ప్రజల మన్ననలు పొందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలో శనివారం క్యాంపు కార్యాలయంలో వద్ద జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు తో కలిసి అమలాపురం ఎంపీ గంటి హరీష్, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్ లు పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని చెప్పారు. అధికారులు,ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరి సతీష్ రాజు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, జక్కంపూడి వెంకటస్వామి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివాన్ చెరువు పై ఓవర్ బ్రిడ్జ్కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషితో దివాన్ చెరువు హైవేట్రాఫిక్ సమస్య తీరుతుంది. ఆ గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం నిధులుమంజూరు చేసింది. ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న ట్రాఫిక్ సమస్య తొలగడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాజానగరం నియోజకవర్గం దివాన్ చెరువు రహదారి పై ఇక ట్రాఫిక్ సమస్యలు తొలగనున్నాయి. హై వే పై ఫ్లై ఓవర్ నిర్మాణానికి శుక్రవారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రద్దీగా ఉండే దివాన్ చెరువు లోని పళ్ళ మార్కెట్ నుంచి గామన్ వంతెనను కలుపుతూ రూ. 326.81 కోట్లతో 2.55 కిలోమీటర్ల వరకు ఈ ఫ్లై ఓవర్ను నిర్మించనున్నారు. దీని కోసం ఆక్రమణలు తొలగించి 2027 కల్లా పూర్తి చేసేందుకు ఎన్.హెచ్ అధికారులు



సన్నద్ధమవుతున్నారు.

# ప్రశాంతమైన సమాజం కోసం కృషి : ట్రైనీ డిఎస్పి ప్రదీప్తి

## అంబాజీపేటలో ఎస్హెచ్ఓ గా శిక్షణ

**అంబాజీపేట , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా పోలీస్ వ్యవస్థ ద్వారా కృషి చేస్తానని ట్రైనీ డిఎస్పి పి.ప్రదీప్తి తెలిపారు. అంబాజీపేట పోలీస్ స్టేషన్లో తొమ్మిది వారాలపాటు ఎస్ హెచ్ఓగా శిక్షణ తీసుకునేందుకు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో వివిధ కోణాలలో ఏర్పడుతున్న ప్రజా సమస్యలను నేరుగా పోలీసు వ్యవస్థ ద్వారా పరిష్కరించ వచ్చుననే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖకు వచ్చానని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన తాను శ్రీకా కుళంలో ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా పనిచేశానన్నారు.అయితే ప్రత్యక్షంగా ప్రజలకు సేవచేయా లనే ఉద్దేశంతో సివిల్ పోలీస్ వైపు దృష్టి సారించానన్నారు. దీనిలో భాగంగా డి.ఎస్.పి ర్యాంకుకు ఎంపిక య్యానన్నారు. పోలీసు వ్యవస్థలో మూల మైన కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ విధి నిర్వహణలను



కొత్తపేట పోలీస్ స్టేషన్ లో నిర్వహిం చానని, అంబాజీపేట పోలీస్స్టేషన్లో ఎస్. హెచ్.ఓబాధ్యతలో తొమ్మిది వారాల పాటు శిక్షణ పొందుతానన్నారు .తన శిక్షణా కాలంలో ముఖ్యంగాలా అండ్ ఆర్డర్పై పట్టు సాధించడంతో పాటు మహిళల భద్రత, రెచ్చగొట్టే చర్యలు,మాటలు వంటి సమస్యలు పరిష్కరిం చేందుకు తాను కృషి చేస్తానని ప్రదీప్తి చెప్పారు. ఈ నెల 26న జరిగే మహాశివరాత్రి వేడుకలు, 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువంటి అవాం చనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకుం టానని ట్రైనీ డిఎస్పి ప్రదీప్తి తెలిపారు.ఈ సమావేశంలో పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, స్థానిక ఎస్ఐ కె. చిరంజీవి ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దొరబాబును కలిసిన ఎంపి ఉదయ్ శ్రీనివాస్



**పిఠాపురం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబును, కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాకినాడ రూరల్ మండలం వలసపాకల వద్ద ఉన్న ఆయన నూతన నివాసంలో ఎంపి కలిసి, సాలువ కప్పి సత్కరించారు.

# వైభవంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**గండేపల్లి , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడోసారి లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎమ్మెస్ బాలగంగాధరరావు మాట్లాడుతూ 1974లో జగ్గంపేటలో గోలి శ్రీరాములు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్థాపించడం జరిగిందన్నారు. 1975 ఫిబ్రవరి 22 న చార్టర్ అయిందని 2025 ఫిబ్రవరి 22 న అనగా ఈ రోజు కాకినాడ లయన్స్ క్లబ్ ద్వారా స్పాన్సర్ అయింది అన్నారు.2000 లో కోడూరి రంగారావు ప్రెసిడెంట్ టైమ్ లో సిల్వర్ జూబ్లీ అయిందన్నారు. జగ్గంపేట లయన్స్ క్లబ్ కు మూడుసార్లు ప్రెసిడెంట్ గా చేయడం, ప్రస్తుతం నా ఆధ్వర్యంలో ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుగడం చాలా ఆనంద దాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఈశ్వర్ కుమార్ జెండా ఊపి గోల్డెన్ జూబ్లీ పిన్ తయారుచేసి ప్రారంభించారు. జగ్గంపేటలో తెలుగు



ఇంగ్లీష్ లయన్స్ బాలావిజ్ఞాన కేంద్రం, లయన్స్ కమ్యూనిటీ హాలు పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యదర్శి పద్మావతి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ సుభాష్‌బాబు, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్, ఫస్టు వైస్ గవర్నర్ వజ్ర కోటేశ్వర రావు, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీనివాసరావు, కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ కొత్తకొండ బాబు తదితరులు పాల్గొన్నారు.


# బెల్లం వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి

**శంఖవరం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న తిరుపతి అగ్రహారం వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శంఖవరం మండలం నెల్లిపూడి శివారు టి అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న స్వామివారి ఆలయంలో పవిత్ర మాఘ మాసంశనివారం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారి నీ దర్శించుకున్నారు ఆలయంలో తెల్లవారు జామునే ఆలయ అర్చకులు స్వామివారికి విశేషపూజలు అభిషేక అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. 9 వారాలపాటు స్వామి వారిని దర్శించుకుని. 108 ప్రదక్షిణలు చేసి బెల్లం నైవేద్యంగా సమర్పిస్తే కోరిన కోరికలు తీరతాయని ప్రసిద్ధి చెంద డంతో బెల్లం వెంకన్న( బెండపూడి ఎంకన్న )అని పిలుస్తుంటారు. పరిసర గ్రామాల నుండి మహిళలు కాలినడకన తరలివచ్చి తమ మెక్కులు



చెల్లించుకుంటున్నారు. ఆలయంలో ధనుర్మాసంలో విశేషపూజలు చేపట్టి గోదాదేవి కళ్యాణం, ఏప్రిల్ నెలలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు.

## రావులపాలెం నుండి నేడే కుంభమేళాకు ఆఖరి బస్సు : ఆర్టీసీ డిఎం రమణ




**రావులపాలెం, ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి మహా కుంభమేళాకు ఈనెల 23వ తేదీన ఆఖరి బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జి.జి.వి. రమణ తెలిపారు. 8 రోజుల పాటు సాగే ఈ యాత్ర కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సిద్ధం చేసామని, టికెట్ ధర రూ.10,500 (భోజనంతో సహా) అని చెప్పారు. 23వ తేదీ ఉదయం 11 గంటలకు బయలుదేరి భువనేశ్వర్, పూరి, కోణార్క్ మీదుగా ప్రయాగరాజ్ కుంభమేళాకు చేరుతుందని అనంతరం వారణాసి, గయ, బుద్ధగయ, అరసవెల్లి, శ్రీకూర్మం దర్శనాలు అనంతరం అనంతరం రావులపాలెం చేరుకుంటుందని తెలిపారు. కుంభమేళాకు ఇదే ఆఖరి బస్సు అని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు, టికెట్ రిజర్వేషన్ కోసం 9959225537 ( డిఎం), 7382911871 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలి : డిఎల్పిఓ బాలామణి

**శంఖవరం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని డి ఎల్ పి ఓ ఎం బాలమణి పేర్కొన్నారు . మండలంలోని కత్తిపూడి మండపం అన్నవరం గ్రామాల్లో తడి పొడి చెత్త సేకరణ చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి అన్న ఆలోచన ప్రతి ఒక్కరి మదిలో ఉండాలని, పరిసరాల పరిశుభ్రతోనే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యంగా ఉంటే.. ఏ పనైనా చేయగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన గ్రామంగా ఉంచాలని కోరారు. గతంలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలతో ప్రజల్లో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించమన్నారు. చెత్త నుండి సంపద సేకరణ కేంద్రాల్లో తయారైన ఎరువులను పంటలకు వినియోగించడం ద్వారా పోషక విలువలు గల ఆహారాన్ని అందించవచ్చని ఆమె



పేర్కొన్నారు అనంతరం తడి పొడి చెత్తలు ఇంటింటికి వెళ్లి క్లాప్ మిత్రులు ఏ విధంగా సేకరిస్తున్నారు పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల ఈఓపిఆర్ డి వాడరేవు చక్రవర్తి కత్తిపూడి పంచాయతీ కార్యదర్శి యళ్ళ భవాని శంకర్,దొరబాబు పారిశుధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్న మంత్రి : శుభాష్



**మామిడికుదురు , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ శనివారం శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్నారు.మంత్రికి అర్చకులు,సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఉభయ దీవెనలతో కొలువై ఉన్న బాల బాలాజీ స్వామి వారిని మంత్రి శుభాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు.శ్రీ స్వామి వారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను మంత్రికి అందించారు.ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో పలు అర్జిత సేవల టిక్కెట్లు,ప్రసాద విక్రయాల ద్వారా శనివారం ఒక్కరోజు రూ.3,36,920 ల ఆదాయం సమకూరినట్టు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.

# పే బ్యాక్ టు సొసైటీ నినాదం తోనే సమాజం అభివృద్ధి సాధ్యం



**రాజమహేంద్రవరం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలో అంబేద్కర్ ఆశయ సాధన అయిన పే బ్యాక్ టు సొసైటీ నినాదం తోనే సమాజం అభివృద్ధి సాధ్యం అవుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఫ్రెండ్స్ సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క సోమేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కుసుమ సాయిబాబు తదితరులు పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యం మైదానంలో గల హోలీ ట్రినిటీ చర్చి లో జరిగినఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా జార్జి ఆంటోనీ వ్యవహరించారు. ఈ అసోసియేషన్ లో ప్రభుత్వ ఉద్యోగాలు చేసి పదవి విరమణ చేసిన 70 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబించి సమాజంలో అణగారిన వర్గాలకు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో ముందుకు సాగుతున్నా మన్నారు. సొసైటీలో సభ్యులే సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా బడుగు బలహీన వర్గాలకు విద్యా, వైద్యం తో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సొసైటీ దిన దినాభివృద్ధి చెందుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా సేవ తత్పరత గల 9 మందికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా పురస్కారా లతో సన్మానించారు. ఈ సందర్భంగా చీరలు పంపిణీ చేసి, మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమం లో కె. తిలక్ కుమార్, డి. మధు మూర్తి, ఏ. ప్రసాద్ కుమార్, ఎంఎస్ శోభారాణి, తాడేపల్లి శ్రీనివాసరావు, సానబోయిన రామారావు, కె. యశ్వంత్, బి జార్జ్ ఆంటోనీ, కేశ్యామ్, నక్క సోమ శేఖర్, కుసుమ సాయిబాబు, దారా జేసు దాసు రాజు,కె.ఆర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు నేరాలకు పాల్పడకుండా చైతన్య పరచాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
బాల నేరస్తులను గుర్తించి వారిలో మార్పు కోసం అడుగులు వేయాలి .భవిష్యత్ తరాలకు మంచి పౌరులను అందించే దిశగా జువైల్ హోమ్ పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిగంధం సునీత పేర్కొన్నారు. మంచి పౌరులుగా బాల నేరస్థుల తీర్చి దిద్దే బాధ్యత మనందరి పై ఉన్న తక్షణ కర్తవ్యం, మన బాధ్యత అని జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ అండ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, స్త్రీ శిశు సంక్షేమ, పోలీసుశాఖల వారితో స్పెషల్ జ్యూవనలై పోలీసు యూనిట్స్ కి నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత నిర్వహించారు. సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ సమాజంలో నేడు ఆదరణ కొరవడిన, వివక్ష గురి అవుతున్న చిన్నారులు నేర ప్రవృత్తి బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి




ప్రతి చిన్నారిని గుర్తించి, వారిని సరైన మార్గంలో నడిపించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టి తీర్చి దిద్దిన నాడే ఆరోగ్యవంతమనవ సమాజం ఏర్పడు తుందని ఆమె అన్నారు. చిన్నారులు ఎక్కడా కూడా నేరాలకు పాల్పడకుండా వారిని చైతన్య పరచాలని , ఆ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని పేర్కొన్నారు. చిన్నారులపై వచ్చే కేసులో విషయమై పోలీసు వారు తయారు చేసే డాక్యుమెంటరీ సాక్షుల విచారణ వంటి పలు అంశాలపై తగు శిక్షణ తీసుకోవలసినదిగా కోరారు. తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ఇంటి వద్ద ఉన్న చిన్నారులు చిన్న చిన్న నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నప్పుడు అట్టివారిని గుర్తించి వెంటనే వారి ప్రవర్తన మారే విధంగా కౌన్సిలింగ్ ఇప్పించవలసి ఉంటుందన్నారు. ఎవరైనా చిన్నారులు వికలాంగులు ఉంటే అట్టివారిని గుర్తించి వారికి తగు సహాయ సహకారాలు ప్రభుత్వం అందించే చర్యలు తీసుకోవలసినదిగా ఆమె అన్నారు. నేరం చేసిన వారిని జ్యూవెన లై చిన్నారులు గా గుర్తించే సమయంలో డాక్యుమెంటరీ ఎవిడెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆమె అన్నారు. నేరం చేసిన వారిని అరెస్టు చేసే విషయంలో తప్పనిసరిగా తగిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఉండే విధంగా చూసుకోవాలని ఆమె అన్నారు. పోలీస్ ఎస్ బి ఎం మురళి మాట్లాడుతూ జ్యూ వెనెలై చిన్నారులను అరెస్టు చేసిన సమయంలో వారి పట్ల కేరింగ్ మరియు రక్షణ విషయంలో మరింత జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. బాలికల పాఠశాలలు మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు, కళాశాల నందు చిన్నారులపై జరిగే దాడులను విచారణ నిమిత్తం అట్టి ప్రదేశాలలో కెమెరాలు ఏర్పాటు చేసి డాక్యుమెంటరీస్ ఎవిడెన్స్ వచ్చేలా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ మూడవ ఏ.జె.ఎఫ్. సీఎం, రాజమహేంద్రవరం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎన్. శ్రీలక్ష్మి, కోనసీమ అడిషనల్ ఎస్పీ ఏవిఆర్ పిబి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై మేధావులతో బిజెపి నేతలు భేటీ

**కాకినాడ రూరల్ , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
కేంద్ర బడ్జెట్ 2025- 26 పై మేధావులతో శనివారం బిజెపి నేతలు భేటీ అయ్యారు. కాకినాడ జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రమణయ్యపేట చోడే అప్పారావు ప్రకృతి చికిత్సాలయం యోగా కేంద్రం లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేధావులు పాల్గొని కేంద్ర బడ్జెట్ లో వివిధ అంశాలకు ఇచ్చిన ప్రాధాన్యత పై చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఓడల నిర్మాణానికి బడ్జెట్లో పెద్దపీట వేస్తూ 20 వేల కోట్లతో నిధిని ఏర్పాటు చేసి ప్రోత్సహించటం జరిగిందన్నారు. తద్వారా




దేశంలో ఓడల నిర్మాణ శాతం పెంచే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తి చెందేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. ప్రపంచ దేశాల ఎదుట భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు పైడా భావన ప్రసాద్, గండి కొండలరావు, డివిఎస్ రాజు, కేజీఆర్ , రమణమూర్తి , కొండేపూడి ఉదయ్ కుమార్, ప్రముఖ విద్యావేత్త శ్రీనివాసరావు, పైడా రవీంద్ర,చోడిశెట్టి రమేష్ బాబు, మీడియా ఇన్చార్జ్ తుమ్మలపల్లి నారాయణరావు (నాని), గంటసాల గోవింద రాజులు,కాళ్ల ధనరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట భీమేశ్వర స్వామి వారి కళ్యాణానికి అంకురార్పణ



**సామర్లకోట , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణంలో వేంచేసియున్న శ్రీ కుమార రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము నందు మహా శివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారి కల్యాణ ఉత్సవములలో భాగంగా శనివారం ఉదయం 10. 05ని. లకు స్వామివారిని బాలాత్రిపుర సుందరి దేవి అమ్మవార్లను పెండ్లి కొడుకు, పెండ్లి కూతుర్ని గా ఆలయ అర్చకులు చే అంగరంగ వైభవంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వేద పండితులు ఆలయ అర్చకులు కార్యనిర్వహ ణాధికారి ఆలయ సిబ్బంది భక్తులు పురప్రజలు పాల్గొన్నారు

# ఉద్యోగులు కంటి పరీక్షలు విధిగా చేయించుకోవాలి : జాయింట్ కలెక్టర్ నిశాంతి

**కోనసీమ బ్యూరో , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, అన్ని ఇంద్రి యాలలో కళ్ళు ప్రధానమై నవని కంటి ప్రాముఖ్యత ను గుర్తెరిగి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ అంధత్వ దృష్టిలోపాల నివా రణకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు కలెక్టరేట్ ఉద్యోగుల సంక్షేమాన్ని కాంక్షించి కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఉద్యోగుల సంక్షేమం కొరకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నాలుగవ శనివారం ఉద్యోగులకు కంటి వైద్య పరీక్షలు, బిపి, మధు మేహం వైద్య పరీక్షలు జిల్లా వైద్య విధాన పరిషత్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులకు నిర్వహించారు. అంధత్వాన్ని నివారించడానికి కొన్ని చికిత్సలు, కార్యక్రమాలు, అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ దృష్టిలో లోపాలను నివారించు కోవా లన్నారు .అంధత్వాన్ని నివారించడానికి కొత్త చికిత్సలు, ఆశావహమైన చికిత్సలు అందుబాటు లోనికి వచ్చాయన్నారు. అంధత్వం దృష్టి లోపం నివారణకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ క్రమం తప్పకుం డా పాటిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.అన్ని ఇంద్రియాలలో కళ్ళు ప్రధానమైనవన్నారు.కళ్ళు మనకు ప్రపంచాన్ని చూడ డానికి,



అర్థం చేసుకోవడానికి సహాయప డతా యని,మనకు జ్ఞానాన్ని, అనుభ వాన్ని అందిస్తా యన్నా రు. కళ్ళను జాగ్రత్తగా చూసుకోవడం చాలాముఖ్యమన్నారు వాటిని ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకో వాలన్నారు. వయోభారం మధుమేహం విటమిన్ లోపాలతో కంటి సమస్యలు ఎక్కువగా వస్తాయని అటువంటి ఉద్యోగులు ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆశ్రయించి సద్వినియోగం చేసుకొని సంపూర్ణమైన వైద్య సేవలు పొందాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమంలో అంధత్వ నివారణ ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్, ఎ హేమలత జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి, పరిపాల నాధికారి కాశీ విశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెం డెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దార్లు బి చిన్నబాబు వంశీ,శివరాజ్, సిబ్బంది భరత్, రవితేజ తది తరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల ఉద్యానవనం ఏర్పాటు దేశ భక్తి చాటుతుంది



**రాజమహేంద్రవరం , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
స్వాతంత్ర సమరోద్యమంలో నాటి సమరయోధుల స్ఫూర్తిని స్మరణ చేసే విధంగా రాజమండ్రిలో స్వతంత్ర సమరయోధుల ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఇక్కడ వారి దేశభక్తిని తెలుపుతోందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కల్వకొలను శ్రీరామచంద్రమూర్తి అన్నారు. తెలంగాణకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ సనాతన ధర్మ వారిధి వ్యవస్థాపకులైన శ్రీరామచంద్రమూర్తి తన బృందంతో శనివారం స్థానిక స్వాతంత్ర్య సమరయోధుల పార్కును సందర్శించారు. సమరయోధుల పార్క్ నిర్వాహకులు మాదిరా శ్రీనివాస్, దేశరెడ్డి బలరామ నాయుడు వారికి స్వాగతం పలికారు. పార్కు ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా రాజమండ్రిలో జరిగిన స్వాతంత్ర ఉద్యమం గురించి పోరాటాల గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పార్క్ విశేషాలను తెలుసుకొని అక్కడ సమరయోధుల విగ్రహాలకు పూలమాలలో వేశారు. సనాతన ధర్మ వారిధి నిర్వాహకులు మిర్తిపాటి వెంకట రామయ్య, సి .రాధాకృష్ణ , తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ ఏ. పవన్ కుమార్, ఐటి ప్రముఖులు టి శివరామకృష్ణ కే రామకృష్ణ శర్మ , ఆర్ వి. సుబ్రహ్మణ్యం సమితి సభ్యులు దూర్వాసుల సత్యనారాయణ, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు సైన్స్ ఎగ్జిబిషన్లు పునాది

**- ఇరుసుమండ**

**సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో సైన్స్ ఎక్స్పో**



**అంబాజీపేట , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
నూతన ఆవిష్కరణలు చేపట్టే విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్లు పునాది వంటివని, వీటి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పంచాయతీ కార్యదర్శి ఆర్.వై.చంటి, పీటీఏ బులుసు శ్రీనివాస్ లు అన్నారు. ఇరుసుమండ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ సిస్టర్ రెనీ ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్పో ను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజలకు, సమాజానికి ఉపయోగపడే అంశాలను విద్యార్థులకు కళ్ళకట్టినట్టు వివరించడం అభినందనీయమన్నారు. ఈ ఎగ్జిబిషన్లో పాఠశాలకు చెందిన 170 మంది విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సునీమోల్, సిస్టర్ అభిష, స్కూల్ పూర్వ విద్యార్థి డాక్టర్ కుమార్ మణి ప్రకాష్, ఆర్.ప్రసాద్, నాగాబత్తుల సత్యానందరావు, శాంతిరాజు, భీమశంకరం, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెండుపాలెం పెద్దింట్లమ్మ ఉత్సవాలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు



**సఖినేటిపల్లి , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం, మెండుపాలెం గ్రామంలో పెద్దింట్లమ్మ ఉత్సవాలు ప్రతియేటా అంగరంగ వైభవంగా నిర్వహించెదరని, అక్కడ కొంత కాలంగా ఒకే సామాజిక వర్గానికి చెందిన రెండు వర్గాల మధ్య విభేదాలు రావడం తో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయనే ఉద్దేశంతో ఆ రెండు వర్గాల వారిని రెండు మూడు పర్యాయాలు కూర్చుండ బెట్టి మాట్లాడినా ఫలితం లేకపోయిం దన్నారు. దీంతో ఈ యేడాది 28 నుంచి జరిగే ఉత్సవాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రత్యేక అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించాలని అమలా పురం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాలు జారీచేశారని చెప్పారు.దీని ప్రకారం అక్కడ రెండు వర్గాల వారు ఈ ఉత్సవాలకు పూర్తి సహాయ సహకా రాలు అందించాలని రాజోలు సీఐ టీవి నరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా ఉత్సవాలకు ఆటంకం కలిగించినా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా కఠిన చర్యలు తప్పవని సీఐ నరేష్ హెచ్చరించారు. ఈనెల 28 నుండి నెల రోజుల పాటు జరిగే ఈఉత్సవాలకు పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. కొందరు కావాలనే తమ స్వలాభం కోసం సోషల్ మీడియాలో వర్గాలను రెచ్చగొడుతున్నారని, అలాంటి వారిపై కూడా అవస రమైతే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే సుమారు 22 మంది ఇరు వర్గాల వారికి ముందస్తు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజోలు, సఖినేటిపల్లి ఎస్సైలు బి.రాజేష్ కుమార్, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లపై తహసిల్దార్తో సమీక్షించిన హౌసింగ్ అధికారులు

**రౌతులపూడి , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
పిఎంఏవై 2.0 దరఖాస్తు దార్లకు కుల, ఆదాయ, ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లు జారీపై తాసిల్దార్ ఎస్వి నరేష్ తో పెద్దాపురం హౌసింగ్ ఈఈ కె.వి.ఆర్ గుప్తా, పెద్దాపురం ఇంచార్జ్, ప్రత్తిపాడు డీఈ బి. సువర్ణ రాజు సమీక్షించారు. మండలంలో డీఎస్ సర్వే ద్వారా 808మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. వారికి తద్వారా సర్టిఫికెట్లు మంజూరు చేస్తే, పీఎంఏవై 2.0 లో అప్లోడ్ చేయగా ఇల్లు మంజూరు జరుగుతుందన్నారు. లేనిపక్షంలో లబ్ధిధారైన అర్హులు కాదన్నారు. అంతే కాకుండా పీఎం జన్మన్ పథకం ద్వారా గిరిజన ప్రాంతంలోని కొండరెడ్లకు రూ 2



లక్షల 39వేల మంజూరు జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో ఈ పథకంలో లబ్ధిదాల గుర్తింపుకు సర్వే జరుగుతుందని డి. ఇ. సువర్ణరాజు తెలిపారు. ఈ సమావేశం లో ఏ. ఇ.వీరబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం లేని ఏర్పాట్లు చేయాలి : ఆర్డీవో మాధవి

**కాట్రేనికోన , ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త ) :**
మహాశివరాత్రి పర్వదినం రోజున విచ్చేసే శివ భక్తులందరికీ అన్ని ముందస్తు ఏర్పాట్లు పటిష్టం చేయా లని ఆర్డీవో కే మాధవి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని కుం డలేశ్వరం గ్రామంలో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లను ఆమె డి.ఎస్.పి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు ఈనెల 26 తేదీ బుధవారం మహాశి వరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తూ మహా శివుని దర్శించుకుంటారని వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం శాంతి భద్రతల పర్యవేక్షణ కొరకు కంట్రోల్ రూమును ఏర్పాటు చేయా లన్నారు. ఘాట్ లో అవసర మైన బోట్స్ తో పాటు గజ ఈతగాళ్ళను, పోలీసు సిబ్బందిని నియ మించి భద్రత చర్యలు బలోపేతం చేయాలన్నారు శివాల యం వద్ద స్నాన ఘట్టం వద్ద శానిటేషన్ పనులు



గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టాలన్నారు త్రాగునీటి సౌకర్యాన్ని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికార్లులు చర్యలు తీసు కోవాలని, మైక్ సిస్టమ్, బారికేడ్స్, సిసి కెమెరాలు, ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసాద్, దేవాలయ కార్య నిర్వహణాధికారి, తాసిల్దార్ పి సునీల్ సిఐ మోహనరావు, సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, విఆ ర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారపూడి రైల్వే స్టేషన్ సమస్యలు పరిష్కరిస్తా : ఎంపీ హరీష్ మధుర్

**మండపేట రూరల్ ,ఫిబ్రవరి 22 ( ప్రభాతవార్త )**
మండపేట మండలం ద్వారపూడి రైల్వే స్టేషన్ సమస్యలను పరిష్కరిస్తానని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మధుర్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం ఆయన మండపేట టిడిపి కార్యాలయం కు శనివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ద్వారపూడి రైల్వే స్టేషన్ సమస్యలను ద్వార పూడి నాయకులను అడిగి తెలుసుకున్నారు . మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యరగతపు బాబ్జి మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. కనీసం బోగి నెంబర్ లు తెలిపే డిస్ ప్లే లు పనిచేయడం లేదన్నారు. మంచినీటి సరఫరా లేదన్నారు. ప్రయాణికులు వేచి వుండే గదులు లేవన్నారు. కాకి నాడ నుండి బయలు దేరే షిరిడీ సాయి ఎక్స్ప్రెస్, ముంబాయి ఎక్స్ప్రెస్, జన్మభూమి, రత్నాచల్ లకు ద్వార పూడి లో హాల్ట్ ఇవ్వాలని కోరారు. మరి కొన్ని ఎక్స్ప్రెస్



రైళ్లు హాల్ట్ ఇవ్వాలని కోరారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వస్త్ర వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం ఉన్నాయని పేర్కొన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రవాణా కొనసాగిస్తున్నారని చెప్పారు. డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ లో వున్న ఏకైక రైల్వే స్టేషన్ అని పేర్కొన్నారు. ప్రయాణికులకు మరింత సౌకర్యంగా కొన్ని రైళ్లను ద్వారపూడి గ్రామ రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని కోరారు. రైల్వే స్టేషన్ రోడ్డు స్టేషన్ ను ఆధునికరించాలని పేర్కొన్నారు. వచ్చే నెలలో రైల్వే మంత్రిని కలిసి తప్పనిసరిగా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అమ్మాయిలూ అతి వద్దు !



**పాతికేళ్ల అమ్మాయి. చక్కటి రంగు, గుండ్రటి ముఖంతో చూడ్డానికి కుందనపు బొమ్మలా ఉంటుంది.** అయినా సరే, మరింత బాగా కనిపించాలని ఏవేవో ప్రయత్నాలు చేస్తుంది. ఎప్పుడూ కొత్త క్రీములు, చికిత్సలు చేయించు కుంటూనే ఉంటుంది. చిన్న మొటిమే కనిపించినా ప్రపంచ ప్రళయమే వచ్చినట్లు హడావుడి చేస్తుంది. ఏం తిన్నా లెక్కలేసు కున్నాకే నోట్లో పెట్టుకుంటుంది శ్రావ్య. పండగో, పబ్బమో వచ్చి... ఒక్కరోజు అమ్మ బలవంతంగా ఏదైనా తినిపిస్తే ఇక, తరవాత నుంచి లావైపోతున్నా అంటూ నెలరోజులైనా కడుపు మాడ్చేసుకుంటుంది. మరో ప్రపంచ మంతా ఫోన్, తరచూ ఫొటోలు తీసు కోవడం, ఎడిటింగ్ చేసి వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతోనే సమయం గడిపేస్తుంది. ఆన్‌లైన్‌లో అపరిచిత స్నేహాలు చేస్తూ... తనని పొగిడుకుంటూ సంతృప్తి పడిపోతుంది. ఎవరైనా కాస్త ఎత్తు తక్కువనో, ఛాయలేదనో అంటే చాలు... గది నుంచి ఇక బయటకి రాదు. ఈ దృశ్యాలు చూస్తుంటే.. మీకూ ఇలాంటివారు మరికొంతమంది గుర్తిస్తున్నారు కదూ! అవును ఇది వీళ్ల సమస్య మాత్రమే కాదు... ఈతరం యువత అందరిదీ సైకియాట్రిస్టులు అంటారు. దీన్నే బ్యూటీ అబ్సెషన్ సిండ్రోమ్గా చెబుతారు. బాడీ స్మార్ఫిక్ డిజార్డర్ అని పిలుస్తారు. అందంగా కనిపించాలన్న తపన ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, అది మితిమీరితేనే సమస్య. ఈ మధ్యకాలంలో యువత శారీరక సౌందర్యం కోసం అతిగా ఆలోచించ డానికి ప్రధానకారణం మాత్రం సోషల్మీడియానే అంటారు నిపుణులు. దీనివల్లే అందానికి ప్రమాణాలు, కొలతలు, స్టైల్ స్టేట్మెంట్లూ అత్యంత వేగంగా మారి పోతున్నాయట. దీనికి తోడు ఈ వేదికల మీద ఫ్యాషన్, సౌందర్య ఉత్పత్తుల వాణిజ్య ప్రచారాలు వారిని తప్పుదోవ పట్టిస్తున్నాయి. దీంతో యువత వాటి వెనుక పరుగులెడుతోంది. ఇలా దీర్ఘకాలం సాగితే మానసిక, శారీరక, ఆర్థిక దుష్ప్రభావాల బారినపడే ప్రమాదం తప్పకపోవచ్చు.. మునుగేయొద్దు...సామాజిక మాధ్యమాలన్నీ వినియోగ దారులకు ఎడిట్ చేసిన ఫొటోలను షేర్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. దీంతో తమలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి రకరకాల ఫిల్టర్లు వాడి తమ ముఖాలకే కాదు... మనసులకూ ముసుగేసు కుంటోంది యువత. మరో విషయం... ఇంటర్నే షనల్ సొసైటీ ఆఫ్ ఈస్థటిక్ ప్లాస్టిక్ సర్జరీ (ఐఎస్ఏపీఎస్) 2023 సర్వే ప్రకారం సోషల్మీడియా ఇన్ఫ్లుయెన్స్ ప్రపంచవ్యాప్తంగా కాస్మెటిక్ సర్జరీలు చేయించుకునే వారు గత మూడేళ్లలో సుమారు పదిహేను శాతం పెరిగారట. తరవాతా దాని ప్రభావం ఎక్కువగానే ఉందట.

బయటపడేదెలా? అందం, తీరైన శరీరాకృతికోసం అతిగా ఆలోచించడం అనేది మొదట చిన్నగా కనిపించినా... దీన్నుంచి త్వరగా బయట పడలేకపోతే మాత్రం మానసికంగానే కాదు... సామాజికంగానూ ఆర్థికంగానూ ఇబ్బందులు పడాల్సి వస్తుందంటారు నిపుణులు. ఎందుకంటే, ఈ మూడు అంశాలు ఒకదానిపై మరొకటి ప్రభావం చూపిస్తాయి. అదెలాగంటారా? తరచూ తమని ఇతరులతో పోల్చుకోవడం, సోషల్మీడియా బ్యూటీ స్టాండర్డ్స్ తగ్గట్లు మనం లేమే అని బాధ ఉండటం □

# వీళ్ల సాహసం అనన్య సామాన్యం

కనుచూపుమేర నీళ్లు, ఉవ్వెత్తున ఎగిసిపడే రాకాసి అలలు, బలంగా వీచే గాలులు.. సాహసమే శ్వాసగా భావించే ఈ ఇద్దరమ్మాయిల్ని ఇవి భయపెట్టలేదు. కొత్త అనుభూతిని, సరికొత్త చరిత్రను లిఖించేందుకు కావాల్సిన ప్రేరణను అందించాయి. అందుకే... పసిఫిక్ మహా సముద్రంలో కనీవినీ ఎరుగని సాహసం చేశారీ ఇద్దరు వనితలు. 'ఐఎన్ఎస్వీ 'తరిణి' సెయిలింగ్ నౌకలో ఏకంగా 40 వేల దూరం ప్రయాణించి 'పాయింట్ నెమో'ను చేరుకున్నారు. అంతరిక్ష నౌకల, ఉపగ్రహాల మరుభూమిగా చెప్పుకొనే ఈ సమయంలో వెళ్లడానికి అంతగా ఎవరూ సాహసించరు. అలాంటి ప్రమాదకరమైన చోటుకు చేరుకొని.. మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారీ అమ్మాయిలు, అందుకే భారత స్త్రీశక్తిని, ఇటు నౌకాదళం శక్తి సామర్థ్యాలను చాటారు. ఆడ, మగ అనే తేడా లేకుండా.. తలచుకుంటే ఎవరికైనా ఏదైనా సాధ్యమే అని నిరూపించిన ఈ ఇద్దరు డేరింగ్ ఆఫీసర్స్ సాహస యాత్ర గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..

**అదో మరుభూమి...** సముద్రంలో ఉద్యోగమంటే ప్రతి రోజూ సవాలే అయినా సరే.. అలాంటి సాహసోపేతమైన ఉద్యోగంలోనే చేరాలనుకున్నారు నేవీ ఆఫీసర్లు మిల్నా. రూప ప్రస్తుతం భారత నావికా దళంలో లెఫ్టినెంట్ కమాండర్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఈ ద్వయం.. తమ వృత్తిలో భాగంగా ఎలాంటి సాహసానికైనా సై అంటుంటారు. మొక్కవోని దీక్ష, చెక్కుచెదరని గుండె ధైర్యంతో సాహస వనితలుగా పేరు తెచ్చుకున్న వీరిద్దరూ.. ఇటీవలే ఓ సాహసం చేసి వార్తల్లోకెక్కాడు. 'పరిక్రమ' మిషన్‌లో భాగంగా భారత నావికా దళం కొంతమంది మహిళల బృందాలను మహా సముద్రాల అన్వేషణకు పంపుతుంది. అలా ఈసారి పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న 'పాయింట్ నెమో'కు వెళ్లాలన్న లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందుకు ఈ ఇద్దరు నేవీ ఆఫీసర్లను ఎంపిక చేసింది. నిజానికి ఇదెంతో ప్రమాదకరమైన ప్రదేశం. అంతగా ఎవరూ వెళ్లేందుకు సాహసించని ఇలాంటి ప్రమాదకరమైన ప్రదేశానికి నేవీ అయితే అడుగడుగునా సవాలుతో కూడిన ప్రయాణమే అయినా... ఈ జర్నీని ఎంతో ఆస్వాదించామంటూ తమ ప్రయాణపు అనుభవాన్ని పంచుకున్నారు.

**మూడు దశలుగా..** నిత్యం తుఫాన్లు, వాయుగుండాలు ఏర్పడే పసిఫిక్ మహా సముద్రంలో ప్రయాణమనగానే ఒకింత థ్రిల్గా ఫీలయ్యాం. ఎందుకంటే ఇలాంటి సాహసాలు చేసినప్పుడే మనమేంటో నిరూపించుకోగలుగుతాం. అందుకే జనావాసాలకు, భూభాగానికి దాదాపు 2,688 చోట్ల దూరంగా ఉన్న పాయింట్ నెమోకు వెళ్లాలని నిర్ణయించు కున్నాం. ఇది చాలా భయంకరమైన ప్రదేశం, అయినా మేము ఈ యాత్రతో ప్రపంచానికి మన నావికా దళం ఏంటో చాటాలనుకున్నాం ప్రమాదం అక్టోబర్ 2న గోవాలో మా ప్రయాణం చూసేందుకు. మూడు దశలుగా అక్కడికి చేరుకోవాలనుకున్న మేము డిసెంబర్ 22న న్యూజిలాండ్ లోని తీరానికి చేరుకున్నాము. ఆ తర్వాత సుమారు 10,371 కిలోమీటర్లు సెయిలింగ్ చేస్తూ ఫాల్క్‌ల్యాండ్ ద్వీపాల్‌లోని పోర్ట్ స్టాన్లీలో అడుగుపెట్టాం. అదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ జనవరి 30న ఉదయం 12:30 గంటలకు పాయింట్ నెమో వద్దకు చేరుకున్నాం. ఆ క్షణం మా ఆనందానికి అవధులేవు. మహిళా శక్తి, భారత నేవీ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటేలా మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాం.. అంటూ తమ యాత్ర విశేషాలను పంచుకున్నారు. మిల్నా, రూప. ఈ అరుదైన సాహసంతో వార్తల్లోకెక్కిన ఈ ఇద్దరు నేవీ అధికారులను ప్రస్తుతం ప్రపంచమంతా కొనియాడుతోంది. భారత నేవీ కూడా వీళ్ల సాహసాలను ప్రశంసించింది. పసిఫిక్ మహా సముద్రంలో.. ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టున్న పాయింట్ నెమో కనిపించిన ఐఎన్ఎస్వీ తరిణి చేరుకుంది. కమాండర్లు రూపం, మిల్నా సముద్రంలోని కల్లోల వాతావరణ పరిస్థితులు, పలు సవాళ్లను దాటి లక్ష్యాన్ని చేరుకున్నాయి. ఇది మన దేశ నావికాదళం ధైర్యసాహసాలకు, స్త్రీశక్తికి ప్రతీక. తమ సాహసయాత్రను విజయవంతంగా పూర్తిచేసిన ఈ ఇద్దరు అధికారులు పాయింట్ నెమో ప్రాంతంలోని నీళ్లను తమ వెంట తీసుకొస్తున్నారు. ఆ నీటిని 'జాతీయ సముద్ర అధ్యయన సంస్థ' పరీక్షి ంచనుంది. ఆ నీళ్లలో ఏమేం లవణాలు ఉన్నాయా? ఆ ప్రాంతంలో జీవిస్తోన్న జలచరలేంటి? వాటి మనుగడ ఎలా సాగుతోంది?.. వంటి విషయాలెన్నో ఈ యాత్ర ఎంతో ఉపయోగపడుతుంది.. అంటూ భారత నావికా దళం ఎక్స్‌లో పట్టింది.







**ఆరో ప్రయత్నంలో..** కలల కొలువు సాధించాలంటే కష్టపడాల్సిందే.. ఓటమి వెక్కిరించినా పట్టు వదలకుండా.. ప్రయత్నించాల్సిందీ అప్పుడే గెలుపు తలుపు తెరుచుకుంటుంది. మిల్నా విషయంలో అచ్చం ఇలానే జరిగింది. త్రివిధ దళాల్లో ఒకటైన నావికా దళంలో చేరాలనుకున్న తనకు ఐదు ప్రయత్నాల్లోనూ నిరాశే మిగిలిందంటోంది డేరింగ్ ఉమన్ మాది కేరళలోని కోజికోడ్ నాన్న దేవదాసన్ సైన్యంలో పని చేసేవారు. ఆయన వార సత్వాన్ని కొనసాగిస్తూ నేనూ, దేశ రక్షణలో భాగమవ్వాలను కున్నా ఐదుసార్లు పరీక్ష రాశాను కానీ అర్హత సాధించలేక పోయా. అయినా సరే వెనకడుగు వేయలేదు. ఆరో ప్రయ త్నంలో మరింత పక్కాగా పరీక్షకు సన్నద్ధమయ్యాను అనుకు న్నట్టే 2014లో నా కలల కొలువైన నేవీలో ఉద్యోగం వచ్చింది. తన డ్రీమ్ జాబ్ సంగతులు పంచుకుంది కేరళ కుట్టి .

**నాన్న ప్రోత్సాహంతో..** పాండిచ్చేరికి చెందిన రూపది కూడా మిల్నాలాంటి కథే. ఈమె తండ్రి భారత వాయు సేనలో ఆఫీసర్‌గా పనిచేసేవారు. ఆయన ప్రోత్సాహంతో తాను కూడా దేశ సేవలో నిమగ్నమవ్వాలనుకుంది. "మాది సముద్రపు ఒడ్డున ఉండే పాండిచ్చేరి. చిన్నప్పుడు తరచూ బీడీలు పడే దాన్ని. అలగిరిస్వామి ఎయిర్‌ఫోర్స్‌లో ఆఫీసర్‌గా, ఆయన్ను ఆ యూనిఫాంలో చూస్తూ నేను పెద్దయ్యాక త్రివిధ దళాల్లోకి వెళ్లాలనుకున్నాను. నాన్న కూడా నన్ను ఇదే దిశగా అక్కడికి తీసుకెళ్లాలని సూచించారు. 2017లో నా ఆసక్తితో కలిసి పనిలో పనిలో పనిగా, నా ఆసక్తికి తోడుగా దొరికిపోయాను బాధాకరం! అంటూ ఎమోషనల్ అవుతోంది డేరింగ్ ఆఫీసర్. □

# తెలుసుకుందాం..



**శిశువుల్లో మోకాలిచిప్పలు** మృదువుగా ఉంటాయి కదా! అవి మృదులాస్థితో తయారై ఉంటాయి. మెత్తగా, ఫ్లెక్సీబుల్గా ఉంటే ఈ మృదులాస్థి వల్లనే... పిల్లలు పాకడం, నడవడం పిల్లలకు నేర్పు కోవడంలో ఇబ్బందులు తలెత్తకుండా 26ఏళ్ళు వచ్చేసరికి అది ఎముకగా మారట. □

# సృజనాత్మకతతో దూసుకుపోతూ..



**మేం ట్రెండ్ ఫాలో అవ్వం... సెట్ చేస్తాం అంటూ ఇప్పటికే చాలా మార్పులు తీసుకొచ్చారు. జెసీజీలు. ఆహారం, ఆరోగ్యం, ఆదాయం, అలవాట్లు, అభిరుచులు ఇలా అన్నింట్లోనూ తమదైన సృజనాత్మకతతో దూసుకు పోతున్నారు.**

పనిచేస్తున్న ప్రదేశాలూ, వేళలూ ఇందుకు అతీతం కాదు. వీటిలో భాగంగానే మరో నయా ట్రెండ్ తెరపైకి వచ్చింది... అదే మైక్రో రిటైర్మెంట్ పని... పొదుపు... విరమణ... ఇది పాతపద్ధతి. దీన్ని అనుసరించి వ్యక్తిగత జీవితానికి దూరమవ్వలేం అంటున్నారు వీళ్ల విరామాలు తీసుకునే వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను కోరుకుంటున్నారు. అంటే.. సంప్రదాయ పని విధానంలో 60 ఏళ్లకు రిటైర్మెంట్ వస్తోంది అప్పుడు విరామం తీసుకుని చేసేదేముంది. మేం మధ్యలో, మాకు ఇష్టమైనప్పుడు తీసుకుంటాం అంటున్నారు. అదికూడా పక్కా ప్రణాళికతో ఉదాహరణకు... ఒక ఐదేళ్ల ఉద్యోగం చేసి, కొంత ఉంటే పొదుపు చేస్తారు. తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటారన్న మాట. ప్రపంచాన్ని చుట్టి రావడానికి, నైపుణ్యాలను సానడానికీ, ముఖ్యంగా కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి ఈ సమయాన్ని వినియో గించుకుంటారట. ఫలానా సమయం వరకు ఈ విరామం అన్నదీ లేదు. నెల, సంవత్సరం... ఉండవచ్చట. తర్వాత, పాత లేదా వారికి నచ్చిన రంగంలో ఉద్యోగంలో చేరిపోతారట. దీనివల్ల మానసిక, శారీరక సమస్యలు తగ్గుతాయి అంటున్నారు. □

# చేప, రొయ్యల రుచులు

చేపలు, రొయ్యలు సమృద్ధిగా దొరుకుతున్నాయి. ఊరకనే ఉంటామా? ఈ నాన్‌వెజ్ రుచులని ఓ పట్టు పట్టేద్దాం.

## ఫిష్ బిర్యానీ



**కావాల్సినవి :** వైట్ పాంప్లెట్-కేజీ, ఉల్లిపాయలు-అరకేజీ, పచ్చిమిర్చి-50గ్రా, అల్లం, వెలుల్లి పేస్ట్-50గ్రా. నిమ్మకాయలు-2, కొత్తిమీర తరుగు-కప్పు, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, బియ్యం-కేజీ, నెయ్యి-4 చెంచాలు, నూనె-అరకప్పు, టొమాటో-అరకిలో, పసుపు-అర చెంచా, జీడిపప్పులు-10, ఎండు ద్రాక్షలు-2 చెంచాలు, నీళ్లు-బియ్యానికి తగ్గట్టు, యాలకులు-3, లవంగాలు-3, దాల్చినచెక్క-చిన్నది, గరంమసాలా-అరచెంచా.

**తయారీ :** బాణలిలో అరకప్పు నూనె వేసి వేడయ్యాక జీడిపప్పు, కిస్మిస్‌లను వేయించి పక్కన పెట్టాలి. అదే నూనెలో రెండు ఉల్లిపాయల్ని సన్నగా తరిగి ఎర్రగా వేయించి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో చేప ముకనకల్ని చేయించి అవీ పక్కన పెట్టాలి. మిగిలిన ఉల్లిపాయల్ని బ్లెండర్లో మెత్తగా రుబ్బాలి. అడుగు మందంగా ఉండే పాత్రలో నూనె వేసి. ఉల్లిపాయ పేస్ట్‌ని బాగా వేయించాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి మరో 3 నిమిషాలు వేపాక పచ్చిమర్చి టొమాటో ముక్కలు, పెరుగు ఉప్పు, పసుపు వేసి బాగా కలిపి నీరు ఆవిరయ్యే వరకు ఉడికించాలి. దానిలో వేయించి పెట్టుకున్న చేపముక్కలు, కొత్తమీర, నిమ్మకాయ రసం వేసి నెమ్మదిగా కలపాలి. వేరొక గిన్నెలో 2 చెంచాల నెయ్యి వేసి.. దాంట్లో యాలకులు, దాల్చినచెక్క వేసి వేయించాలి. కడిగిన బియ్యాన్ని ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నె తీసుకుని..ముందు ఒక పొన ఉడికించిన అన్నాన్ని వేయాలి. తర్వాత తయారు చేసి పెట్టుకునన చేపముక్కలు, కొనినన వేయించిన ఉల్లి పాయలు, జీడిపప్పు, ఎండుద్రాక్షలు మళ్లీ అన్నం వేసుకుని పైనుంచి కొత్తిమీర, కొద్దిగా రోజ్ వాటర్, 2 చెంచాల నెయ్యి వేసుకొని పాత్రకు మూతపెట్టి 30 నిమిషాలు సన్న సెగ మీద బిర్యానీ దమ్‌లో ఉంచాలి. అంతే వేడి వేడి ఫిష్ బిర్యానీ సిద్ధం.

## రొయ్యల మసాలా ఫ్రై ..



**కావాల్సినవి :** శుభ్రం చేసి రోయ్యలు-250 గ్రా, పసుపు-పావు చెంచా, ఉల్లిపాయ పేస్ట్ కోసం: ఉల్లి పాయలు- 2, పచ్చి మిర్చి-4, అల్లం-అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు -8 మసాలా కోసం: నూనె-పావుకప్పు, కరివేపాకు-రెండు రెబ్బలు, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచా, జీలకర్రపొడి-చెంచా, ఉప్పు-తగినంత, తరంమసాలా- అరచెంచా.

**తయారీ :** శుభ్రం చేసిన రొయ్యల్లో ఉప్పు, పసుపు వేసి అరగంట పక్కన పెట్టేయాలి. ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిని మిక్సీలో మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. ఒక పాన్ తీసుకుని కొద్దిగా నూనె పోసి.. రొయ్యలని నీరు పోయేంత వరకూ సగం ఉడకనిచ్చి పక్కన పెట్టుకోవాలి. ఈసారి పాన్‌లో కొద్దిగా ఎక్కువ నూనె పోసి కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి, నూనె పైకి తేలే వరకు సన్న సెగ మీద వేయించాలి. తర్వాత కారం, ధనియాలపొడి, జీలకర్ర పొడి, ఉప్పు, అవసరమైన నీళ్లు పోసి ఉడికించుకోవాలి. ఈ గ్రేవీలో వేయించిన రొయ్యలను వేసి చికనకబడనివ్వాలి., చివరిగా గరంమసాలా, కొత్తిమీరతో గార్నిష్ చేసుకుంటే మసాలా ఫ్రై సిద్ధం.

## బోన్లెస్ ఫిష్ ఫ్రై ..



**కావాల్సినవి :** బోన్లెస్ చేపి-400 గ్రా, నిమ్మరసం-చెంచా, అల్లం వెల్లుల్లి పేస్ట్ - చెంచా, కొత్తిమీర పొడి- ముప్పావు చెంచా, గరం మసాలా-అరచెంచా, కారం-చెంచా, పసుపు- అరచెంచా, సెనగపిండి-నాలుగు చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, నీళ్లు-నాలుగు చెంచాలు, నూనె- వేయించడానికి సరిపడ.

**తయారీ :** నూనె తప్పించి చేపముక్కలకి తక్కిన పదార్థాలని బాగా పట్టించి ఓ గంట నానబెట్టాలి. మూకుడులో నూనె పోసుకొని వేడయ్యాక నూనెలో చేపముక్కలు వేసి సననసమంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి తీసుకోవాలి. చేప ముక్కలు పుదీనా చట్నీ లేదా టొమాటో చట్నీతో చాలా రుచిగా ఉంటుంది.

## ఎండు రొయ్యలు, టొమాటో పచ్చడి..



**కావాల్సినవి :** ఎండు రొయ్య పొట్టు-కప్పు, వెల్లులి-పది, టొమాటోలు-పావుకిలో, ఉల్లిపాయ ముక్కలు-కప్పు, పచ్చిమిర్చి-నాలుగు, ఎండు మిర్చి-5, ఆవాలు- చెంచా, మినపప్పు-చెంచా, పసుపు-పావుచెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, ఉప్పు-రుచికి సరిపడ, కరివేపాకు-రెండు రెబ్బలు, నూనె-ముప్పావుకప్పు.

**తయారీ** : రొయ్య పొట్టుని మూకుడులో వేసి మీడియం ఫ్లేమ్ మీద కలుపుతూ 2-3 నిమిషాలు సెగ తగిలేలా వేపితే రొయ్యకి ఉండే సన్నని పొట్టు ఊడుతుంది. ఆ రొయ్యలని జల్లెడలో వేసి నీళ్ళు పోసి కడగాలి. వెల్లుల్లిని దంచుకోవాలి. కడిగిన రొయ్యల్లో నూనె, ఉప్పు, దంచిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. రొయ్యలు పాన్‌లో వేసి పొయ్యి మీద పెట్టి 3-4 నిమిషాలు కలువుతూ వేపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనెపోసి అందులో టొమాటోలు వేసి మూతపెట్టి సన్నమంట మీద మధ్యమధ్యన కలుపుతూ మగ్గించుకోవాలి. అందులో మిగిలిన నూనె వేసి వేడెక్కాక ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి వేసి ఆ తాలింపులో.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి మెత్తగా మగ్గనివ్వాలి. ఉప్పు, ధనియాలపొడి, కారం, టొమాటో గుజ్జు వేసి నూనె పైకి తేలేదాక మూతపెట్టి మీడియం ఫ్లేమ్ మీద మగ్గనివ్వాలి. నూనె పైకి తేలాక వేపిన రొయ్య పొట్టు వేసి బాగా కలిపి మూత పెట్టుకోవాలి. నూనెపైకి తేలితే పచ్చడి సిద్ధం. ఇది కనీసం వారం రోజులు నిల్వ ఉంటుంది.

## చేపల పులుసు ...




**కావాల్సినవి :** చేప మసాలా కోసం: ధనియాలు-చెంచా, ఎండుమిర్చి-10, మెంతులు-అరచెంచా, వెల్లుల్లి-10, పులుసు కోసం : చేప ముక్కలు (కొరమీను)-500గ్రా, నూనె-అరకప్పు కరివేపాకు-రెండు రెబ్బలు, ఉల్లి పాయలు-2, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, కారం-కెంచా, ధనియాల పొడి-చెంచా, టొమాటో ముక్కలు- పావుకప్పు, నీళ్లు-అర లీటర్, చింతపండు రసం-200 ఎం.ఎల్ కొత్తిమీర చిన్న కట్ట

**తయారీ :** మసాలా పొడి కోసం... సన్న సెగ మీద పదార్థాలని సువాసన వచ్చేదాకా వేపి మెత్తగా పొడి చేసుకోవాలి. మిక్సీలో ఉల్లిపాయ, టొమాటో ముక్కలు, పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. మూకుడులో నూనె వేసైఇ అందులో కరివేపాకు, ఉల్లిపాయ పేస్ట్ వేసి బంగారు రంగు వచ్చేంతవరకూ వేపాలి. ఉప్పు, అల్లం వెల్లులి ముదనద కూడా వేసి వేపాలి. తర్వాత పసుపు, ధనియాలపొడి, కారం కూడా వేసి వేగాక.. చింతపండు రసం, నీళ్లుపోసి మరగనివ్వాలి. అందులో చేప ముకనకల్ని సరినద సన్నని సెగ మీద నూనె పైకి తేలేదాకా మరగనివ్వాలి. 10 నిమిషాలకి పులుసైఉ చిక్కబడి నూనె తేలుతుంది. అప్పుడు కొత్తిమీర, మసాలా పొడి వేసి ముక్క చెదఉరకుండా మరో 5 నిమిషాలు మరిగిస్తే చేపల పులుసు తయార్. □

అంతర్వాణి

# శ్రమల్లోనే సువార్త వ్యాపిస్తుంది..



'లోకములో మీకు శ్రమ కలుగును, అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను' (16:33). 'ఆయన (యేసు) శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు..' (అపొ 1:3). ఈలోకంలో మనకు శ్రమలు ఉన్నాయి అని యేసుక్రీస్తు తాను భూమిమీద జీవించిన సమయంలోనే మనల్ని హెచ్చరించాడు. అంతేకాదు, ఆయన ఆ హింసగుండా పయనించి, చివరికి మరణించాడు. ఇదంతా ఎందుకంటే ఇటీవల కాలంలో మనదేశంలో క్రైస్తవులపై దాడులు, హింసలు అధికం అవుతున్నాయి. రానున్న దినాల్లో ఇంకా ఇంకా దాడులు జరగవచ్చు. ఇప్పటికే చాలారాష్ట్రాల్లో 'మతవ్యతిరేక' చట్టాలు అమల్లో వున్నాయి. బలవంతపు మతమార్పిడిలకు పాల్పడుతున్నారని, క్రైస్తవులను హింసించే సంఘాలు, సంస్థలు పెరిగిపోతున్నాయి. దీనికి సోషల్‌మీడియా కూడా వారికి తోడైంది. ప్రత్యేకంగా ఉత్తర భారతదేశంలో ఈ హింసలు పెరిగి పోతున్నాయి. మణిపూర్ చక్కటి ఉదాహరణ. అయినా మనం దాడికి ప్రతిదాడులకు పూనుకోనుండా, వారి గురించి మౌనంగా ప్రార్థించాలి. యేసుక్రీస్తు మరణించిన తర్వాత అపొస్తలులు కూడా సువార్తను ప్రకటించినప్పుడు వారు మనకంటే అధికంగా హింసించబడ్డారు. అనేకులు ప్రభువు నామం నిమిత్తం హతసాక్షులుగా మారారు. రోమాచక్రవర్తులు 'యేసుక్రీస్తు' నామాన్ని ప్రకటించకూడదని నిబంధనలు తీసుకొచ్చారు. అయినా ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ్యం విస్తరించకుండా ఆగిపోలేదు. హింసలు పెరిగేకొద్దీ ఈ సత్యసువార్త వ్యాపిస్తూనే ఉంటుంది. దీన్ని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదు. కొంతవరకే బెదిరించగలరు. చట్టాల వల్ల జైల్లో పెట్టగలరు. లేదా హతమార్చవచ్చు. దేవుడి కోసం శ్రమలు అనుభవించి, మరణించడం ధన్యకరమని మనం భావించాలి. దేశక్షేమం కోసం మనం నిరంతరం ప్రార్థిస్తూనే ఉండాలి. ఎలాంటి ఉద్యమాలకు మనం పాల్పడకూడదు. దేవుడే తగిన సమయంలో మనకు సాయం చేస్తాడు. ఆయన సాయం కోసం మనం విశ్వాసంతో నిరీక్షిస్తూ, విశ్వాసయాత్రలో బలంగా ముందుకు సాగిపోదాం..

-పి.వాణిపుష్ప

## చెలి చిట్కా



ముఖంపై మొటిమలా? శుభ్రమైన ముఖానికి తాజా కొబ్బరి నీటిని పూసి, కొద్ది సేపు వదిలేయండి. అరిన తర్వాత చల్లని నీటితో కడిగేస్తే సరి. వీటి ల్లోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్ష ణాలు మొటిమలను దూరం చేస్తాయి. □

# 'భైరవం' థీమ్ సాంగ్ లాంచ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో భైరవం మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు, పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భైరవం థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 26 రానున్న మహా శివ రాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈపాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్పశక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, శివుని ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. అతని ఎక్స్‌ప్రెషన్స్, మూమెంట్స్ డివైన్ ఎనర్జీని అందించాయి. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. క్యారెక్టర్‌ఇంటెన్స్ పవర్ అద్భుతంగా వుంది. ఒక ఆలయం ముందు చిత్రీకరించబడిన విజువల్స్ అద్భుతంగా వున్నాయి. పాటకు ఆధ్యాత్మికతని జోడిస్తాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట భైరవం పై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రంలో నారా రోహిత్, మనోజ్ మంచు, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ హరి కె వేదాంతం, ఎడిటింగ్ చోటా కె ప్రసాద్. ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. భైరవం సమ్మర్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్, సమర్పణ: డాక్టర్ జయంతి లాల్ గడ (పెన్ స్టూడియోస్) సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి.



# 'మజాకా' నుంచి సొమ్మసిల్లి పోతున్నావే సాంగ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ మజాకా, త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది. టీజర్, విడుదలైన పాటలు ఇప్పటికే అంచనాలను రేకెత్తించాయి, ప్రేక్షకులను అలరించే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతున్నాయని ప్రామిస్ చేశాయి. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌లపై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సల్ నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫోక్ సాంగ్ సొమ్మసిల్లి పోతున్నావే రిలీజ్ చేశారు. ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా తొలిసారిగా ప్రజాదరణ పొందిన సొమ్మసిల్లి పోతున్నావే ఇప్పుడు న్యూ జనరేషన్ శ్రోతలను అలరించడానికి రీఇన్వెంట్ చేశారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని సాధించిన ఈ జానపద పాటకు కొత్త ట్విస్ట్ ఇస్తూ హై ఎనర్జీ చార్మ్‌ని తిరిగి పరిచయం చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్, మోడరన్ బీట్‌లను సాంప్రదాయ జానపద సౌండ్స్ బ్లెండ్ చేసి, ప్రేక్షకులను అలరిస్తుంది. పవర్ ఫుల్ రీమిక్స్ ఎనర్జీని పెంచుతుంది, ప్రతి ఒక్కరినీ కదిలించేలా వైరల్ సాంగ్‌గా మారింది. రాము రాథోడ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాట సాహిత్యం రస్టిక్ పదాలతో ఆకట్టుకుంది. రేవంత్ హై ఎనర్జీ వోకల్స్ పాటను మరింత ఎక్సయిటింగ్‌గా మార్చాయి. సాంగ్ అందరూ పాడుకునే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. సందీప్ కిషన్, రీతు వర్మ సాంప్రదాయ దుస్తులలో అద్భుతంగా కనిపించారు. విజువల్స్ కలర్ ఫుల్‌గా వున్నాయి. మోయిన్ మాస్టర్ కొరియోగ్రఫీతో, డైనమిక్ డ్యాన్స్ మూవ్‌లు పాటకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యాయి. ఈ సెన్సేషనల్ ఫోక్ సాంగ్ ఈ సంవత్సరం అత్యుత్తమ పాటగా నిలుస్తుంది. త్రినాధ రావు నక్కినతో సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ అందించగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్షన్ వహిస్తుండగా, పృధ్వీ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 26న మజాకా థియేటర్లలోకి రానుంది. తారాగణం: సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, బ్యానర్లు: ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాతలు: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా.



# మార్చి 14న 'కోర్ట్'

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ కోర్ట్. స్టేట్ వర్సెస్ ఎ నోబడీ ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్‌మీట్‌కి మూవీ ప్రెజంటర్ నేచరల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. ప్రెస్ మీట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, వీళ్ళందరితో కోర్టు సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి.(నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్‌గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్ లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి అన్నారు.




# అనిల్ రావిపూడికి 'విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డు'

విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను అన్నారు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. శ్రుతిలయ సీల్ వెల్ కార్పొరేషన్ కళాకారుల ఐక్యవేదిక సమక్షంలో ప్రముఖ నటీమణి, దర్శకురాలు విజయ నిర్మల జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకులు జంధ్యాల 75 సం.ల వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణతో పాటు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ 2025ని బహుకరించారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికె సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హీరో మంచు విష్ణు, శివబాలాజీ, పవిత్ర లోకేష్, జంధ్యాల అన్నపూర్ణ, శ్రీలక్ష్మీ, ప్రదీప్, సాయినాథ్‌తో పాటు అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొనారు. విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ గ్రహీత డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, సభకు నమస్కారం. జంధ్యాల గారి పుస్తక ఆవిష్కరణలో పాల్గోవడం చాలా ఆనందంగా వుంది. అలాగే నేను విజయకృష్ణా సిల్వర్ క్రౌన్ అవార్డ్ తీసుకోవడం చాలా సంతోషంగా వుంది. కృష్ణ రియల్ సూపర్ స్టార్. విజయ నిర్మల ఆడపులి. అత్యధిక సినిమాలు తీసిన మహిళా దర్శకురాలిగా రికార్డ్ సృష్టించారు. వారి పేరు మీద ఈ అవార్డ్‌ని తీసుకోవడం గర్వంగా ఫీలౌతున్నాను. ఇలాంటి అవార్డ్ నాకు అందించిన నరేష్ ధన్యవాదాలు. నరేష్ గ్రేట్ సన్, వారి అమ్మ పేరు మీద ఈ అవార్డ్‌ని కొనసాగించడం చాలా ఆనందంగా వుంది. జంధ్యాలకి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయన సినిమాలు చూస్తూ కామెడీ టైమింగ్ నేర్చుకున్నాను. ఈ రోజు నేను కామెడీ పండిస్తున్నానంటే ఆ క్రెడిట్ జంధ్యాలకి దక్కుతుంది. ఇంకా పీక్స్ రాలేదని భావిస్తున్న తరుణంలో 2025 లో సంక్రాంతి వస్తున్నాం లాంటి ఓ హాస్య ప్రధానమైన సినిమాతోదేవుడు ఓ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. నరేష్ గ్రేట్ పర్సన్. ఆయనతో సంక్రాంతికి వస్తున్నాంసినిమా చేయడం ఆనందంగా వుంది. అందరికీ థాంక్ యూఅన్నారు. నవరసరాయ డాక్టర్ నరేష్ వికే మాట్లాడుతూ, సభకు నమస్కారం. ఒక ఆలయానికి ద్వజ స్థంభం వుంటుంది. అది సూపర్ స్టార్ కృష్ణ. ఆయన నా జీవితానికి దేవుడు. నాకు ఇద్దరు గురువులు.. అమ్మ విజయ నిర్మల, జంధ్యాల. లవ్ స్టోరీ రైట్స్ తీసుకొని నాతో సినిమా చేయాలని అమ్మ, కృష్ణ భావిస్తుంటే.. జంధ్యాల గారు నరేష్‌ని నాకు ఇవ్వండని అడిగితే వాళ్ళ సినిమాని పక్కన పెట్టి నన్ను జంధ్యాల గారి చేతిలో పెట్టారు.




## అమైరా దస్తూర్ నయా లుక్



# 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్

తెలుగు సినిమాపై, ఆ మాటకొస్తే భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేసిన హీరో మెగాస్టార్ చిరంజీవి. చిత్రసీమలోకి రావడానికి ఎంతో మందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారు. అటువంటి స్ఫూర్తిప్రదాత చేతుల మీదుగా మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ సెకండ్ ఎడిషన్ లాంచ్ జరిగింది. ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్ల అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ పేరుతో సీనియర్‌జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. డిసెంబర్ 18న ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవిపాడి మరిన్ని సంకల్పించాలి అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణ మూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్‌లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు.



# 'నారి' ట్రైలర్ సూపర్

ఆమని, వికాస్ వశిష్ఠ, మోనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్ తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ, మహిళల గురించి ఒక మంచి కథతో "నారి" సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఆమని మావి చిగురు, శుభలగ్నం లాంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు గుర్తుండిపోయారు. అలాగే మా సంస్థలో ఎంసీఏ, శ్రీనివాస కల్యాణం మూవీస్‌లో నటించారు. "నారి" సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలని ఈ టీమ్‌కు సజెస్ట్ చేస్తున్నా. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. నటి ఆమని మాట్లాడుతూ, మా"నారి" సినిమా ట్రైలర్ దిల్ రాజు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వాళ్ల బ్యానర్‌లో నేను శ్రీనివాస కల్యాణం, ఎంసీఏ మూవీస్ చేశాను. అప్పటి నుంచి బిజీగానే ఉంటున్నాను. వారి బ్యానర్‌లో మరిన్ని మూవీస్ చేయాలని అనుకుంటున్నా. "నారి" సినిమా మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి రూపొందించారు. ఈ మూవీలో ఇంతమంచి రోల్ చేసే అవకాశం ఇచ్చిన సూర్యకి థ్యాంక్స్. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది. మహిళ జీవితంలో పుట్టినప్పటి నుంచి అన్నీ కష్టాలే. అది అర్థం చేసుకున్న వాళ్లు కొద్దిమందే ఉంటారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తుందీ మూవీ. నేను ఈ క్యారెక్టర్‌లో ఎంతో ఇన్వాల్వ్ అయి నటించాను. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న రిలీజ్ అవుతున్న మా "నారి" సినిమాను మీరంతా థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ, మా "నారి" సినిమా ట్రైలర్ రిలీజ్ కోసం అతిథిగా వచ్చిన ప్రొడ్యూసర్ దిల్ రాజుకి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా, టీమ్ తీసుకుని మా ఈవెంట్‌కు రావడం సంతోషంగా ఉంది. మహిళలకు రక్షణ కావాలి, మహిళల్ని గౌరవించాలి అనే కాన్సెప్ట్‌తో "నారి" సినిమాను రూపొందించాను.




# 'లెవెన్' నుంచి సాంగ్ రిలీజ్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్‌లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్ చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. సమ్మర్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం - లోకేశ్ అజ్ల్స్ బ్యానర్ - ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాత - అజ్మల్ ఖాన్ అండ్ రేయా హరి, సంగీతం - డి.ఇమ్మాన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ప్రభు సాలమన్, సహ నిర్మాత - గోపాలకృష్ణ.ఎం డీవోపీ - కార్తీక్ అశోక్ ఎడిటర్ - శ్రీకాంత్.ఎన్.బి ఆర్ట్ డైరెక్టర్ - పి.ఎల్. సుబెంథర్.



# పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్'

యంగ్ స్టార్ సూపర్ హీరో తేజ సజ్జా దేశంలో సూపర్ హీరో స్టయిల్ రీడిఫైన్ లక్ష్యంతో ఉన్నారు. హనుమాన్ సినిమా పాన్ ఇండియా అఖండ విజయంతో దూసుకుపోతున్న తేజ, తన నెక్స్ట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో మరోసారి అందరినీ అలరించబోతున్నారు. ఈ పాన్‌ఇండియా యాక్షన్‌అడ్వెంచర్ చిత్రంలో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రను పోషిస్తున్నాడు, ఈ పాత్ర సూపర్ హీరో స్టయిల్‌లో ఎక్సయిటింగ్, డైనమిక్‌గా వుండబోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రక్షా బంధన్, స్వాతంత్ర్య దినోత్సవ సెలవులు దగ్గరగా వస్తున్నందున మిరాయ్ ఫెస్టివల్ స్పిరిట్‌ని కేపిటలైజ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో, తేజ సజ్జా మంచు పర్వత శిఖరాల మధ్య నిలబడి, ఒక కర్రను పట్టుకుని, ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ ఒక్క పోస్టర్‌లోనే సినిమా గ్రాండియర్ స్పష్టంగా కనిపిస్తుంది. మిరాయ్‌లో అద్భుతమైన తారాగణం వుంది, రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్ర మెమరబుల్‌గా వుండబోతోంది. తేజ సజ్జా సరసన రితికా నాయక్ కథానాయికగా నటించింది. తేజ సజ్జా అంకితభావం, కృషి ఈ చిత్రం ప్రోమోలలో స్పష్టంగా కనిపిస్తాయి. సూపర్ యోధ పాత్రకు ప్రాణం పోసేందుకు తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రంగా మలుస్తున్నారు. స్క్రీన్‌పై పూర్తిగా కొత్త ప్రపంచాన్ని సృష్టించారని ప్రమోషనల్ మెటీరియల్‌లో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీని అందించడంతో పాటు డైలాగ్స్ రాస్తున్న మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే రాశారు. గౌరహరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ శ్రీ నాగేంద్ర తంగాల, సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల. సుజిత్ కుమార్ కొల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, సాంకేతిక సిబ్బంది:, దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్ అండ్ కృతి ప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



## గుండ్ల సింగారం సలీమాను ఆదుకోవాలి

### సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22:** కాలిన గాయాలతో లేవలేని స్థితిలో మంచానికే పరిమితమైన సలీమాను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తక్షణమే ఆమెకు తగిన వైద్య సహాయం అందించడంతో పాటు దివ్యాంగుల పింఛను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇవ్వాలని సీఎం అధికారులకు సూచించారు. వంట చేసు కుని తినే పరిస్థితి లేకపోవడంతో ఆమెకు భోజనం సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన సలీమా దీనస్థితిపైన ఓ పత్రికలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. కాలిన గాయాల కారణంగా సలీమా నరాలు దెబ్బతినడంతో ఆమె మంచానికే పరిమితమయ్యారు. దీంతో సలీమా పదేళ్ల కుమార్తె రిజ్వాన తల్లికి సపర్యలు చేస్తోంది. ఒక వైపు తల్లి బాధ్యతలు చూసుకుంటూనే బడికి వెళ్లి చదువుకోవడం విశేషం.




దేవనార్ అంధుల పాఠశాలలో దాతలను సత్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## దివ్యాంగులు సమున్నతంగా ఎదగాలి

### దేవనార్ అంధుల పాఠశాల వార్షికోత్సవాల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** దివ్యాంగులు మరెంతో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత చదువులు చదివి సమాజానికి ప్రయోజనకరంగా మారాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శనివారం బేగంపేట దేవనార్ అంధుల పాఠశాల 33వ వార్షికోత్సవాల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అంధ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఎన్నో యేళ్లుగా దేవనార్ పాఠశాల ఎదుగుదలలో భాగస్వాములైన దాతలను ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా సన్మానిం చారు. ముందుగా దేవనార్ విద్యార్థులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఆహూ తులను రంజింపజేసాయి. ముందుగా దేవనార్ అంధుల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ సాయిబాబాగౌడ్, సహవ్యవస్థాపకుడు జ్యోతిగౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మద్దతు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తున్నట్టు సిపిఐ ప్రకటించింది. ఆ నియోజవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నరేందర్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులైన ఓటర్లకు సిపిఐ విజ్ఞప్తి చేసింది. తమకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి మేరకు.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ రాసిన లేఖపై నిర్ణయం తీసుకున్నట్టు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెఇపారు. కాంగ్రెస్ పార్టీతో ఉన్న స్నేహ ధర్మం ప్రకారం సానుకూలంగా స్పందిస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగం కల్పించిన సమైక్య స్ఫూర్తిని కేంద్రంలోని బీజేపీ విఘాతం కలిగిస్తుందన్నారు. 12 యేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి.. రాష్ట్రం నుండి చెల్లించిన పన్నుల్లో న్యాయబద్ధంగా రావలసిన వాటానే ఇచ్చిందే తప్ప.. తెలంగాణకు అదనంగా చేసిందేమీ లేదన్నారు.



## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు లక్ష్యం

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**రామగిరి, ప్రభాతవార్త:** సబ్బండ వర్గల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు అన్నారు.పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని సెంటినరీకాలనీ ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు,ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి పరిజ్ఞానంతో ఉన్న ఆల్ఫోర్స్ కళాశాలల కరస్పాండెంట్ అధికారులు, కార్మికులు బారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. గత టీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో డిఎస్సీ, గ్రూప్1 పోస్టులు ఉసేత్తలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన సంవత్సరంలోనే న్యాయపరమైన చిక్కులను పూర్తి చేస్తు 56వెల ఉద్యోగాల ఖాళీల భర్తీ చేశామన్నారు. ముఖ్యంగా సింగరేణిలో చాల సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న క్లారికల్ ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్లు అప్పులు అదనంగా వాటికిసంబందించిన సంవత్సరానికి వడ్డీ రూ.67వెల కొట్లు చెల్లింపు చేపడుతున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

### దేశంలో తెలంగాణ పోలీస్‌కు మంచి పేరుంది

### ప్రతి పౌరుడు సురక్షితంగా జీవించేందుకు భద్రత పెరగాలి

### పోలీసు ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22:** రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోంశాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది, నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. సిఎస్ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్,ఎక్స్ సర్వీస్‌మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాలపై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీజీ అభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.



శనివారం సచివాలయంలో హోంశాఖ ప్రీబడ్జెట్ సమా వేశాల్లో పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

## కాంగ్రెస్‌లో ఉంటూ విపక్ష నేతలతో చీకటి సమావేశాలు

### అభివృద్ధి పనులను అడ్డుకోవడం హాస్యాస్పదం

### నాయకుల తీరు మారాలి : వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో 40 యేళ్ల రాజకీయ చరిత్ర కలిగిన కొందరు సీనియర్ నాయకుల తీరు మార్చుకుని వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని, కడుపులో కత్తెర్లు.. నోట్లో చక్కెర్లు అన్న చందంగా ఉండకూడదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజలు నిర్వహించారన్నారు. 18 కోట్ల రూపాయల పనులకు వారు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్‌లో నూతన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం జాతీయ రహదారి బుర్రవాగు స్టేజి నుంచి మోజెర్ల గ్రామానికి రహదారిపై వంతెనల నిర్మాణాలకు వారు భూమి పూజ చేశారు. అనంతరం పెద్దమందడి మండలానికి మంజూరైన పదివేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థం గల గోడ నిర్మాణాలకు వారు శంకుస్థాపన భూమి పూజలు నిర్వహించారు. పెబ్బేరు మండల కేంద్రంలో గోదాం నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. బుద్ధారం గండి పుల్కా పహాడ్ గ్రామ శివారులో నూతనంగా నిర్మించే గోపాల్‌పేట, రేవల్లి ,ఏదుల మండలాలకు సంబంధించిన నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రతిపక్ష నాయకులతో చీకటి సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఈ చీకటి సమావేశాల అంతరార్థం ఏమిటో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సీనియర్ మంత్రి నీతి నిజా యితీకి మారుపేరైన తుమ్మల నియోజకవర్గానికి రావడం కొంతమందికి ఇష్టం లేకనే ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## నేడు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్

### 1.69 లక్షల దరఖాస్తులు

### విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో అడ్మిషన్లతోపాటు.. 6 నుంచి 9వ తరగతిలో మిగిలిన సీట్లలో ప్రవేశాల కోసం నేడు(ఆదివారం) రాష్ట్రంలో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. నేడు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం మొత్తం 1,69,171 దరఖాస్తులు వచ్చాయి. 643 ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలు ఉన్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా 15వేల దరఖాస్తులు వచ్చినట్టు మంత్రి తెలిపారు. వాటిలో 5వ తరగతిలో 51,880 సీట్లు ఉండగా 89,246 మంది విద్యార్థులు, 6 వ తరగతిలో 2271 సీట్లు ఉండగా 20088 మంది, 7వ తరగతిలో 1034 సీట్లు ఉండగా 19108 మంది, 8వ తరగతిలో 1006 సీట్లు ఉండగా 15746 మంది, 9 వ తరగతిలో 1150 సీటు ఉండగా 11983 మంది దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. కార్పోరేట్ పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలు, సిబ్బంది ఉన్నందున గురుకులాల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, అన్నీ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రవేశపరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఎంట్రన్స్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్తూ శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరిగే గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను విద్యార్థులంతా ప్రశాంత వాతావరణంలో రాయాలని.. అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరం కూలడంతో కరవు

### కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కమీషన్లకు కక్కుర్తి పడి, కచరా కరువు తెచ్చారని కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో శనివారం మీడియాతో మాట్లడుతూ రాష్ట్రంలో నలభై ఏడు వేల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలడం వల్లనకరువు వచ్చిందని ఆయన దుయ్యబట్టారు. పది సంవత్సరాలు కృష్ణా పరీవాహక ప్రాజెక్టులను పెండింగ్ పెట్టినారని ఆరోపించారు. రాయలసీమ రాగిసంకటి నాటుకోడి పులుసు తిని నీటి వాటాలను కొల్లగొట్టిన దొంగలు మిగిల్చిన కరువు అంటూ ఆయన కెటిఆర్ కరువు విమర్శలను తిప్పకొట్టారు. మీరు కట్టిన ప్రాజెక్టులతో మీ కుటుం బం జేబులు మాత్రమే నిండాయని ఆయన అన్నారు. తెలంగాణలో చెరువులు నిండలేదని తెలిపారు.

## ప్రశ్నించే గొంతుకు ప్రాధాన్యత ఇవ్వండి

### కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో నమ్మకం పోయింది

### 317 జిఒ ప్రకారం న్యాయం జరగలేదు : డికె అరుణ



శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ఉపాధ్య క్షురాలు డికె అరుణ

**హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన మీడియాలో సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ అభ్యర్థి సరోత్తంరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ సర్కారు పనితీరుపై డికె. అరుణ సెటైర్లు వేశారు. రేవంత్ పాలనకు.. మోడీ పాలనకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని అన్నారు. ప్రజల్లో మీమీద, మీ పాలనపై ఎంత నమ్మకం, విశ్వాసం ఉందో తెలుసుకో అన్నారు. 2047 కల్లా భారత్‌ను ఆర్థికంగా తొలి స్థానంలో నిలిపేందుకు మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. మోడీ పాలనపై విశ్వాసంతోనే మూడోసారి ప్రజలు ఆయనను ప్రధానిగా గెలిపించారన్నారు. రాష్ట్రంలోని మూడు స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు గెలుస్తారన్న నమ్మకం ఉన్నదని డికె అరుణ అన్నారు. ముఖ్యంగా వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతంరెడ్డి గెలుపు ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది, అందుకే కనీసం అభ్యర్థులకు కూడా పోటీలో పెట్టలేదన్నారు.
ముఖ్యంగా తెలంగాణలో ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే.. బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని గెలిపించాలని టీచర్లు, మేధావులు మీ మొదటి ప్రాధాన్యత ఓటును సరోత్తంరెడ్డికి వేసి గెలిపించాలి అని కోరారు. ఎన్నికల హామీలుగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి అన్నారు ఇప్పటి వరకు 4 డిఎ లు లేవు పీఆర్సీ లేదు, బిల్లులు మంజూరు కావడం లేదు సిపిఎస్ రద్దు చేయలేదు 2003 డిఎస్సి అభ్యర్థులకు ఒపిసి అమలు చేయడంలేదు. జూనియర్ ఇంటర్ కాలేజీలలో లెక్చరర్ల భర్తీ కాలేదు అని అన్నారు. వరంగల్ జిల్లాలో 317 జీవో ప్రకారం చాలా మందికి న్యాయం జరగలేదు అన్నారు. ముఖ్యంగా 2003 డిఎస్సి లో ఎంపికైన వారిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్లు వరంగల్ లోనే ఉన్నారు వారందరికీ ఓ పి సి అమలు చేయాలని కేంద్ర జీవో ఇచ్చినా వీళు అమలు చేయడం లేదు అని అన్నారు. మరి ఇంకెందుకు కాంగ్రెస్ పార్టీని ఉపాధ్యాయులు నమ్మాలి అని ఇప్పటికయినా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు, మేధావులు ఆలోచించి ఓటు వెయ్యాలి అని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న నాయకుడు సరోత్తంరెడ్డిని గెలి పించాలని అని కోరారు.

## కులగణన సర్వే దేశానికి తెలంగాణ రోల్‌మోడల్

### సామాజిక న్యాయం కాంగ్రెస్‌తో సాధ్యం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కులగణన సర్వేతో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా మారిందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బిసి కులగణనతో కొత్త అధ్యాయం మొదలైందని అన్నారు. మోడీ దేశవ్యాప్తంగా కులగణ చేయాలని డిమాండ్ చేశారు. బీహార్, కర్ణాటకలో కులగణన సర్వేచేశారు అసెంబ్లీలో తీర్మాణం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ల చట్టబద్ధపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడతామని మహేష్ కుమార్‌గౌడ్ కీలక ప్రకటన చేశారు. అన్ని పార్టీలకు తీసుకుపోయి కేంద్రంతో చర్చిస్తామని అన్నారు. బిసిలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని వెల్లడించారు. రాహుల్‌గాంధీ 25 రోజులు తెలంగాణలో పాద యాత్ర చేశారు ఎన్నో ఇబ్బందులు ఎదొర్కొని సోనియాగాంధీ తెలం గాణను ఇచ్చారు అని గతను మహేష్‌కుమార్ నెమరేసుకున్నారు. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు సమగ్రకులగణ చేపట్టామని తెలిపారు. పారదర్శకంగా సర్వే ఉండాలని ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యం చేశామని తెలిపారు.

## కుటుంబాన్ని వేధింపులకు గురిచేస్తున్న కన్నతండ్రిని కడతేర్చిన కొడుకు!

**హైదరాబాద్ (కుషాయిగూడ), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కుటుంబాన్ని పోషించాల్సిన తండ్రి బాధ్యత విస్మరించి తన తల్లిని, కూతురును, కొడుకును సైతం వేధింపులకు గురిచేస్తున్న ఓ కన్నతండ్రిని కడతేర్చిన ఉదంతం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లాలాపేట్ ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన ఆర్ ఎల్ ఈ మొగిలిగౌడ్ (45) భార్య, కుమారుడు సాయికుమార్(25) కూతురుతో కలిసి హైదరాబాద్ లోని లాలాపేట్ ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్నాడు. తండ్రి మొగిలిగౌడ్, కుమారుడు సాయికుమార్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ ఏజెన్సీలో పనిచేస్తున్నారు. మృతుడు మొగిలిగౌడ్ బాధ్యతను విస్మరించి ప్రతిరోజు తప్ప తాగి భార్యను, కుమారుడు కూతురిని వేధింపులకు గురి చేస్తున్నాడు. కాగా ఈ నెల 22న (శనివారం) మొగిలిగౌడ్ ఇంట్లో భార్యను కొట్టడంతోపాటు కుమారుడు సాయికుమార్‌పై కత్తెరతో దాడికి పాల్పడ్డాడు. ఈ విషయమై లాలాగూడ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. విసుగు చెందిన కుమారుడు సాయికుమార్ ఈసీఐఎల్‌కు వెళ్తున్న తన తండ్రి మొగిలిగౌడ్‌ను వెంబడించి ఈసీఐఎల్ చౌరస్తాలో బస్సు దిగగానే తన ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి, కింద పడిపోయిన తండ్రిని తన వెంట తెచ్చుకున్న కత్తితో 14 కత్తిపోట్లు పొడిచాడు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## హాస్టళ్లకు మెస్, విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు చెల్లించాలి

### ప్రభుత్వానికి ఎంపి ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రాజ్యసభసభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సంఘం ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత ఐదు నెలలుగా బిసి హాసళ్ళ మెస్ బిల్లులు, 3 సంవత్సరాల నుంచి అద్దె భవనాలకు బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదని, దీంతో విద్యార్థులు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు, మాంసం, గుడ్ల బిల్లులు, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర బిల్లులు 5 నెలలుగా చెల్లించడం లేదని, దీంతో హాస్టళ్ళకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు, వ్యాపారులు అప్పులపాలైనారని విచారం వ్యక్తం చేశారు. దీంతో హాస్టళ్లు మూసివేసే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంట్ లేకపోతే విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. తక్షణమే హాస్టళ్ళకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బిసి నేతలు నీల వెంకటేష్, గోరిగె మల్లేష్, లాల్‌కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రేమ వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య

**బిజినేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రేమ పేరుతో వేధింపులు తాళలేక అవమాన భారంతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన వట్టెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడింది. తండ్రి శ్రీశైలం, తల్లి సుజాత తెలిపిన వివరాల మేరకు.. బంధువుల ఇంట్లో వివాహానికి తల్లి సుజాత వెళ్లగా, తండ్రి శ్రీశైలం గేదెలు మేపేందుకు పంట పొలాలకు వెళ్లాడు. కాగా గ్రామానికి చెందిన సొంట మల్లేష్, శివ కొద్దిరోజులుగా ప్రేమ పేరుతో ఆమెను వేధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటి వద్ద ఎవరులేని సమయంలో మల్లేష్, శివ గురువారం సాయంత్రం తగువులాడడంతో అవమానభారం భరించలేక సదరు యువతి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగుపొరుగు వారు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపు ఆమె మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న కేసు దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై కె శ్రీనివాస్ తెలిపారు.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలతోపాటు హెల్త్ కార్డ్స్, పీఆర్‌సీలను వెంటనే ప్రకటించాలని శనివారం జరిగిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం కార్యవర్గ తీర్మానం చేసింది. కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగింది. కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్, కోశాధికారి ఎం ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ జగన్మోహన్ రావు, బి సహదేవ్, ఎం రామకృష్ణ గౌడ్, నరహరి రావు, ప్రొఫెసరల్ మల్లేశం, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శుల పాల్గొన్నారు. ఆర్థిక శాఖ (ఈ–కుబేర్)లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని తీర్మానించింది. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించినట్టు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఇహెచ్ఎస్)ను వెంటనే అమలు పరచాలన్నారు. ట్రస్ట్‌లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని తీర్మానించినట్టు తెలిపారు. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్(సీపీఎస్)ను రద్దు చేసి పాతపెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని తీర్మానించారు.

ఉద్యోగ సంఘాలకు రికగ్నైజేషన్ పునరుద్ధరించి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను మరియు ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేసి రికగ్నైజ్డ్ సంఘాలకు ఆన్ డ్యూటీ(ఓడీ) ఫెసిలిటీని రెగ్యులర్ బేసిస్‌లో పునరుద్ధరించాలని తీర్మానించారు. డీపీసీని సెప్టెంబర్ మాసంలోనే అన్ని శాఖలలో నిర్వహించి ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పించాలి.. పీఆర్‌సీ రిపోర్ట్‌ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు తెలంగాణ రెండవ పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని తీర్మానించారు. జి.ఓ.317 అమలులో నష్టపోయి ఉద్యోగులు చేసుకొన్న ఫిర్యాదులను,

### డిఎలు, హెల్త్ కార్డులు, పిఆర్‌సిలను ప్రకటించాలి

### టిజిఒ కేంద్ర సంఘం కార్యవర్గం తీర్మానం

దరఖాస్తులను పరిశీలించి క్యాబినెట్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం ఉద్యోగ సంఘ ప్రతినిధులతో చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని తీర్మానించారు. పదవీ విరమణ పొందిన అధికారుల సర్వీసు పొడిగింపు ఎట్టి పరిస్థితిలో చేయరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్టు శ్రీనివాస రావు తెలిపారు.తీర్మానాల వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు మంత్రివర్గ ఉప సంఘానికి, త్రిసభ్య కమిటీకి (ఉద్యోగుల సమస్యలపై వేసిన) అంద చేయనున్నట్టు వారు తెలిపారు.

### హాకీ ప్రో లీగ్‌లో భారత్‌కు
# మరో విజయం
### 3-1తో ఐర్లాండ్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య ప్రొలీగ్‌లో భారత పురుషుల జట్టుకు మరో విజయం లభించింది. భువనేశ్వర్‌లో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలోని టీమిండియా 3-1 గోల్స్ తేడాతో ఐర్లాండ్ జట్టును ఓడించింది. భారత్ తరపున మన్దీప్ సింగ్ (22వ నిమిషంలో), జర్మన్‌ప్రీత్ సింగ్ (45వ నిమిషంలో), సుఖ్జీత్ సింగ్ (58వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. ఐర్లాండ్ జట్టుకు జెరెమీ డంకన్ (8వ నిమిషంలో) ఒక గోల్ అందించాడు. మరోవైపు జర్మనీతో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 0-4 గోల్స్ తేడాతో పరాజయం పాలైంది.

### కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో..
# హర్యానా శుభారంభం
### తెలంగాణ, ఆంధ్ర జట్లు ఓటమి



**న్యూఢిల్లీ:** సీనియర్ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హరియాణా శుభారంభం చేసింది. కటక్‌లో ప్రారంభమైన ఈ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తొలి విజయం హరియాణా దక్కించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్లకు ఓటమి ఎదురవగా, హరియాణాతో పాటు రైల్వేస్, మధ్యప్రదేశ్ జట్లు కూడా భారీ విజయాలతో టోర్నీని ఆరంభించాయి. పూల్ ఎ లో హరియాణా 50-20 స్కోరుతో తెలంగాణ జట్టును ఓడించింది. పూల్ డి లో మధ్యప్రదేశ్ 59-35తో ఆంధ్రప్రదేశ్ ఘనవిజయం సాధించింది. ఇదే పూల్‌లో జరిగిన మరో మ్యాచ్‌లో చండీగఢ్ 40-24తో గుజరాత్‌పై గెలిచింది. అలాగే పూల్ బి లో రైల్వేస్ 59-17తో మణిపూర్‌పై ఏకపక్ష విజయం సాధించగా, పూల్ ఎఫ్ లో ఒడిశా 57-28తో విదర్భపై జయభేరి మోగించింది. ఇక పూల్ సి లో మహారాష్ట్ర 39-35తో కేరళపై పోరాడి గెలిచింది. కాగా జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ బరిలో ఉన్న 30 జట్లను ఎనిమిది పూల్స్‌గా విభజించారు. ఆయా జట్లతో ముందుగా ప్రిలిమినరీ మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు. ఒక్కో పూల్ నుంచి రెండేసి జట్లు చొప్పున నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి.

# టాప్స్ నుండి వినేశ్, భజరంగ్, శ్రీకాంత్ ఔట్
### జాబితాలో తెలంగాణ అమ్మాయి నిఖత్



**న్యూఢిల్లీ:** మెగా ఈవెంట్స్‌లో పతక విజేతల్ని తయారు చేయడమే లక్ష్యంగా అమలు చేస్తున్న టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్) జాబితాను కేంద్ర క్రీడా శాఖ కుదించింది. క్రీడాకారుల ప్రదర్శన ఆధారంగా పారదర్శకంగా ఈ జాబితాను రూపొందించామని, కేవలం ప్రతిభే ప్రామాణికంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో గతంలో 179 మందికి టాప్స్ కింద ఆర్థిక అండదండలు అందించిన కేంద్రం తాజాగా 94 మందికే చేయూత ఇవ్వనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందిన క్రీడాకారుల ప్రదప్రర్శనను సమీక్షించిన క్రీడాశాఖ దాదాపు సగం మందికి కోత పెట్టింది. ఈ 94 మంది జాబితాలో 42 మంది రెగ్యులర్ అథ్లెట్లు కాగా, 52 మంది పారా అథ్లెట్లు ఉన్నారు. పారిస్ పారాలింపిక్స్‌లో విశేష ప్రతిభ కనబరిచిన పారా అథ్లెట్లు 7 స్వర్ణాలు సహా 29 పతకాలు సాధించారు. దీంతో క్రీడా శాఖ దివ్యాంగ అథ్లెట్లకు టాప్స్‌లో పెద్దపీట వేసింది. గతంలో 78 మం దితో ఉన్న రెగ్యులర్ అథ్లెట్లలో చాలా మందిని తప్పించింది. ఇక గోల్ఫ్, స్విమ్మింగ్, టెన్నిస్‌లలో ఏ ఒక్కరికి టాప్స్‌లో చోటు దక్కలేదు. మేటి రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పూనియాలను టాప్స్ నుంచి పక్కకు తప్పించింది. రెజ్లింగ్ నుంచి వీడ్కోలు తీసుకున్న వినేశ్ రాజకీయాల్లోకి వచ్చి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచింది. అలాగే డోప్ టెస్టులకు గైర్హాజరు అయ్యాడనే కారణంగా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) బజరంగ్‌పై 4ఏళ్ల నిషేధం విధించింది. అథ్లెటిక్స్‌లో నిరాశజనక ప్రదర్శన వల్ల 30 మందిలో ఇప్పుడు ముగ్గురితో సరిపెట్టింది. చాంపియన్ జావెలిన్ త్రోయర్, స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా, స్టీపుల్‌చేజర్ అవినాశ్ సాబ్లే, లాంగ్ జంపర్ శ్రీశంకర్‌లకు మాత్రమే టాప్స్‌లో చోటు దక్కింది. కాగా తెలంగాణ రైజింగ్ స్టార్, ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య విజేత లవ్లీనా బొర్గొహైన్‌లు ఇద్దరూ మహిళా బాక్సర్లకే టాప్స్‌లో లబ్ధి చేకూరనుంది. గతంలో 8 మంది బాక్సర్లుండగా ఈసారి కేవలం ఇద్దరే ఇద్దరికి చోటు దక్కింది. షట్లర్లలో కిడాంబి శ్రీకాంత్, డబుల్స్ స్పెషలిస్ట్ అశ్విని పొన్నప్పలను పక్కన బెట్టిన క్రీడాశాఖ సింధు, ప్రణయ్, లక్ష్యసేన్, డబుల్స్ అగ్రశ్రేణి జోడీసాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టిలను జాబితాలో కొనసాగించింది.

# నేడే హై ఓల్టేజ్ మ్యాచ్
## భారత్ v/s పాక్




**న్యూఢిల్లీ:** ఐసీసీ నిర్వహించే ఏ టోర్నమెంట్‌లో అయినా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే హైప్ వేరు. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కోసం ఈ రెండు జట్ల అభిమానులే కాదు, వరల్డ్ వైడ్‌గా క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. తాజాగా దాయాది దేశాలు మరో సమరానికి సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ నేడు కీలక మ్యాచ్ ఆడనుంది. దుబాయ్ వేదికగా ఈ నెల 23న జరిగే ఈ మ్యాచ్‌లో భారత్, పాక్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. 2017 ఫైనల్ ఓటమికి





ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై నెగ్గిన టీమిండియా అదే జోష్‌తో పాకిస్తాన్‌తో సమరానికి రెడీ అవుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ టచ్‌లోకి రాగా, శుభ్‌మన్ గిల్ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. పాకిస్తాన్‌పై మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లి ఈసారి కూడా చెలరేగితే భారీ స్కోర్ ఖాయం. ఇక బౌలింగ్ దళం మరోసారి రాణిస్తే టీమిండియాకు తిరుగు ఉండదు. మరోపక్క ఈ మ్యాచ్‌లో టీమిండియాలో ఓ కీలక మార్పు చేయాలనే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన హర్షిత్ రాణాను పక్కన పెట్టే విషయమై తర్జన భర్జన పడుతోంది. రాణా స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనేదానిపై చర్చ సాగుతోంది. బంగ్లాతో మ్యాచ్‌లో పేసర్లే అధికంగా వికెట్లు తీసినప్పటికీ, స్పిన్నర్లు టీమిండియా గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు. అలాగే షమీకి జతగా హార్దిక్ పాండ్యాను రెండో పేసర్గా వినియోగించుకునే అవకాశం కనిపిస్తోంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లో పేసర్ల కంటే స్పిన్నర్లే పొదుపుగా బౌలింగ్ చేసిన విషయాన్ని గమనంలో పెట్టుకుంటోంది. వీటిని దృష్టిలో ఉంచుకునే భారత్ కీలకమైన పాకిస్తాన్ మ్యాచ్‌లో నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దించితే ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలిస్తోంది. ఇదే సమయంలో పాకిస్తాన్ పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ మ్యాచ్ పాక్‌కు చావో రేవో కానుంది. ఈ మ్యాచ్‌లో పాక్ ఓడితే ఇక అంతే. తాజాగా ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని భారత్ ఇప్పటికే విజయంతో ప్రారంభించగా, పాకిస్తాన్‌కు తొలి మ్యాచ్‌లో ఓటమి ఎదురైంది. ఈ బాధలో ఉండగానే స్టార్ బ్యాటర్ ఫకర్ జమాన్ దూరమయ్యాడు. ఈ పరిస్థితుల్లో బలమైన భారత్‌ను ఢీ కొట్టేందుకు రెడీ అవుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడితే ఇర టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టాల్సిందే. దీంతో భారత్‌ను ఓడించేందుకు టీమ్ సభ్యులను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సమాయుత్తం చేస్తోంది.

# గెలిచే మ్యాచ్‌లో ఓడిన రాయల్ ఛాలెంజర్స్
### మహిళల ప్రీమియర్ లీగ్: ముంబయి ఇండియన్స్ గెలుపు



**న్యూఢిల్లీ:** వుమెన్స్ ప్రీమియర్ లీగ్-2025లో ముంబై ఇండియన్స్ చేతిలో 4 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓటమిపాలైంది. వరుసగా రెండు విజయాల తర్వాత బెంగుళూరుకు తొలి ఓటమి ఎదురైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50) అద్భుత ప్రదర్శనతో జట్టును నడిపించగా, అమన్‌జోత్ కౌర్ చివర్లో మెరుపు షాట్లతో మ్యాచ్‌ను ముగించింది. శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆఖరి వరకు పోరాడినప్పటికీ, చివరి బంతికి ముందే ముంబై లక్ష్యాన్ని చేరుకొని 4 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగుళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. ఎల్లిస్ పెర్రీ (81 పరుగులు, 43 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లు) అద్భుత హాఫ్ సెంచరీతో చెలరేగింది. రిచా ఘోష్ (28 పరుగులు, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (26 పరుగులు, 13 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన స్టార్ట్ ఇచ్చినప్పటికీ, చివర్లో భారీ స్కోరు చేయడంలో జట్టు విఫలమైంది. ముంబై బౌలర్లలో అమన్‌జోత్ కౌర్ (3/22) అద్భుత బౌలింగ్‌తో మూడు కీలక వికెట్లు పడగొట్టింది. షబ్నిమ్ ఇస్మాయిల్, నాట్ సీవర్ బ్రంట్, హీలీ మాథ్యూస్, సాంస్క్రిత్ గుప్తా తలో వికెట్ తీసి బెంగుళూరు స్కోరును పరిమితం చేశారు. ఇక 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 19.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ (50 పరుగులు, 38 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో జట్టును నడిపించింది. నాట్ సీవర్ బ్రంట్ (42 పరుగులు, 21 బంతుల్లో 9 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. చివర్లో అమన్‌జోత్ కౌర్ (34 నాటౌట్, 27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలకంగా రాణించింది. రాయల్ ఛాలెంజర్స్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్ (3/21) మూడు వికెట్లు తీయగా, కిమ్ గార్త్ (2/30) రెండు వికెట్లు తీసింది. ఆఖరి ఓవర్‌కు ముంబైకి 6 పరుగులే అవసరమయ్యాయి. బెంగుళూరు బౌలర్ ఎక్తా బిస్త్ తొలి నాలుగు బంతుల్లో కేవలం 4 పరుగులే ఇచ్చింది. కానీ కమలి ఐదో బంతిని బౌండరీకి తరలించి ముంబై విజయాన్ని ఖరారు చేసింది.

# వాణిజ్యం

# లక్ష కోట్లపైనే ఎఫ్‌పిఐ విక్రయాలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్‌ను గత కొన్నాళ్లుగా వరుస నష్టాలు వెంటాడుతున్నాయి. మధ్యలో లాభాల్లోకి వచ్చినా, మెజారిటీ సెషన్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది. దీనికి కారణమేంటని అడిగితే వెంటనే గుర్తుకొచ్చేది విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) విక్రయాలు. కొత్త యేడాదిలో ఇప్పటికే రూ.లక్ష కోట్ల పైనే నిధులను వీరు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబరులో దేశీయ ఈక్విటీ మార్కెట్లో రూ.15,446 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌పిఐలు, ఈ యేడాది జనవరిలో రూ.78,027 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు రూ.23,710 కోట్ల విలువైన షేర్ల విక్రయాలు జరిపారు. మొత్తంగా రూ.1.01 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) వెల్లడించింది. గతవారం ఈ అమ్మకాల విలువ రూ.2,437.04 కోట్లుగా ఉండగా, అంతకు ముందు వారం ఈ మొత్తం రూ.13,930.48 కోట్లుగా ఉంది. గత వారం ఎఫ్‌పిఐల అమ్మకాలు తగ్గడం వెనుక ఎయిర్‌టెల్ బ్లాక్ డీల్ కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. విదేశీ ఇన్వెస్టర్లు తరలిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థతను బలోపేతం చేయగలరన్న విశ్వాసం కూడా నెలకొనడం భారత్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్ల నుంచి ఎఫ్‌పిఐలు తరలిపోవడానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. ఒకసారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కనిపిస్తేనే ఎఫ్‌పిఐల పునరాగమనం సాధ్యమవుతుందని అనలిస్టులు చెబుతున్నారు. అప్పటి వరకు స్టాక్ మార్కెట్ల నుంచి నిధులు ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.




# తరిగిపోతున్న అదానీ, అంబానీ సంపద!

**ముంబై, ఫిబ్రవరి 22:** కొంతకాలంగా స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోతున్నాయి. ఈ తరుణంలో దిగ్గజ పారిశ్రామిక వేత్తలు భారీగా నష్టాలను ఎదుర్కొవాల్సి వస్తుంది. వారి కంపెనీల షేర్లు పతనం అవుతుండడమే దీనికి కారణం. 2025లో ఇప్పటి వరకు ఎక్కువగా నష్టపోయిన వారిలో భారత్‌కు చెందిన గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ఏకంగా రూ.3 లక్షల కోట్లు నష్టపోయాడు. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ 2025లో ఇప్పటి వరకు అంటే దాదాపు 50 రోజుల వ్యవధిలో 11.9 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. భారత కరెన్సీలో చూస్తే సుమారు లక్ష కోట్లుగా ఉంటుంది. ఇప్పుడు ఆయన మొత్తం సంపద రూ.5.75 లక్షల కోట్లకు పరిమితం అయ్యింది. ప్రస్తుతం సంవత్సరంలో అత్యధికంగా సంపదను కోల్పోయిన వారిలో అదానీరెండోస్థానంలో ఉన్నట్లు బిలియనీర్స్ ఇండెక్స్ తెలి పింది. ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ ఏకంగా 23వస్థానానికి పడిపోయారు. 2023లో హిండెన్‌బర్గ్ రిపోర్ట్ వెలువడక ముందు అదానీ ఒక దశలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఏకంగా రెండవ స్థానానికి కూడా చేరారు. రిపోర్టు తర్వాత ఒకదశలో టాప్ 30అవతలికి చేరారు. ఆ తర్వాత క్రమంగా పుంజుకుంటూ వస్తున్నారు. 2025లో అత్యధికంగా నష్టపోయిన వారిలో అగ్రస్థానంలో ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన టెస్లా, స్పెస్ఎక్స్, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. ఈ యేడాదిలో మస్క్ సంపద సుమారు రూ.3 లక్షల కోట్లు తగ్గి ఇప్పుడు 397 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది భారత కరెన్సీలో రూ.34 లక్షల కోట్ల వరకు ఉంటుంది. భారత దిగ్గజ పారిశ్రామికవేత్త, అత్యంత ధనవంతుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్‌అంబానీ బిలియనీర్స్ జాబితాలో 17వస్థానంలో నిలిచారు. అంబానీ సందప సుమారు రూ.25వేల కోట్లుతగ్గింది. దీంతో ఇప్పుడు రూ.7.50 లక్షల కోట్లకు పడిపోయింది. ఇక ఐటి సంస్థ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ అధినేత శివ్ నాడార్ సంపద రూ.39వేల కోట్లు పడిపోయి ప్రస్తుతం రూ.3.32 లక్షల కోట్లు ఉంది. ప్రపంచ అపర కుబేరుల్లో మస్క్ తొలి స్థానంలో ఉండగా, ఆ తర్వాత వరుసగా మెటా చీఫ్ మార్క్ జుకర్ బర్గ్, అమెజాన్ ఫౌండర్ జెఫ్‌జెబోస్, ఒరాకిల్ ఫౌండర్‌లారీ ఎల్లిసన్ ఉన్నారు.



# గోల్డ్ ఇటిఎఫ్‌లతో రాబడుల వెల్లువ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారతదేశంలో బంగారాన్ని ఎక్కువగా ఆభరణాల రూపంలోనే కొనుగోలు చేస్తూ ఉంటారు. భారతీయులు బంగారాన్ని సురక్షితమైన ఆస్తిగా, ద్రవ్యోల్బణ ప్రమాదాలకు వ్యతిరేకంగా ఒక రక్షణగా పరిగణిస్తారు. భారతదేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ నిరంతరంతగ్గుతోంది. ప్రపంచ బంగారు మండలి డేటా ప్రకారం దేశంలో బంగారు ఆభరణాల డిమాండ్ 2022లో 600టన్నుల నుంచి 2024లో 563 టన్నులకు పడిపోయింది. భారత దేశంలో బంగారం ధర నిరంతరం పెరుగుతోంది. దీనివలన ఆభరణాల కొనుగోలు ఖరీదైనదిగా మారింది. అంతేకాకుండా ఆభరణాలపై 1012శాతం అదనపు తయారీ ఛార్జీలుఉన్నాయి, వీటిని ఈ ఆభరణాలను అమ్మితే ఈ సొమ్ము తిరిగిరాదు. అలాగే యువ పెట్టుబడిదారులు ఇకపై ఆభరణాలను పెట్టుబడి ఆస్తిగా భావించడంలేదు. ఈ నేపథ్యంలో డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. భారతదేశంలో పెట్టుబడిదారులకు గోల్డ్‌ఈటీఎఫ్‌లు ప్రముఖ పెట్టుబడి మార్గంగా మారుతున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి నికర ఇన్‌ఫ్లో 2024లో 216శాతం పెరిగి రూ.9,225కోట్లకు చేరుకుంది. గోల్డ్ ఈటీఎఫ్‌లను సాధారణ ఈక్విటీల మాదిరిగా స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు. పెట్టుబడిదారులు వాటిపై ఎటువంటి మేకింగ్ ఛార్జీలు చెల్లించాల్సి న అవసరంలేదు. బడి మొత్తం మొత్తాన్ని ఎటువంటి కోతలేకుండా పెట్టుబడిగా ఉపయోగించుకోవచ్చు. 2024కేంద్ర బడ్జెట్‌లో, భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బంగారు ఈటీఎఫ్‌లపై దీర్ఘకాలిక మూలధన లాభాలు కేవలం 12నెలలు ఉంచుకుంటే ఇండెక్సేషన్ లేకుండా ఫ్లాట్ 12.5శాతం రేటుతో పన్ను విధిస్తామని ప్రకటించారు. గతంలో గోల్డ్ ఈటీఎఫ్‌లపై ఎల్‌టీసీజీ మూడు సంవత్సరాలకుపైగా ఉంచితే ఇండెక్సేషన్‌తో 20శాతంపన్ను విధించేవారు. మరోవైపు ఎల్‌టీసీజీ ప్రయోజనాలకు అర్హత సాధించడానికి ఆభరణాలు, కడ్డీలు, నాణేలు వంటి భౌతిక బంగారాన్ని 24 నెలల హోల్డింగ్ వ్యవధి వరకు ఉంచుకోవాలి.

# భారీగా పెరగనున్న సిగరెట్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 22:** 2026 మార్చి 31 నాటికి ఈ ఉత్పత్తులపై పరిహార సెస్ (కంపెన్సేషన్ సెస్‌రాష్ట్రాలకు చెల్లించే పన్ను విధానం)ను దశలవారీగా ఎత్తివేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత విధానం ద్వారా ప్రజారోగ్య సమస్యలను పరిష్కరిస్తూ పన్ను ఆదాయాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. గతంలో 25శాతం జిఎస్‌టి తగ్గించినప్పటికీ, ప్రస్తుతం 40శాతానికి పెంచే ఉద్దేశ్యం ఉందని చెబుతున్నారు. ప్రభుత్వాలు ఆదాయ కొరతను ఎదు ర్కొన్నప్పుడు లేదా ఎక్కువ ఆదాయం అవసరమైనప్పుడు, వారు మొదట చూసేది ధూమపానం చేసేవారిని, మద్యపానం చేసేవారిని ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను మినహాయింపులను అందించింది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను వసూళ్ల స్వల్పంగా తగ్గుతాయని భావిస్తున్నారు. అదేవిధంగా, పొగాకు ఉత్పత్తులపై పరిహార సెస్ వచ్చే ఏడాదితో ముగుస్తుంది. దీనివల్ల ప్రభుత్వానికి పన్ను ఆదాయం కూడా తగ్గవచ్చు. దీనిని భర్తీ చేయడానికి, ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై బిళీగిని పెంచబోతోంది. ఇలా జీఎస్టీ పెంచినట్లయితే సిగరేట్ల ధర భారీగా పెరిగే అవకాశం ఉంది. మానవ ఆరోగ్యానికి హానికరమైన పొగాకు, మద్యం ఉత్పత్తులను ప్రమాదకరమైన వస్తువులుగా పరిగణిస్తారు. ఈ వస్తువులపై ఎక్కువ పన్ను విధిస్తారు. దీని వలన ప్రజలు వాటిని కొనకుండా నిరుత్సాహపడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు ప్రకారం, సిగరెట్లపై 75 శాతం పన్ను విధించాలి. భారతదేశంలో 28శాతం జిఎస్‌టితో సహా, సిగరెట్లపై మొత్తం పన్ను 53 శాతంగా ఉన్నాయి. ఇందులో 5శాతం పరిహార సెస్ కూడా ఉంటుంది. ఎక్సైజ్ సుంకం, జాతీయ విపత్తు నిధి సుంకంతో సహా మొత్తం పన్ను రేటు 10శాతం. ఇది 52.7 శాతం అవుతుంది. ఈ పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీని గరిష్టంగా 40 శాతానికి పెంచడంతో పాటు అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక సర్వే ప్రకారం.. దేశంలో సిగరెట్ తాగే వారి సంఖ్య 27 కోట్లకు పైగా ఉంది. పొగాకు ఉత్పత్తులపై పన్నుల ద్వారా ప్రభుత్వానికి రూ.80,000 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది.




# బ్యాంకులపై సైబర్ దాడులకు ఇక చెక్

**ముంబై, ఫిబ్రవరి 22:** ఆర్థిక సేవల కోసం డిజిటలైజేషన్ మరింత వేగవంతమైంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెక్నాలజీని మరింత అభివృద్ధి అవుతోంది. అయితే టెక్నాలజీ పెరిగే కొద్ది సైబర్ మోసాలు కూడా అంతే జరుగుతు న్నాయి. ఎంతో మంది డిజిటల్ మోసాలకు గురవుతున్నారు. అయితే ఈ బ్యాంకింగ్ రంగంలో సైబర్ మోసాలను అరికట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతూనే ఉంది. ఇప్పుడు ఆర్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేకమైన 'బ్యాంకు డాట్‌ఇన్' డొమైన్‌ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ భద్రతను మెరుగుపరచ డం, ఫిషింగ్ దాడులను తగ్గించడం, డిజిటల్ బ్యాంకింగ్, చెల్లింపు వ్యవస్థలను మరింత బలోపేతం చేయనుంది. ఆర్థిక మోసాలను అరికట్టడానికి భారతీయ బ్యాంకుల కోసం ప్రత్యేక 'బ్యాంకు డాట్‌ఇన్' ఇంటర్నెట్ డొమైన్‌ను ప్రారంభించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల ప్రకటించారు. భారతీయ బ్యాంకుల కోసం రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్ బ్యాంకుడాట్‌ఇన్‌ను అమలు చేయబోతోంది. ఈ విధానం ఏప్రిల్ 2025 నుండి అమలులోకి వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చట్టబద్ధమైన బ్యాంకింగ్ వెబ్‌సైట్‌లు, మోసపూరిత వెబ్‌సైట్‌ల మధ్య తేడాను గుర్తించడంలో కస్టమర్‌లకు సహాయ పడటం ఈ విధానం లక్ష్యం. ఆర్బీఐ బ్యాంక్ 'బ్యాంకుడాట్‌ఇన్' డొమైన్‌ను ప్రత్యేక ఇంటర్నెట్ డొమైన్‌ను అమలు చేస్తుంది. ఈ డొమైన్ పేరు నమోదు ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ప్రారంభ మవుతుంది. ఇది బ్యాంకింగ్ మోసాలను నివారించడంలో సహాయపడుతుంది. దీని తరువాత ఆర్థిక రంగానికి 'ఈ కొత్త డొమైన్‌ను స్వీకరించనున్నారని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. బ్యాంకింగ్ మోసాలను నిరోధించడానికి ఈసంవత్సరం ఏప్రిల్‌లో ఈడొమైన్ కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. తదనంతరం, ఆర్థిక రంగానికి 'ఎఫ్ఐఎన్ డాట్‌ఇన్' డొమైన్ ప్రారంభించనున్నామని గవర్నర్ తెలిపారు.




# రూ.30వేల కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు

**ముంబై, ఫిబ్రవరి 22:** కేరళ ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహకంగా అదానీగ్రూప్ ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.30,000కోట్ల పెట్టుబడులు పెట్టి ప్రణాళికలను ప్రకటించింది. మౌలిక సదుపాయాలను పెంచడం, ఆర్థిక వృద్ధిని పెంచడం, అనేక ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా ఈ పెట్టుబడులు సృష్టించబోతున్నట్లు ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్ 2025 సందర్భంగా అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ (ఏపీఎస్ఈజెడ్) మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ ఈమేరకు ప్రకటన చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సదస్సు ను కలిగిఉన్నారు. రూ.20,000 కోట్ల పెట్టుబడిలో అభివృద్ధికి, విటింబం పోర్టు మళ్లించబడుతుంది. అదానీ గ్రూప్ ఇప్పటికే ఈ ప్రాజెక్టులలో రూ.5,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. విజంజం పోర్టును దేశంలోనే మొదటి ట్రాన్స్ పెమ్మెంట్ హబ్గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. తిరువ నంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం 45 లక్షల ప్రయాణికుల నుంచి 1.2 కోట్లకు పెంచేందుకు అదానీగ్రూప్ రూ.5,500 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇది విమానాశ్రయం ప్రాథమిక సౌకర్యాన్ని మెరుగు పరుస్తుంది. కొచ్చి లాజిస్టిక్స్ అండ్ కొచ్చిలో లాజిస్టిక్స్, ఇ-కామర్స్ హబ్ను ఏర్పాటు చేసి అదానీ గ్రూప్ ఈ రంగంలో కేరళకు మరింత మద్దతునిస్తుంది. సమర్థవంతమైన సప్లై మేనేజ్‌మెంట్‌ను ఈ హబ్ సులభతరం చేస్తుంది. రాష్ట్రంలో పెరుగుతున్న ఇ-కామర్స్ పరిశ్రమకు ఇస్తుంది. కొచ్చిలో తన సిమెంట్ ఉత్పత్తి గ్రూప్ పెంచాలని అదానీ ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.